JEE MAIN 2025
ఓపెన్ కేటగిరీలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ నారాయణదే!
AIR 1
20 లోపు 6 ర్యాంకులు
100 లోపు 30 ర్యాంకులు
AIR 9
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 12 వెల: 8.00

JEE MAIN 2025
ఓపెన్ కేటగిరీ టాప్ 100లో
30% ఫలితాలతో
JEE MAIN ను
శాసించిన నారాయణ
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com



20-04pg2exHMNWJQEBPRCKLT.qxd:20-04pg2exHMNWJQEBPRCKLT.qxd 01/01/01 11:24 AM Page 1



# NARAYANA'S LANDMARK VICTORY IN JEE MAIN 2025

## TOP 1000 Ranks in Open Category

| AIR | Name | APP NO |
|---|---|---|
| 207 | DEVANK SAINI | 250310193196 |
| 215 | YASHVARDHAN H P | 250310086593 |
| 237 | TORATI BHARADHWAJ | 250310599830 |
| 247 | PALEM YOGGEISH REDDI | 250310297452 |
| 252 | SRI KARTHIK KOMMA | 250310533930 |
| 268 | SAI SUMEDH MANEPALLI | 250310537719 |
| 271 | ARANGI SATHWIK | 250310276400 |
| 274 | DESIREDDY MANIDEEP REDDY | 250310234436 |
| 276 | CHAITHANYA PARAMA SHIVAM | 250310004909 |
| 281 | MURARISETTY RUTHVIK MANI SAI | 250310235648 |
| 284 | NISHKA KANSAL | 250310067324 |
| 285 | PUSHTI MITTAL | 250310203574 |
| 285 | CHERYL SINGLA | 250310001677 |
| 296 | MANCHALA KRISHNA HARSHITH | 250310726582 |
| 301 | RITHVIK KALYANI | 250310340256 |
| 305 | POLI SAI MAHANTH REDDY | 250310360604 |
| 312 | AVANAGANTI ANIRUDH REDDY | 250310474441 |
| 315 | PRANAV RAVISANKAR | 250310027942 |
| 320 | KUSH AGGARWAL | 250310180623 |
| 324 | AYYAGARI SAI RAGHAVA KOWSIK | 250310330050 |
| 326 | LAKINENI SAI PRIYATAM | 250310271942 |
| 327 | GHANAPURAM SHWETHAN | 250310487224 |
| 328 | TALABATTULA MANOHAR | 250310277857 |
| 337 | KARANAM POORVAJ | 250310159200 |
| 339 | PRITHISH PAREKH | 250310046340 |
| 347 | SASWAT SAIPRASAD KAR | 250310027628 |
| 360 | K J VENKATA RAGHUVEER | 250310731239 |
| 367 | ANSHUL BANSAL | 250310448008 |
| 377 | NAVINYA DAVANAND DESAI | 250310335084 |
| 383 | RAJIV ADITHYA SAI GORLE | 250310633678 |
| 386 | K NIKHIL | 250310252827 |
| 388 | NIKESH BALAKUMAR | 250310058080 |
| 388 | SUNKIREDDY MAHIDHAR REDDY | 250310638121 |
| 390 | UJJWAL ADITYA | 250310641101 |
| 392 | DIVYANSH AGRAWAL | 250310027131 |
| 403 | ARKA BANERJEE | 250310078016 |
| 415 | BHAVYA JETHANANDANI | 250310637269 |
| 419 | ADARSH KUMAR SINGH | 250310056736 |
| 429 | ARYAN ANARKAT | 250310304434 |
| 441 | SUDHARSHAN K R | 250310001263 |
| 442 | TRIPATHI AMEYA AJAY | 250310287449 |
| 461 | ADIVISHNU SUBRAMANYAM P | 250310253544 |
| 466 | B V DHANUSH | 250310180447 |
| 481 | POTHURU KARTHEEK | 250310258815 |
| 483 | NOEL DOMINIC BIJOY | 250310026564 |
| 484 | ISKA MAHESWARA REDDY | 250310736979 |
| 486 | PRATHAM ARORA | 250310221957 |
| 494 | K VENKATA ARAVIND KUMAR | 250310254715 |
| 495 | BOMMENA YASHWANT RAO | 250310450208 |
| 502 | G HIMESH RAGHAVA CHANDRA | 250310107620 |
| 508 | SETTIPALLI SHASHIDHARA REDDY | 250310478395 |
| 510 | MITHUL R | 250310864785 |
| 513 | T GOWTHAM VIJAY KASYAP | 250310273593 |
| 521 | BODALA ESWAR TANUJ | 250310256780 |
| 530 | V MADHU SRUJAN SARVAJITH | 250310605371 |
| 541 | G SASANKA MOULI | 250310005441 |
| 549 | GURURATNA UPADHYAY | 250310293025 |
| 551 | JIYA BANSAL | 250310212605 |
| 560 | POTHURAJU ABHINAV | 250310286784 |
| 566 | ALLE NAGA DHARANEESH REDDY | 250310256044 |
| 573 | PALEM KAVISH | 250310297430 |
| 577 | AARYAN TALLURU | 250310614005 |
| 586 | PABBATI CHANDRESH | 250310127824 |
| 597 | MANGIPUDI SAI RITHIK | 250310641227 |
| 600 | SHOUNAK DAS | 250310077640 |
| 601 | B VENKATA SIDDHARTHA REDDY | 250310176697 |
| 616 | VANGALA PRANEETH REDDY | 250310144349 |
| 617 | ADITYA TAGGAR | 250310089445 |
| 622 | RACHAPUDI SAI KRISHNA | 250310241824 |
| 623 | V M NAGA LAKSHMI RADHIKA | 250310269170 |
| 626 | ADITYA ANANT | 250310663380 |
| 633 | SATHINENI HASINI | 250310249563 |
| 635 | GOTTE SATHVIK | 250310309194 |
| 650 | BODEDDULA MEGHA SHYAM | 250310647196 |
| 685 | MALELA SAI SRIKAR GOUD | 250310874861 |
| 691 | MANCHIKATLA SATHWIK | 250310640534 |
| 692 | PRABHAS CHANDRA SINGH | 250310023520 |
| 693 | SUMIT RAVINDRA GAWADE | 250310021591 |
| 705 | MANDADI CHARAN TEJA REDDY | 250311086275 |
| 706 | BHARGAV AMUDALA | 250310227110 |
| 712 | SAKET VEMPALLI | 250310265123 |
| 713 | AADIT PANKAJ | 250310358340 |
| 732 | LAKSHYA JAIN | 250310260917 |
| 734 | TSEWANG NAMGYAL | 250310006929 |
| 737 | ANSH BANSAL | 250310461954 |
| 744 | AKKASANI BINDHU MADHAVI | 250310312270 |
| 752 | SATHVIK NARAYANAN | 250310061512 |
| 754 | VEGURU NITHIN REDDY | 250310504535 |
| 767 | SHREYAS KRISHNAN | 250310003050 |
| 775 | SHLOK BHARATKUMAR PATEL | 250310262551 |
| 777 | MOLAKALA JASWANTH REDDY | 250310234900 |
| 786 | SAKETH VEMPATI | 250310334538 |
| 787 | VEDIKA N GAONKAR | 250310025354 |
| 795 | ARYAN A | 250310002133 |
| 797 | SANIDHYA CHOUHAN | 250310337878 |
| 799 | GRANDHI JASWANTH SAI | 250310504698 |
| 802 | SANIDHYA SALUJA | 250310216942 |
| 804 | LACHAGARI SRINITH REDDY | 250310304946 |
| 808 | PRATEET NARAYAN RATH | 250310142843 |
| 815 | MARUPURU HEMANTH SAI | 250310238300 |
| 827 | J V PRASANNA ANJANEYA REDDY | 250310911931 |
| 834 | HET SHETH | 250310587285 |
| 849 | SIDDHARTH DINAKARAN | 250310002704 |
| 867 | GAMPA ROHITH | 250310123684 |
| 874 | RAJ ARYAN | 250311193567 |
| 908 | ADHYAAN AGGARWAL | 250310189052 |
| 911 | RAM SINGHAL | 250310471823 |
| 926 | SHIVAM GARG | 250310284133 |
| 927 | KOONA LIKHITHA SRI | 250310479794 |
| 943 | SHISHIR V SHETTY | 250310012052 |
| 944 | THOTTI LALITH KUMAR REDDY | 250310835248 |
| 949 | K VAASANTH VRISHINI VAAHANA | 250310361961 |
| 951 | DHRUV H VADODARIA | 250310000069 |
| 955 | P SRI SAI SIVA RAMA KRISHNA | 250310902303 |
| 956 | PRATHIT V PATIL | 250310001448 |
| 961 | DIVYANSH AGARWAL | 250310720517 |
| 972 | VIRAT SHUKLA | 250310679063 |
| 978 | DIPANJAN DEY | 250310149924 |
| 980 | KOTHA SHISHIR | 250310307082 |
| 989 | SANKET NAGAL | 250310138024 |

## NARAYANITES RULE ALL CATEGORY RANKS IN 2025

**13** Ranks in Top 10

**99** Ranks in Top 100

**625** Ranks in Top 1000

TOTAL NO. OF SELECTIONS **22315**

SRAMAYEVA JAYATHE

**NARAYANA**®
EDUCATIONAL INSTITUTIONS

Disclaimer. Any inadvertent error published in this advertisement could be brought to our notice

Toll Free: 1800 102 3344 #YourDreamsAreOurDreams www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు
31 ర్యాంకులు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
epaper.vaartha.com WWW.VAARTHA.COM

JEE MAIN 2025లో
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు
95 ర్యాంకులు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 12 వెల: 8.00



ప్రతి ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్లు తీసుకుంటాయి. తమ కాలేజి గుర్తింపు ఉందని చెబుతారు. ఒకవేళ ఎవరైనా ఇంటర్ బోర్డులో గుర్తింపులేదని గుర్తు చేస్తే తమకు గుర్తింపు వస్తుందని కొంచెం ఆలస్యం అవుతుందని చెబుతారు. తరువాత ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలోరాష్ట్ర వ్యాప్తంగా ఉన్నకాలేజీ యాజమాన్యాలుప్రభుత్వం దగ్గరికి వెళ్లిఅనుమతి తెచ్చుకుంటున్నాయి. కొన్నికార్పొరేట్ కాలేజీలకు నాలుగు బ్రాంచ్‌లకు అనుమతి ఉన్నప్పటికీ 6 నుంచి 8 బ్రాంచ్‌లను కొనసాగిస్తున్నారు. వారి కార్పొరేట్ కాలేజీల్లో చదివించి వార్షికపరీక్షలను మాత్రం గుర్తింపు ఉన్నఏదో ఒక అనామకకాలేజీ నుంచి రాయిస్తున్నారు. ఈవిషయం అధికారులకు తెలిసినప్పటికీ వారు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో వసూలు చేస్తున్న ఫీజులను అయితే పేద, మధ్యతరగతి వారు భరించ లేని పరిస్థితుల్లోఉంటున్నాయి. సాధారణంగా ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఏడాదికి రూ. లక్షనుంచి రూ. 4.50 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. రెసిడెన్షియల్ లేకుండా కేవలం డే స్కాలర్‌గా కొనసాగే కాలేజీల్లో రూ.లక్షవరకు వసూలు చేస్తుండగా రెసిడెన్షియల్ విధానంలో కొనసాగే ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు అయితే ఏకంగా రూ. 4.50లక్షల వరకు వసూలు చేస్తున్నారు. వాటిలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ(సీవోఈ) బ్రాంచ్‌లనీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ అని, నీట్ అని, ఐఐటీ ఫౌండేషన్ అనేపేర్లతోకొనసాగిస్తూ లక్షలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేస్తున్నారు. వాస్తవంగా అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటర్ విద్యార్థులకు ట్యూషన్ ఫీజును మొదటిసంవత్సరం వారికి రూ.1960కాగా ద్వితీయ సంవత్సరం వారికి రూ.1990వసూలు చేయాలి. కానీ ఏప్రైవేటు, కార్పొరేట్ కాలేజీ కూడా ఈఫీజులను వసూలు చేయని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.

# విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ కరవు

పల్లాపు నాగమణీంద్ర

తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను భేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యా సంస్థలను కట్టడి చేయాల్సి న పర్యవేక్షణా అధికారులు సక్రమంగా వ్యవహారించకపోవడం మూలంగానే ఇలాంటి పరిస్థితులు కొనసాగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలతోపాటు వివిధ ఎన్‌జీవో సంఘాలు విమర్శిస్తున్నాయి. గుర్తింపు లేకుండానే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ కొనసాగుతున్నప్పటికీ వాటిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రైవేటు పాఠశాలలను స్థాపించడానికి అనుమతించిన తరువాత వాటికి గుర్తింపును ఇస్తేనే ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ అడ్మిషన్లను తీసుకోవాల్సి ఉంటుంది. కానీ గుర్తింపు రాకముందు నుంచేఅడ్మిషన్లను తీసుకుని పాఠశాలలను కొనసాగిస్తున్నారు. తెలంగాణరాష్ట్రంలో ప్రభుత్వ గుర్తింపు లేకున్నప్పటికీ పలు ప్రైవేటు విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్‌తోపాటు జూనియర్ కాలేజీలు సైతం గుర్తింపు లేకుండానే కొనసాగుతున్నాయి. అయితే ప్రైవేటు స్కూల్స్‌కి గుర్తింపు లేకున్నప్పటికీ అడ్మిషన్లను తీసుకుంటూ తమకు గుర్తింపు ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయనే విమర్శలున్నాయి. పలు విద్యార్థి సంఘాలు కూడా గుర్తింపు లేని ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్రంలో గుర్తింపు లేని స్కూల్స్ సుమారు 4వేల నుంచి 5వేల ఉంటాయనేఅంచనా. వాటిలో ఎక్కువగా హైదరాబాద్‌లోనే సుమారుగా 1500 వరకు ఉంటాయని అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. ప్రైవేటు స్కూల్స్ గుర్తింపు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటాయి. అయితే వాటికి పాఠశాల విద్యాశాఖ గుర్తింపు ఇవ్వక ముందే అడ్మిషన్లను తీసుకుంటున్నారు. దీంతో పాఠశాల కొనసాగుతూనే ఉంటుంది. ఆ తరువాత ఎప్పుడో గుర్తింపు వస్తుంటుంది. అలా గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకున్న పాఠశాలలు ఏమిటనేది డీఈవోలకు, ఎంఈవోలకు తెలుసు. గుర్తింపు లేని పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకుంటున్న విషయం సైతం ఎంఈవో, డీఈవోలకు తెలిసినప్పటికీ వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. గుర్తింపు లేని పాఠశాలల యాజమాన్యాలు.. అధికారులు మిలాఖత్ కావడం వల్లనే ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. అందుకే గుర్తింపు లేని పాఠశాలలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 42,901 ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో సుమారు 28వేలవరకు ప్రభుత్వ స్కూల్స్ ఉండగా.. మిగిలిన 12వేలకు పైగా ప్రైవేటు పాఠశాలలు ఉంటాయి.



ఇవన్నీ గుర్తింపు పొందిన పాఠశాలలు. 1వ తరగతి నుంచి 7వ తరగతివరకు గుర్తింపు ఇచ్చే అధికారం జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో)కి ఉంటుంది. 8వ తరగతి వరకు గుర్తింపును ఇవ్వాలంటే రీజినల్ జాయింట్ డైరక్టర్(ఆర్‌జేడీ)కి అధికారం ఉంటుంది. ఇక 10వ తరగతి వరకు అనుమతి ఇవ్వాలంటే ప్రభుత్వం(పాఠశాల విద్య డైరక్టర్, కమిషనర్)కి అధికారం ఉంటుంది. హైదరాబాద్ మినహా జిల్లాల్లో మొదటి 1 నుంచి 7వ తరగతి వరకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకుంటారు. అయితే మొదటి సంవత్సరం అనుమతి రాకపోయినప్పటికీ వారు అడ్మిషన్లను తీసుకుంటారు. ఎందుకంటే 7వ తరగతి వరకు వారికి కామన్ బోర్డు పరీక్షలు ఉండవు కాబట్టి.. అడ్మిషన్లను తీసుకుంటారు. ఒకటి, రెండు సంవత్సరాలు గడిచిన తరువాత అధికారులను ఏదోరకంగా మభ్యపెట్టి గుర్తింపును తెచ్చుకుంటారు. ఆ తరువాత 7నుంచి 10వ తరగతి వరకు అప్‌గ్రేడషన్ కోసం దరఖాస్తు చేసుకుంటారు. అలా దరఖాస్తు చేసుకొని మరో ఏడాది, రెండేళ్లల్లో వారి స్కూల్‌లోని పిల్లలు 10వ తరగతిలోకి వచ్చేనాటికి పూర్తి స్థాయిలో 10వ తరగతి వరకు గుర్తింపును తీసుకుంటారు. ఇక హైదరాబాద్‌లో ఎక్కువగా 10వ తరగతి వరకు అనుమతి కోసం ప్రైవేటుస్కూల్స్ దరఖాస్తు చేసుకుంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటిలో వెంటనే గుర్తింపు వచ్చేది కార్పొరేట్ స్కూల్స్‌కి, పెద్దస్థాయిలో స్కూల్‌ను ఎస్టాబిష్ చేసే వారికి గుర్తింపు వెంటనే వస్తుంది. మిగిలిన వాటికి ఏడాది లోపు. ఒక్కోసారి స్కూల్ ప్రారంభించిన తరువాత రెండో సంవత్సరంలో గుర్తింపు లభిస్తున్న ఘటనలు కూడా ఉంటున్నాయి. హైదరాబాద్‌లో ప్రతి ఏడాది కూడా సుమారు 400 నుంచి 500 వరకు కొత్తగా ప్రైవేటుస్కూల్స్ అనుమతికోసం దరఖాస్తు చేసుకుంటూ ఉంటాయి. ఇలా దరఖాస్తు చేసుకున్న వాటన్నింటికీ అదేఏడాదిలో అనుమతి లభించదు. కానీ స్కూల్ ప్రారంభించుకోవడానికి వారికి పర్మిషన్ ఇస్తారు. పర్మిషన్ ఇవ్వడం వేరు. పాఠశాలకు గుర్తింపు ఇవ్వడం వేరు. కానీ పాఠశాలలను ప్రారంభించే యాజమాన్యాలు మాత్రం మాకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని చెప్పి స్కూల్‌ను ప్రారంభించి అడ్మిషన్లను తీసుకుంటూ ఉంటారు. ఇలా పర్మిషన్ లేకుండా కొనసాగే స్కూల్స్ వివరాలను ఒకరకంగా చెప్పాలంటే పాఠశాల విద్యాశాఖ అధికారుల దగ్గరకూడా పూర్తిస్థాయిలో ఉండకపోవచ్చనే అనుమానాలను పలుసంఘాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి ఏడాదికూడా 10వ తరగతిలో అనుమతి ఇవ్వాలని పరీక్షలకు ముందు పాఠశాల విద్యాశాఖకు దరఖాస్తులు వస్తుంటాయి. వాటిని పరిశీలించి విద్యార్థులు భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వారిని 10వ తరగతి పరీక్షలకు అనుమతిస్తూ ఉంటారు. ఇలాంటి ఘటనలు ప్రతిఏడాది జరుగుతుంటాయి. అయితే ఒక్కోఏడాది వాటి సంఖ్య మారుతూ ఉంటుంది. 2025-26లో కొత్తగా పాఠశాలలను ప్రారంభించడానికి అనుమతించాలని కోరుతూ సుమారు 500వరకు దరఖాస్తులు వచ్చినట్టు ఉన్నతాధికారులు చెప్పారు. ప్రైవేటు స్కూల్ కొత్తగా ప్రారంభించాలంటే ఉండాల్సి న మౌలిక వసతులు, ప్లేగ్రౌండ్‌తో పాటు టీచర్లు, బోధనేతర సిబ్బంది, భవనాలు తదితర వాటిన్నింటిని పరిశీలించాల్సి ఉంటుంది. పాఠశాల ప్రారంభించే సమయంలో ప్లేగ్రౌండ్‌ను ఎక్కడో చూపిస్తారు.. కానీ పిల్లలను అక్కడికిఒక్కరోజూ కూడా తీసుకెళ్లని పరిస్థితిఉంటుంది. అయినప్పటికీ అధికారులు పాఠశాలకు గుర్తింపును ఇస్తుంటారు. ఇక పాఠశాల ప్రారంభించిన తరువాత ఫీజుల విషయంలోనూ ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవ హారిస్తుంటారు. ఒక్కోస్కూల్ ఒక్కోరకంగా ఫీజులను వసూలు చేస్తారు. బడ్జెట్ ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైనఫీజు, ప్రైవేటు స్కూల్స్‌లో ఒకరకమైన ఫీజుకార్పొరేట్, ఇంటర్నేషనల్, ఇంటిగ్రేటెడ్, ఫౌండేషన్ స్కూల్స్‌లో మరోరకమైన ఫీజులుంటాయి. ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ తమ నివేదికలను సమర్పించగా కమిటీప్రతి పాదనల మేరకు ఫీజులపై చట్టం చేయాలనే యోచనలో రాష్ట్ర సర్కార్ ఉన్నట్టుఇప్పటికే ప్రకటించింది. అయితే వచ్చేవిద్యా సంవత్సరం2025-26 విద్యా సంవత్సరంలోనైనా ఫీజుల చట్టం వస్తుందా? లేదా?అనే అను మానాలు వ్యక్తం అవుతున్నాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల పరిస్థితి మరోరకంగా ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇంటర్‌బోర్డు అనుమతి కోసం ప్రైవేటు, కార్పొ రేట్ కాలేజీలు దరఖాస్తు చేసుకుంటాయి. ప్రతిఏడాదిసుమారు 1500 నుంచి 1700వరకు గుర్తింపుకోసం దరఖాస్తు చేసుకుంటాయి. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు గుర్తింపు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో పలు సర్టిఫికెట్లను సమర్పించాల్సి ఉంటుంది. ప్రభుత్వం (ఇంటర్‌బోర్డు) సూచించిన అన్నిరకాల పత్రాలను సమర్పిస్తేనే ఇంటర్ బోర్డుప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు గుర్తింపును ఇస్తుంది. అయితే గత నాలుగేళ్లుగా ఫైర్‌ఎన్‌వోసీ లేకపోవడంతో సుమారు 450ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలకు ఇంటర్‌బోర్డు అనుమతి ఇవ్వడంలేదు. దీంతో కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వం దగ్గరకువెళ్తుండటంతో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకొని వారికి అనుమతి వస్తున్నారు. గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ●

తమిళనాడు

దక్షిణాది రాష్ట్రాల్లో ఇటీవలి కాలంలో తమిళనాడు ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. మరీ ముఖ్యంగా డిఎంకె ఆధ్వర్యంలోని స్టాలిన్‌ప్రభుత్వం కేంద్రంపై ఒంటి కాలిపై లేస్తోంది. నీట్ అమలు పైనా, త్రిభాషా సూత్రం అమలు పైనా, నియోజకవర్గాల పునర్విభజన అంశంలోను కేంద్రంపట్ల స్టాలిన్ తీవ్రవ్యతిరేకతతో ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రాల స్వయంప్రతి పత్తిని పరిరక్షించుకునేందుకు ఏకంగా ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటుచేసారు. గతంలో అంటే తన తండ్రి ఎం కరుణానిధి కాలంలో కూడా ఇలాగే కమిషన్లు వేసారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పెత్తనంపెరుగుతోందని, అదితమిళనాడుపై పెత్తనం ఎంతమాత్రం వీలుకాదని తెగేసి చెపుతున్న స్టాలిన్ తమిళనాడుకు స్వయంప్రతి పత్తిని సాధించే దిశగా అడుగులువేసారు. రాష్ట్రాల హక్కులను ప్రస్తుత కేంద్రం హరించివేసే పరిస్థితులు అలుముకున్నాయని స్టాలిన్ హెచ్చరించారు. రాజ్యాంగంలోనినిబంధనలు పునఃసమీక్షించాలని కేంద్ర రాష్ట్ర సంబంధాలపై అమలులో ఉన్న విధానాలు చట్టాల సహకార సమాఖ్య వ్యవస్థను బలోపేతం చేయాల్సి న అవసరాన్ని ఆయన ప్రస్తావిస్తున్నారు. కేంద్రరాష్ట్రాలు పరస్పరం సహకరించుకోవాలే కాని ఒకరిపై ఒకరు పెత్తనం ఆధిపత్యం చెలాయిస్తే రాష్ట్రాల హక్కులు నిర్వీర్యమైపోతాయన్న భావన ఆయన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల కేంద్రరాష్ట్రాల మధ్య సమతూకం దెబ్బతింటున్నదని ఆందోళనఆయనలో కనిపించింది. 1969లో కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో జస్టిస్ రాజమన్నార్ అధ్యక్షతన కమిటీవేసారు. ఇలా 1983లోజస్టిస్ రంజిత్‌సింగ్ సర్కారియా కమిషన్, 2007లో జస్టిస్ మదన్‌మోహన్ పూంచీ కమి షన్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలపై అధ్యయనం చేసి సిఫారసులు చేసాయి. ఇప్పుడు స్టాలిన్‌కూడా తన తండ్రిబాటలోనే నడిచారు. కేవలం ఇదొక్కటే కాదు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవితో ఉన్నఅభిప్రాయబేధాలు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గవర్నర్‌కు పంపించిన పది బిల్లులను పెండింగ్‌లో ఉంచడంపై ఆయన తీవ్రంగా విభేదిస్తున్నారు. ఇదే విషయమై సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన స్టాలిన్ సర్కారుకు భారీఊరట లభించిందనే చెప్పాలి. రాష్ట్రపతికి పం పించిన గవర్నర్ బిల్లులను మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని, లేదంటే వాటిని ఆమో దించినట్లుగానే పరిగణించాల్సి ఉంటుందని చెప్పిన సుప్రీంకోర్టు తీర్పు ప్రతిఅందిన వెంటనే గవర్నర్‌వద్దపెండింగ్‌లో ఉన్న పది బిల్లులపై స్టాలిన్ సర్కారు గజిట్ నోటిఫికే షన్ జారీచేసి చట్టరూపంలోకి తెచ్చేసింది. బహుశా దేశచరిత్రలో గవర్నర్ ఆమోదం లేకుండా బిల్లులను చట్ట రూపంలోకి తెచ్చిన ఘనట స్టాలిన్‌దే కావచ్చు. నిజానికి ఈ పది బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపించినా గవర్నర్ ఆమోదం తెలపకుండా రాష్ట్రపతి పరిశీలనకు పంపించడం అది చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు తేల్చింది.


స్టాలిన్

వాటికి గవర్నర్ ఆమోదం లభించినట్లుగానే పరిగణిస్తున్నట్లు పేర్కొంటూ రాజ్యాంగంలోని 142 అధికరణం కింద తనకు సంక్రమించిన విశేషాధికారాలతో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. తీర్పు ప్రతి అందుబాటులోకి వచ్చిన వెంటనే స్టాలిన్ ప్రభుత్వం గజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. సుప్రీం తీర్పు ఆధారంగానే వాటికి చట్టరూపం కల్పిస్తున్నట్లు కూడా వివరించింది. వీటిలో తమిళనాడు వర్సిటీలు, ఫిషరీస్ వర్సిటీ, వైస్‌ఛాన్సలర్ల బిల్లులు వంటి కీలక బిల్లులు ఉన్నాయి. స్టాలిన్‌సర్కారు ఈ అంశంలో సఫలీకృతం అయిందనే చెప్పాలి. ఇక పునర్విభజన అంశానికివస్తే మొత్తం బిజెపి యేతర రాష్ట్రాలను ఏకంచేసే పనిలోపడ్డారు స్టాలిన్. ఇందుకోసం ఒక సమావేశమే నిర్వహించారు. ప్రత్యేకించి ఒక న్యాయకమిషన్‌నే ఏర్పాటు చేసి అందుకు తగినట్లుగా సూచనలు తీసుకునేందుకు నిర్ణయించారు. సమావేశానికి బిజెపి యేతర పార్టీల సీఎంలు, నాయకులు పలువురు రావడం స్టాలిన్‌కు మరింత బలం పెంచింది. కుటుంబ నియంత్రణ పాటించడంవల్ల దక్షిణాది లో జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే నియోజకవర్గాలు తగ్గిపోతాయని, తద్వారా పార్లమెంటులో దక్షిణాదిరాష్ట్రాల ప్రాతినిధ్యం కూడా తగ్గుతుందని, ఆపై కేంద్రం తన ఇష్టానుసారం వ్యవహరించే వీలు మనమే కల్పించినట్లవుతుందని స్టాలిన్ వాదించారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరక్కుండా మనమే పోరాడాలంటూ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు. ఇలా వరుసవెంబడి కేంద్రంపై పోరాడుతున్న స్టాలిన్‌రాజకీయ వ్యూహాన్ని ఎవ్వరూ అంచనా వేయలేకుండా ఉన్నారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు రానున్న తమిళనాడులో మళ్లీ డిఎంకె పాలనాపగ్గాలు చేపట్టేవిధంగా ఆయన తన నాయకత్వ పటిమను చూపిస్తున్నారనేది వాస్తవం. అందుకోసం ఇప్పటి నుంచే ప్రజల్లో తన స్థానం సుస్థిరపరుచుకునేందుకు కొత్తకొత్త వ్యూహాలన్నీ అమలు చేస్తున్నారు. ఎఐఎడిఎంకె బిజెపితో పొత్తులు పెట్టుకోవడంపైనా ఆయన విమర్శలు గుప్పించారు. తమిళనాడులో వచ్చే ఎన్నికల్లో బిజెపి ఎఐఎడిఎంకెతో కలిసి పోటీ చేస్తుందని ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ ప్రభుత్వమే ఏర్పాటు ఖాయంఅన్న అమిత్ షా వ్యాఖ్యలకు కౌంటర్‌ఇస్తూ దేశంలో ఎక్కడైనా షా వ్యూహం చెల్లుబాటవుతుందేమోకాని తమిళనాడులో ఏ షా వచ్చినా చెల్లుబాటు కాబోదని, మళ్లీ అధికారంలోకి వచ్చేది కూడా డిఎంకె పార్టీయేనంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేసారు. ఇలా చెప్పుకుంటూ పోతుంటే స్టాలిన్ ఎన్నికల కోసం కేంద్రంపై నిత్యం పోరాటంచేస్తున్నట్లుగా అంతుబట్టని వ్యూహంతో వెళుతున్నారని స్పష్టం అవుతోంది. అయితే ఇలా కేంద్రంపై దూకుడు ప్రదర్శించిన రాష్ట్రాలు గడ్డుపరిస్థితులు ఎదుర్కొన్న సందర్భాలు చరిత్రలో లేకపోలేదు. గత అనుభవాలను పరిగణనలోనికి తీసుకుని స్టాలిన్ ముందుకు వెళితే ఆయన అనుకుంటున్నట్లు మళ్లీ అధికారం ఆయనే చేపట్టవచ్చునేమో. ●

# అంతుబట్టని వ్యూహం

ఎ.వి.వి ప్రసాద్

సూడాన్

ఆఫ్రికా ఖండంలోని ఈశాన్య ప్రాంతంలో ఉన్న అతిచిన్న పేద దేశంలో అంతర్యుద్ధం రగులుతోంది. రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ దేశంలోని అంతర్యుద్ధం రెండు వర్గాల మధ్య కాకుండా రెండు గ్రూపుల మధ్య పోరుగా మారుతోంది. ఐదుకోట్ల జనాభా ఉన్నఈ చిన్నదేశం వాస్తవవానికి ప్రపంచంలోని పేదదేశాల్లో ఒకటి. ఈజిప్టు, లిబియా, ఛాద్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణసూడాన్, ఎరిత్రియా, ఇథియోపియాలు సరిహద్దులుగా ఉన్న ఈ దేశంలో మిలిటరీ కమాండెంట్‌కు రెబెల్ గ్రూపులకు మధ్య నడుస్తున్న పోరులో అమాయక పౌరులు చనిపోతున్నారు. గడచిన రెండేళ్లుగా జరుగుతున్న ఈ పోరులో మొత్తం 29,600 మందికిపైగా చనిపోయారు. 2023 ఏప్రిల్‌నుంచి ఇప్పటికీ కొనసాగుతున్న ఈపోరు ఏ దశగాసాగుతుందన్నది అంతుబట్టకుండాఉంది. ఈ దాడుల వల్ల సుమారు కోటి 30లక్షల మందికి పైగాపౌరులు సూడాన్‌ను వదిలిపొరుగు దేశాలకు వలసలు వెళ్లిపోయారు. తాజాగా గడచిన రెండు రోజుల్లోనే 300 మందికిపైగా పౌరులు మరణించినట్లు ఐక్య రాజ్యసమితి ధృవీకరించింది. ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు డార్ఫర్‌ప్రాంతంలోని జామ్జమ్, అబూషాక్ శిబిరాలపై దాడులు చేసాయి. మృతుల్లో పది మంది అంతర్జాతీయ పునరావాస సాయం కేంద్రానికి సంబంధించినవారు కూడా ఉన్నారు. ఈ శిబిరాల్లో జరిగినకాల్పుల్లో చనిపోయిన వారిలో 23 మంది చిన్నారులు కూడా ఉన్నారు. ఆర్‌ఎస్‌ఎఫ్ దాడుల కారణంగా ఒక్క ఈవారంలోనే 80వేల కుటుంబాలు తరలివెళ్లిపోయాయి. సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్‌బుర్హాన్, ఆర్‌ఎస్‌ఎఫ్ కమాండర్ మహ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణతో ప్రారంభమైన ఈ అంతర్యుద్ధానికి ఇప్పట్లో ముగింపు ఎక్కడా కనిపించడంలేదు. ఒకదశలో రెబెల్‌గ్రూప్ రాజధాని ఖర్టూమ్‌ను కూడా అదుపులోకి తీసుకుంది. అయితే ఆర్మీ తిరిగి పట్టుబిగించడంతో ఖర్టూమ్‌ను తిరిగి స్వాధీనం చేసుకోగలిగింది. వాస్తవానికి ఆఫ్రికా దేశాల్లో తరచూ ఈ అంతర్యుద్ధాలు మామూలే. మిలిటరీ తిరుగుబాట్లు ఈదేశాల్లో సర్వసాధారణం. కేవలం పదవీకాంక్ష ప్రబలిపోతుండటం వల్లనే ఇలా తిరుగుబాటు ధోరణి ప్రబలిపోతున్నదని చెప్పవచ్చు. ఇప్పటికీ ఎరిత్రియా, ఇథియోపియా, దక్షిణసూడాన్ దేశాల్లో ఇదే పరిస్థితి. కేవలం ఆధిపత్యంకోసమే జరుగుతున్నఈయుద్ధం రానురాను రక్తపాతం సృష్టిస్తోంది. గతంలో 2018/ 19లో ఇలాగే జరిగిన తిరుగుబాటుతో ఆనాటి అధ్యక్షుడు ఓమర్ అల్ బషీర్‌ను గద్దె దించి అప్ప టినుంచి సైనికపాలనకు శ్రీకారం చుట్టారు. ఆర్మీ లోని అబ్దేల్ ఫట్టా అల్ బుర్హాన్ బాధ్యతలుచేపట్టి పాలన సాగిస్తున్నారు. ఇదేప్రభుత్వంలో కొనసా గిన ఆర్‌ఎస్‌ఎఫ్ మహమ్మద్ హందాన్ హెడిటి డగాలో అబ్దేల్ ఫత్తాపై తిరుగుబాటు ప్రకటించారు. దీనితో సూడాన్ సాయుధశక్తులు ఎస్ ఎఫ్, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ ఆర్‌ఎస్‌ఎఫ్‌లు ఒకరిపై ఒకరు తలపడుతూ వస్తున్నాయి.


అబ్దుల్‌ఫత్తే

ఐక్యరాజ్యసమితి ఆహారం, హెల్త్, ఛైల్డ్‌కేర్‌వంటి కీలక రంగాల్లో సేవలందిస్తున్నారు. వీరిపైనా ఆర్మీ, ఇటు తిరుగు బాటుదళం రెండూకూడా ఆంక్షలు ప్రకటించడంతో ప్రజలకు సాయంఅందడంలేదు. నిజానికి 2023 అక్టోబరులో మాజీ ప్రధాని అబ్దల్లా హాందోక్ నేతృత్వంలో ఒక కేర్ టేకర్ ప్రభుత్వం ఏర్పడింది. తఖద్దమ్‌గా పిలుస్తున్న ప్రభుత్వం ముందు తటస్తంగానే వ్యవహరించినప్పటికీ ఆ తర్వాత ఆర్‌ఎస్‌ఎఫ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నదన్న ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తాయి. దీనితో తిరిగి యధాస్థితికే రావడంతోప్రజలు భీతిల్లిపోతున్నారు. లక్షలాది కుటుంబాలు పొరుగు దేశాలకు వలసలు పోతున్నారు. రెబెల్‌గా మారిన ఆర్‌ఎస్‌ఎఫ్ తాము సమాంతర ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. తమకు పట్టు ఉన్నప్రాంతాల్లో ప్రజామోదయోగ్య పాలన అందిస్తామంటూ ఆర్‌ఎస్‌ఎఫ్ అధినేత డాగోలా చెపుతూ వచ్చారు. తకద్దమ్‌లోని కొందరు వచ్చి ఈ ఆర్‌ఎస్‌ఎఫ్ ప్రభుత్వంలో కలిసిపోయారు. మాజీ ప్రధాని ఏర్పాటుచేసిన తకద్దమ్ మాత్రం ఈ సమాంతర ప్రభుత్వాన్ని తాము గుర్తించడంలేదని, తీవ్రంగా వ్యతిరేకించింది. దేశభవిష్యత్తు దృష్ట్యా ఈ అంతర్యుద్ధం ముగించాలని, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన ప్రణాళికలతో ముందుకువెళ్లాలని సివిల్ సొసైటీగ్రూపులు పేర్కొంటున్నాయి. ఇప్పటికీ మిలిటరీ ఆంక్షల మధ్యనే సూడాన్‌ప్రజలు జీవిస్తున్నారు. కేవలంఆధిపత్యం కోసంసూడాన్‌లో అమాయక పౌరులు బలయిపోతున్నారు. వందలకు వందలమంది శిబిరాల్లోనే చనిపోతున్నారు. అటు మిలిటరీ, ఇటు ర్యాపిడ్‌సపోర్టు ఫోర్సెస్ మధ్య జరుగుతున్న ఈ ఆధిపత్యపోరు సూడాన్ భవిష్యత్తును నాశనం చేస్తున్నదన్న భయాలు ఆదేశ ప్రజలను పీడిస్తున్నాయి. ఇప్పటికే అబ్యై ప్రాంతంకోసం దక్షిణసూడాన్, సూడాన్ దేశాలు అలుపెరుగని పోరాటంచేస్తున్నాయి. సాయుధ గ్రూపులు గ్రామస్తులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో సుమారు 55మంది చనిపోవడం మరో 65మంది గాయపడటం జరిగింది. వీరిలో ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళ సభ్యులు కూడా ఉన్నారు. తెగలమధ్య ఈ ప్రాంతంలో జరుగుతున్నదాడులు మామూలైపోయిందని ఆప్రాంత నాయకులు చెపుతున్నారు. రానురాను సూడాన్ పరిస్థితి చూస్తుంటే ఇపుడు మరో ఉక్రెయిన్ మాదిరిగా తయారైంది. రెండేళ్ల నుంచి జరుగుతున్న ఈ యుద్ధానికి ఎక్కడా ముగింపు కనిపించడంలేదు. అటు రెబెల్‌గ్రూపు, ఇటు మిలిటరీప్రభుత్వం రెండూకూడా భీష్మించుకుని కూర్చున్నాయి. దీనితో ఈ రెండుగ్రూపుల మధ్య ఇప్పుడు అమాయక పౌరులు బలయిపోతున్నారు. ఇప్పటికైనా ఐక్యరాజ్యసమితి, అమెరికా, చైనా, రష్యా ఫ్రాన్స్‌లాంటి అగ్రరాజ్యాలు సూడాన్ పరిస్థితిని పరిశీలించి జోక్యంచేసుకుని నయాన్నోభయాన్నో ఈఅంతర్యుద్ధానికి ముగింపు చెప్పకపోతే ప్రపంచ చిత్రపటంలో సూడాన్ అంతరించిపోయేప్రమాదం కూడాలేకపోలేదు. ●

# అంతర్యుద్ధంతో అట్టుడికిపోతున్న సూడాన్

గన్ని మోహన్

# ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం నేతిబీరకాయలో నెయ్యిలాంటిదే!


డాక్టర్ నీలం సంపత్

భారత రాజ్యాంగ నిబంధనల ననుసరించి ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో భాగంగా యూనిటరీ, ఫెడరల్ స్వభావంతో కొనసాగుతున్న మన దేశంలో కేంద్రం లోనూ, రాష్ట్రంలోనూ ఐదేళ్లకోసారి సార్వత్రిక ఎన్నికలు జరిగే క్రమంలో వయోజనులైన ఈదేశ ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకోబడి ఎన్నికల యజ్ఞంలో పాలు పంచుకుని తమను పాలించే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం బహిరంగ రహస్యమే. ఈక్రమంలో సదరు చట్టసభల్లో మెజార్టీ ప్రతినిధులను కలిగివున్న రాజకీయ పార్టీ లేదా వివిధ రాజకీయ పార్టీల సంకీర్ణ సమూహం ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఎన్నికల కమిషన్ నియమాలననుసరించి అనివార్యంగా జరిగే ఓ రాజ్యాంగ ప్రక్రియగా భావించక తప్పదు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం ఏ రాజకీయ పార్టీయైనా ప్రభుత్వంగా రూపాంతరం చెందిన తర్వాత ఓ రాజకీయ పార్టీగా తమ పార్టీ ప్రయోజనాల పరిరక్షణ కోసం కాకుండా అధికార, విపక్ష పార్టీలనే తేడా లేకుండా రాష్ట్రం లేదా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషిచేయాల్సి ందే. ప్రజాస్వామ్య స్ఫూర్తి తోడుగా చట్ట సభల్లో మెజార్టీ సభ్యులు లేని రాజకీయ పార్టీలు ప్రతిపక్ష హోదాలో చట్ట సభల లోపలా, బయటా రాజ్యాంగ సంస్థల నియమాలకు లోబడి తమను వారి ప్రతినిధులుగా చట్ట సభలకు పంపిన ప్రజలే కేంద్ర బిందువుగా అధికారంలోవున్న ప్రభుత్వాలకు సహకరిస్తూ, ప్రభుత్వాలను నిలదీస్తూ, అవసరమైతే ప్రభుత్వంపై పోరాడుతూ తమను గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడాల్సి ందే. ప్రజాస్వామ్య ఫలాలు లాభానుభోక్తలుగా భావించే ప్రజలకు చేరుకోవాలంటే విధాన పరంగా సరైన నిర్ణయాలు తీసుకోవాల్సి న అధికార పక్షం ఎంత అవసరమో అర్హులైన ప్రజలందరికీ ఆ ఫలాలు చేరుకోవాలంటే ఆ విధానాల నిష్పక్షపాత అమలు కోసం అధికార పక్షంపై ఒత్తిడి చేయగలిగే బలమైన విపక్షం కూడ అంతే అవసరమని చెప్పక తప్పదు. బ్రిటిష్ మాజీ ప్రధానమంత్రి విన్‌స్టన్ చర్చిల్ గారన్నట్లు ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యం ఆచరణలో నియంతృత్వంగా మారే ప్రమాదముందని చెప్పక తప్పదు. డెబ్భై ఐదుసంవత్సరాల స్వతంత్ర భారతంలో కేంద్రంలో సుదీర్ఘకాలంపాటు అధికారంలో కొనసాగిన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీతో పాటు జనతా పార్టీగానీ, వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పాటైన సంకీర్ణాల సమూహాలైన యూ.పి.ఎ, నేషనల్ ఫ్రంట్‌లు అధికారంలో కొనసాగినప్పుడు అధికారంలో, విపక్షంలో విజ్ఞులైన రాజకీయ నాయకులు ఆసీనులై ఎంతో హుందాగా సభా సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అవసరమైన అనేక చట్టాలను, విధానాలను అత్యంత లోతైన చర్చల ద్వారా రూపొందించి అమలు పరచడానికి కృషి చేసేవారు. ఈ నేపథ్యంలో అత్యంత సంవేదనాశీలమైన విదేశీ వ్యవహారాల నిర్వహణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలో వున్నా అధికార పక్షం, విపక్షమనే బేషజాలకు వెళ్లకుండా రాజనీతి కోవిదుడూ, అత్యంత సమర్థుడైన నేత యైన అటల్ బిహారీ వాజ్‌పాయ్ లాంటి ప్రతిపక్ష నేత సేవలను ఉపయోగించుకొని గౌరవించిన సందర్భాలూ వున్నాయనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. గతంలో సభా సాంప్రదాయాలను త్రికరణశుద్ధిగా గౌరవిస్తూ అధికార విపక్షాల మధ్య అర్థవంతమైన ఎత్తి పొడుపులతో, దిమ్మ తిరిగే వ్యంగ్యాస్త్రాలతో కొనసాగిన భారత పార్లమెంట్‌లోని ఉభయసభల నిర్వహణ సరళి ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో పలు సందర్భాల్లో అనేక దేశాలకు ఆదర్శంగా కొనసాగిన వైనం బహిరంగ రహస్యమే. ప్రతిపక్షం గొంతు నొక్కడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం కాదా? శాశ్వత రాజ్యాధికారమే పరమావధిగా కుల, మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ వైకుంఠపాళి ఆడుతున్న పాలకులు గత పదేళ్ల కాలం నుండి పార్లమెంట్‌లో తమ పార్టీకున్న బ్రూట్ మెజార్టీతో సభలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల గొంతు నొక్కుతున్న వైనం విజ్ఞులైన పార్లమెంటేరియన్లకు విస్తుగొలుపుతోంది.



గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ కుంభకోణంతో దేశంలో అదానీ ఆస్తుల అక్రమ పెంపుదలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వస్తున్న ఓ మహిళా పార్లమెంట్ సభ్యురాలిని ఏ ఆధారాలు లేకుండానే అదానీ అక్రమ ఆస్తుల పెంపుదలపై అతని వ్యాపార శత్రువుల నుండి ప్రశ్నించడానికి ప్రతిఫలం తీసుకుందనే కుట్ర పూరిత ఆరోపణలతో ఆమెను పార్ల మెంట్ నుండి బహిష్కరించడం, మహిళా రెజ్లర్ల పై భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడి లైంగికదాడుల ఆరోపణలు, మణిపూర్ మారణ హోమం, సాక్షాత్తు భారత పార్లమెంట్ పై గ్యాస్ క్యాన్లతో జరిగిన దాడి కలకలం, అందులోపాలుపంచుకున్న విద్రోహ శక్తులు అధికార పార్టీ పార్లమెంట్ సభ్యుడి కార్యాలయం జారీచేసిన పాస్‌ల ద్వారానే పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడం లాంటి అనేక దురదృష్టకర సంఘటనలపై ప్రభుత్వ పెద్దలు ప్రజాస్వామ్య దేవాలయం లాంటి పార్లమెంట్‌లో మోన మునులుగానే కొనసాగడం. ఎదురు దాడులకు దిగడంతో పాటు సదరు దురదృష్టకర సంఘటనల నేపథ్యంలో ప్రజాసంక్షేమానికి, భద్రతకే కాదు అంతర్జాతీయ సమాజంలో దేశ పరువు ప్రతిష్టలకు భంగం కలిగే ప్రమాదమున్న నేపథ్యం లో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సభలో చర్చకోసం పట్టుబడితే వారి మైకులు కట్ చేయడం, సభ నుండి సస్పెండ్ చేయడం. తదనంతరం ఏ చర్చా లేకుండా భారత ప్రజల జీవనాన్ని ప్రభావితం చేసే అనేక చట్టాలను జారీచేస్తుండడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే చర్యలుగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. డెబ్భై ఐదు సంవత్సరాల దేశ పార్లమెంట్ చరిత్రలో ఎన్నడూలేనివిధంగా 152 మంది పార్లమెంట్ సభ్యులను సభ నుండి బహిష్కరించడం ప్రభుత్వ నియంతృత్వ పోకడకు నిలువెత్తు నిదర్శనమేననే పాలనా నిపుణుల నిశ్చితాభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేశంలో అత్యున్నత విధాన నిర్ణయాలు తీసుకునే పార్లమెంట్‌లో సభ్యులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు అధికార పక్షంలో వున్నా, విపక్షంలోవున్నా ఈదేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో రేయింబవళ్లూ రాజ్యాంగ బద్ధమైన, నైతికమైన బాధ్యతను నెరవేర్చాల్సి న వారే. అందులో భాగంగా అనివార్యంగా చట్టసభల్లో అధికార, విపక్షాలు ఎంతో సంయమనంతో ప్రజల సమస్యల పరిష్కారమే కేంద్ర బిందువుగా అర్థవంతమైన చర్చలను కొనసాగించాల్సి ందే. ఐతే అలాంటి చర్చలకు ఊపిరులూదే సానుకూల వాతావరణాన్ని పార్లమెంట్‌లో కల్పించాల్సి న బాధ్యత నిస్సందేహంగా అధికార పార్టీదే. ఈ నేపథ్యంలో ఎంతో విలువైన పార్లమెంట్ సమయాన్ని నిరాధారమైన ఆరోపణలతో ప్రతిపక్ష పార్టీలు సైతం వృధాచేయరాదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని కొత్త ప్రభుత్వం నేటి వరకు ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల మైకులు కట్‌చేయకుండా, చర్చలు ఎంత ఉద్విగ్నభరితమైన వాతావరణంలో జరుగుతున్నా సస్పెన్షన్‌లకు పాల్పడకుండా పూర్తి సంయమనాన్నిపాటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసే వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై శ్వేత పత్రాల విడుదల ద్వారా పారదర్శకతకు ప్రాణం పోస్తున్న వైనాన్ని సదరు శ్వేతపత్రాలపై గతపదేళ్లలో అధికారంలో కొనసాగి నేడు ప్రతిపక్ష బాధ్యతను నిర్వహిస్తున్న ప్రతిపక్ష పార్టీల స్పందనను అసెంబ్లీ వేదికగా ప్రజలు ఆస్వాదిస్తున్నారు. ఒకటి రెండు సందర్భాల్లో చర్చలువ్యక్తిగత విమర్శలూ, ప్రతివిమర్శలకు దారి తీసినా, ఆర్థికాభివృద్ధికి ఆరో ప్రాణం లాంటి విద్యుచ్ఛక్తి శాఖపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంలో గత పదేళ్లలో భారీమొత్తంలో అవినీతి జరిగిందనే ఆరోపణల పై జరిగిన చర్చలో పాల్గొన్న మాజీ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సదరు ఆరోపణలపై ఎలాంటి న్యాయ విచారణకైనా మేముసిద్ధమే. మీరు సిద్ధమేనా అంటూ ప్రభుత్వానికి సవాల్ విసరడం, ఆసవాల్‌ను ఎంతో హుందాగా స్వీకరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి సదరు అవినీతి ఆరోపణల పై సిట్టింగ్ జడ్జితో జుడిషియల్ విచారణకు ఆదేశించడాన్ని స్వాగతించాల్సి ందే. ఫలితమేదైనా నేడు మన దేశపార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రతిపక్షపార్టీల గొంతుకలను నొక్కుతూ పార్లమెంట్ సమావేశాల నుండి వారిని బహిష్కరిస్తున్న వేళ అధికార, విపక్షాలు శాసన సభ సమావేశాల్లో ఓ ఆరోగ్యకరమైన సాంప్రదాయానికి ఊపిరులూదుతున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభను అభినందించాల్సి ందే. ●

20-4Pg5exHMNWJQE.qxd:20-4Pg5exHMNWJQE.qxd 01/01/01 10:20 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 78 పేజీలు: 12 వెల: 8.00


మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల 6లో

ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

హోంమంత్రి వంగలపూడి అనిత 7లో

# మహిళలకు ఉద్యోగ,ఉపాధి



వర్క్‌ఫ్రం హోం ద్వారా ఇతర ఆర్థిక అర్జనావకశాలు

కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటు, డిసెంబర్ 2025 నాటి లక్షన్నర సీట్లు

మరింత చేరువగా ఆధార్ సంబంధిత సేవలు

మరో 1000 ఆధార్ కిట్ల కొనుగోలుకు రూ.20కోట్లు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి విద్యార్హతలున్న మహిళలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఎంతో మంది చదువుకున్న స్త్రీలు ఇంటికే పరిమితమవుతున్నారన్నారు. వారు గృహిణులుగా ఇళ్లలో మిగిలిపోకూడదని,వారికి వర్క్ ఫ్రం హోం ద్వారా మంచి ఆర్థిక అర్జన అవకాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోవర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోంతో మానవవనరుల సమర్థ వినియోగం జరుగుతుందన్నారు. వీటి ద్వారా మహిళలకు ఉపాధి మార్గాలు అన్వేషించి అన్ని అవకాశాలు కల్పించాలను కుంటున్నట్లు "ఎక్స్" ఖాతాల్లో సీఎం చంద్రబాబు మహిళా సంక్షేమంపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు.రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్‌ల అభివృద్ధి గ్రామాలు, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సూచించారు. వర్క్ ఫ్రం హోమ్, కోవర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్ లైన్ విధానంలో పని చేసి ఉపాధి పొందుతారన్నారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని కుటుంబ వ్యవహారాలు, బాధ్యతల వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారని వారికి అవకాశాలు కల్పిస్తే ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని సీఎం అన్నారు. కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి లక్షన్నర సీట్లు అందు బాటులోకి తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరిం చారు. ఒక్కో సీటుకు 50నుంచి 60 చదరపు అడుగుల విస్తీర్ణం అవస రమని ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంత మంది వర్క్ ఫ్రం హోమ్‌లో పని చేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని సీఎం సూచించారు.రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని అధికా రులను సీఎం ఆదేశించామన్నారు. ఆప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. ఏపీ మిషన్ కర్మయోగి కార్యక్రమంపై కీలక సమాచారం వెల్లడించారు. కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌తో ప్రభుత్వం అక్టోబర్ నెలలో ఒప్పందం చేసుకుంది. ఏపీ కెపాసిటీ బిల్డింగ్ పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల నైపుణ్యాభివృద్ధిపై ప్రభు త్వం దృష్టి సారించింది. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేది మా ఆకాంక్ష. ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు, విద్యుత్ ఉండాలి. యువతకు మెరుగైన శిక్షణ ఇవ్వాలనేది మా విధానం. పీ4 విధానం ద్వారా మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం.రాష్ట్రంలో పేదరికం నిర్మూలించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సరికొత్త విధానాలు తెచ్చాం. బంగారు కుటుంబాలు, మార్గదర్శులు మంచిఫలితాన్ని ఇస్తోంది. ఆగస్టునాటికి 5లక్షల బంగారు కుటుంబాలను పీ4 పరిధిలోకి >>6



సాయి మనోజ్ఞ



అజయ్ రెడ్డి

## జెఇఇ మెయిన్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల హవా

ఎపి నుంచి ఒకరు, తెలంగాణ నుంచి ముగ్గురుకి100 పర్సంటైల్

24 మందికి 100 పర్సంటైల్

ఫలితాలను విడుదల చేసిన ఎన్‌టీఏ

మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్

ఈ నెల 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలతోపాటు ట్రిపుల్ ఐటీల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్-2025 తుదివిడత పరీక్షల ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 24 మంది 100 పర్సంటైల్ సాధిస్తే రెండు తెలుగు రాష్ట్రాలనుంచి నలుగురు 100 పర్సంటైల్‌ను సాధించారు. వారిలో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండగా.. ఒకరు ఆంధ్రప్రదేశ్ వారున్నారు. జేఈఈ మెయిన్-2025 తుదివిడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ఏజెన్సీ(ఎన్‌టీఏ) శుక్రవారం >>6



## జివిఎంసి మేయర్ పీఠం కూటమిదే

నెగ్గిన అవిశ్వాస తీర్మానం

తీర్మానానికి 74 మంది సభ్యుల మద్దతు

**విశాఖపట్నం ఏప్రిల్ 19;** అవిశ్వాస తీర్మానంపై కూటమి విజయం సాధించింది. మేయర్ పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకోవాలనే పంతాన్ని నెగ్గినందుకు ఆ పార్టీ నాయకులు జీవీఎంసీ గేటు వద్ద ఆనందంతో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు.ముందుగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో నగర మేయర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.నగర మేయర్‌పై జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజరయ్యారు . ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మంది తో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజయ్యారు.ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడమైనది, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారు. ఎవరు కూడా ప్రతిపాదనకు వ్యతిరేకంగా గాని, తటస్థంగాగానీ లేరు. ఈ అవిశ్వాస తీర్మానం పై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదించడమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రిసైడింగ్ ఆఫీసర్‌ని కలిసిన వైసీపీ నేతలు 27 మంది సభ్యులకు విప్ >>6

## ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య

యాజమాన్యం వేధింపులే కారణమంటున్న బంధువులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 19ప్రభాతవార్త:** ఎన్ఆర్ఐ వైద్య కళాశాలకు చెందిన వైద్య విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకాలం రేపింది. ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న శ్రీరామ్ దత్త ప్రణీత్ (24) అనే విద్యార్థి సంగివలస లో గల ఎన్.ఆర్.ఐ వైద్య కళాశాలలో చదువుతున్నాడు. అయితే కళాశాల నాలుగో అంతస్తు నుండి శనివారం దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థులు బంధువులు తెలిపినవివరాల ప్రకారం కళాశాలలో సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని పరీక్ష ప్రారంభం >> 6

## బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై దాడి

ఖండించిన ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ సభ్యులు

బెంగళూరు పోలీసులు నేరస్తుడిని వెంటనే పట్టుకోవాలని డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** బెంగళూరులో కర్ణాటక బార్ కౌన్సిల్ సభ్యులు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కో-చైర్మన్‌పై ఆయన ఛాంబర్‌లో ఓ వ్యక్తి అక్రమంగా ప్రవేశించి పలుమార్లు రాడ్డుతో దాడి చేయడాన్ని రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి,వైస్ చైర్మన్ సిరిపురపు కృష్ణమోహన్,సభ్యులు తీవ్రంగా >>6



శనివారం మీడియాతో మాట్లాడుతున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

## గోశాల గోవులను ఒంగోలులో అమ్మేశారు

గత ఐదేళ్లపాలనలో అవినీతిపై ఎసిబి విచారణ కోరతాం

టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** తల్లితో సమానంగా టిటిడి ఆదీనంలోని తిరుపతి ఎస్వీ గోశాలలో గోవుల సంరక్షణ చేస్తున్నామని, గోశాలపై కోర్టులో పిల్ దాఖలుచేస్తామని కొందరు ఫోన్‌లు చేస్తున్నారని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తెలిపారు. టిటిడి గోశాలపై కేసులు నమోదు చేయాలని భావిస్తున్న వారికి తాను ఒకే సూచనచేస్తున్నానన్నారు. టిటిడిలో గత ఐదేళ్ళ పాలనలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తిసహకారం అందిస్తామని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. గతంలో గులాబీరంగు వజ్రంపై కోర్టులో కేసు వేస్తే ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత టిటిడిలో ఎలాంటి అవినీతి జరగలేదని తాను హామీఇస్తున్నానని చైర్మన్ వెల్లడించారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఎస్వీగోశాలను టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారామ్, నరేశ్‌కుమార్, అఖిల భారత గోసంరక్షణ ప్రధాన కార్యదర్శి కోటి శ్రీధర్‌తో కలసి పరిశీలించారు. ప్రస్తుతం గోవులకు అందుతున్న దాణా, మంచినీరు. పరిశుభ్రత, అవసరమైన వైద్యం, గోశాలలో గోవులు, పేయదూడలు ఉంటున్న షెడ్లను పరిశీలించారు. సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ టిటిడి గోశాలలో గోవులకు పెట్టే గడ్డిని కూడా గత పాలకులు వదలలేదని సంచలనం వెల్లడించారు. గత పదినెలల్లో గోశాలలో ఏమి జరుగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా గ్లోబల్ ప్రచారం,డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదన్నారు. 2023-24లో టిటిడి గోశాల గోవులను కూడా ఒంగోలులో అముకున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. గత గోశాల సంచాలకుడు డాక్టర్ హరినాథరెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్‌లాగా భావించి భారీ అక్రమాలకు పాల్పడినట్లు తెలు స్తోందన్నారు. ఎవరినీ గోశాలలోకి రానీయకుండా నియంతృత్వంగా వ్యవహరించారన్నారు. వైద్యు లను, ఇతరులను గోశాలకు రానివ్వకుండా వేధించారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. టిటిడిలో జరిగిన అవకతవకలపై ఏసిబి విచారణ కోరుతామని చైర్మన్ నాయుడు తెలిపారు.బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ గోశాలలో గోవుల సహజమరణాలపై అసత్య ప్రచారంపై టిటిడి ప్రతిష్టను పలుచనచేయడం మంచిదికాదన్నారు. హరినాథరెడ్డి దుర్మార్గుడని, పలు అక్రమాలకు పాల్పడ్డారని గతంలో గోశాల సంరక్షణ సభ్యుడుగా పనిచేసిన కోటి శ్రీధర్ ఆరోపించారు. మందులు,గడ్డి ఇతర రాష్ట్రాల నుండి గోవుల కొనుగోలులో భారీగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గోవులు ప్రసవమయ్యాక గోవులు ఏమయ్యాయో టిటిడిలో లెక్కలు లేవని ఆయన ఆరోపించారు. గోశాలను వివాదం చేయొద్దని ఆయన కోరారు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులకు షాక్ !

తొలివేటు మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్‌పైనే




**తిరుమల,ఏప్రిల్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకానుకల ద్వారా వేతనాలు అందు కుంటూ,సౌకర్యాలు పొందుతున్న అన్యమత >>6

## దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: అమిత్‌షా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్. ఏప్రిల్19:** దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సూచించారు. దాని వల్ల మరో 40-50 ఏళ్లు జీవించి,దేశ వృద్ధికి దోహదం చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తాను పాటిస్తోన్న జీవనశైలిని మంత్రి వెల్లడించారు. తగిన నిద్రపోవాలి, నీరు, శరీరానికి సరిపడే పౌష్టికాహారం తీసుకోవాలి. ఇక రోజూ చేసే వ్యాయామం నాకెంతో ఉపయోగపడింది. అందుకే నేను ఇప్పుడు మీ ముందు ఇలా నిల్చున్నాను అని చెప్పారు.'నేను ఎలాంటి అల్లోపతి మందులు ఇన్సులిన్ తీసుకోవడం లేదు' అని పేర్కొన్నారు. 2020 నుంచి కొనసాగుతోన్న ఈ తరహావెయిట్ లాస్ జర్నీలో నిద్ర, వ్యాయామం అత్యంత కీలకం, వాటిని అంతా సీరియస్‌గా తీసుకోవాలి. శరీరం కోసం >>6

## ఢిల్లీలో కూలిన భవనం: 11 మంది మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్19:** దేశ రాజధాని ఢిల్లీలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 11కు పెరిగింది.

శనివారం తెల్లవారుజామున శక్తివిహార్ ప్రాంతంలో భవనం కూలిన విషయం తెలిసిందే. జాతీయ విపత్తు నిర్వహణ దళం, అగ్నిమాపక సిబ్బంది, ఢిల్లీ పోలీసులు, వలంటీర్లు దాదాపు 12 గంటల పాటు శ్రమించి శిథిలాల కింద ఉన్న వారిని బయటకు తీసుకొచ్చారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దుర్ఘనలో భవనం యజమాని తెహ్‌సీన్ (60) మృతి చెందారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. వీరిలో ముగ్గురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. శిథిలాల కింద చిక్కుకుని గాయపడిన 11 మంది ఆసుపత్రిలో చికిత్స అందించగా వారిలో ఆరుగురు అదే రోజు డిశ్చార్జ్ అయ్యారు.

మిగతా వారికి చికిత్స కొనసాగుతోంది. భవనం కూలడంతో మొత్తం 22 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్టు పోలీసులు తెలిపారు.

## మద్యం కుంభకోణంలో మిథున్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్



**విజయవాడ, ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కేసులో వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డిపై సిట్ అధికారుల విచారణ ముగిసింది. శనివారం ఉదయం విజయవాడలోని సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ని గత8 గంటలుపాటు అధికారుల బృందం ప్రశ్నించింది. మాజీ ఎంపీవిజయసాయిరెడ్డి ఇంట్లో రెండు దఫాలుగా జరిగిన చర్చలపై ఆయన్ని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం స్వల్ప భోజన విరామం అనంతరం అధికారులు మళ్లీ విచారణ కొనసాగిస్తున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయవాది సమక్షంలో మిథున్‌రెడ్డిని సిట్ చీఫ్ రాజశేఖర్‌బాబు నేతృత్వంలోని బృందం ప్రశ్నిస్తోంది. రాజ్ కసిరెడ్డి, అవినాష్ , చాణక్యరాజ్‌లతో సంభాషణలపై అతడిని ఆరా తీసినిట్లు సమాచారం మద్యం పాలసీపై జరిగిన సంభాషణలపైనా ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. ఆదాన్ డిస్టిలరీ, డీకార్ట్‌కు రై.100 కోట్ల రుణం ఇప్పించడంలో మిథున్‌రెడ్డి పాత్రపై సిట్ ఆరా తీసింది. మద్యం పాలసీపై ప్రైవేటు వ్యక్తులతో ఎందుకు చర్చించారని అడిగింది. అంతేకాకుండా శుక్రవారం విజయసాయిరెడ్డి వెల్లడించిన వివరాల ఆధారంగా మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నారు.వైఎస్సార్సీపీ పాలనలో జరిగిన వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణంలో రాజ్‌కసిరెడ్డితో పాటు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి ఉన్నారని విజయసాయిరెడ్డి బహిర్గతం చేశారు. నిన్న సిట్ విచారణకు హాజరైన వైఎస్సార్సీపీ మాజీ నేత విజయసాయిరెడ్డి, విచారణ ముగిశాక మీడియాకు కీలక వివరాలు వెల్లడించారు. జగన్ జమానాలో మద్యం కుంభకోణం ద్వారా భారీగా అనుచిత లబ్ధి పొందిన కంపెనీల్లో ఒకటైన అదాన్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వెనుక రాజ్ కసిరెడ్డితోపాటు మిథున్‌రెడ్డితఉన్నారని విజయసాయిరెడ్డి తేల్చి చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం >>6



## చక్రం తిప్పింది విజయసాయే

వైవి సుబ్బారెడ్డి

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డే చక్రం తిప్పారని రాజ్యసభ సభ్యులు, వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు వైవి సుబ్బారెడ్డి >>6

## మద్యం కుంభకోణంతో సంబంధం లేదు



చరిత్ర బయటపెడతా

రాజ్ కసిరెడ్డి

**విజయవాడ.ఏప్రిల్19,ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణంతో తనకు >>6

20-4pg6exHMNWJQE.qxd:20-4pg6exHMNWJQE.qxd 01/01/01 10:13 AM Page 1





వైకాంగ్రెస్ పార్టీ బీసీ సదస్సులో జ్యోతిరావు పూలే,రాజశేఖరరెడ్డి విగ్రహాలకు అంజలి ఘటిస్తున్న ఆ పార్టీ నేతలు

# సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన పార్టీ వైఎస్సార్సీపీ

## రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి,

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన ఏకైక పార్టీ వైయస్ఆర్‌సీపీ అని ఆ పార్టీ రాష్ట్ర సమన్వయకర్త(కోఆర్డినేటర్) సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.వైయస్ఆర్‌సీపీ బిసి విభాగం కీలక సమావేశం పార్టీ కేంద్రకార్యాలయంలో శనివారం జరిగింది.ఈ సభలో పార్టీ బీసీ నేతలతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే.వైఎస్ రాజశేఖరరెడ్డికి పూలమాలలు వేసి నివాళిని అర్పించారు సజ్జల రామకృష్ణారెడ్డి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు సమన్యాయం అందించి ప్రగతికి బాటలు వేయాలని అన్ని రాజకీయ పార్టీలు చెబుతాయి, కానీ మాటల్లో కాదు చేతల్లో చూపించింది ఒక్క వైఎస్సార్‌సీపీ మాత్రమే. ఇది ప్రజలకు కూడా తెలుసు. ఐదేళ్ళలో వైఎస్సార్‌సీపీ వారు ఎవరైనా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా వైయస్ జగన్ గారు పాలించారు. సామాజిక న్యాయం విషయంలో అతి పెద్ద ముందడుగు వేశాం. తండ్రి వైఎస్సార్ ఆశయాలను సాధించేందుకు అగ్నిపరిక్షలన్నీ ఎదుర్కొని జగన్ తను నమ్మిన సామాజిక న్యాయం కోసం కృషి చేశారు. సమాజంలో అణగారిన వర్గాలు ఏ మేరకు వాటా ఉంటే అన్ని చోట్లా నిర్ణయాధికారం వారికి దక్కుతుందో ఆలోచించి వారికి ఆమేరకు అవకాశం కల్పించారు. చంద్రబాబుది అవకాశవాద రాజకీయం, అధికారంలోకి రాగానే దోచుకోవడం. చంద్రబాబు ఈ సారి గతంలోలాగా కూడా చెప్పడం లేదు, ఓపెన్ గానే నేను చేయనంటున్నాడు, బరితెగించి మాట్లాడుతున్నాడు. జగన్ ´ంక్షేమం విషయంలో చెప్పనివి కూడా చేసి ఆ తర్వాత ప్రజల వద్దకు వెళ్ళారు. పేదల గుండెల్లో మనం సంపాదించుకున్న స్థిరమైన స్థానం చెక్కు చెదరలేదు. చంద్రబాబు ఈ పదినెలల పాలన చూసి జనానికి అర్ధమవుతుంది. చంద్రబాబు దుర్మార్గపు పాలనను మనం ప్రజల్లోకి తీసుకెళదాం. మనం ప్రజల పక్షాన ఉన్నామనే విషయం కూడా వారికి తెలియజేద్దాం. మనం వ్యవస్థాగతంగా బలోపేతం అవుదాం, మన బీసీలంతా ఒక్కటై పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. కూటమి ప్రభుత్వ అరాచకాలను ఎదిరించాల్సిన సమయం వచ్చింది. విశాఖ మేయర్ గా ఒక బీసీ మహిళను జగన్ నియమిస్తే ఆమె పదవీ కాలం ముగియకముందే అక్రమంగా దింపేశారు. పూలే ఆశయాలను జగనన్న కొనసాగించారని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. ప్రజల్లోకి వాస్తవాలు తీసుకెళదాం. బీసీలు అత్యంత బలమైన వర్గం, మనం ఏదైనా సాధించగలం. తుదిశ్వాస వరకూ బీసీలు జగనన్నకే అండగా ఉంటారు.

# తెలుగు విద్యార్థుల హవా

>> రాత్రి పొద్దుపోయాక విడుదల చేసింది. జేఈఈ మెయిన్ పరీక్షలను ఎన్‌టీఏ నిర్వహించిన సంగతి తెలిసిందే. తుది విడత జేఈఈ మెయిన్‌కి సంబంధించిన ఫైనల్ కీని శుక్రవారం విడుదల చేయగా.. ఫలితాలను రాత్రిపొద్దుపోయాక విడుదల చేసింది. ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. పేపర్-1 బీఈ, బీటెక్ ఫలితాల్లో దేశ వ్యాప్తంగా 24 మంది విద్యార్థులు 100 శాతం పర్సంటైల్ స్కోర్‌ను సాధించారు. వారిలో తెలంగాణకు చెందిన వారు ముగ్గురు ఉండగా.. ఏపీకి చెందిన వారు ఒకరున్నారు. **9.92 లక్షల మంది హాజరయ్యారు:** జేఈఈ మెయిన్ తొలివిడతకు సంబంధించిన పరీక్షలు జనవరిలో నిర్వహించగా.. జేఈఈ మెయిన్ రెండోవిడత పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి 8 వరకు జరిగాయి. పరీక్షలకు 10,61,840మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 9,92,,350 మంది హాజరయ్యారు. తుది విడత పరీక్షకు బాలురు 7,26,205మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 6,81,871 మంది హాజరయ్యారు. బాలికలు 3,35,635 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 3,10,479 మంది పరీక్షకు హాజరయ్యారు. తుది విడత పరీక్షలు ముగిసిన నేపథ్యంలో రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌టీఏ ఫైనల్ స్కోర్‌ను ప్రకటించింది. రెండు పరీక్షలు రాయని వారికి ఏ పరీక్షకు హాజరయ్యారో.. ఆ పరీక్షలో వచ్చిన స్కోర్‌నే పరిగణనలోకి తీసుకున్నారు. 100 పర్సంటైల్ సాధించిన తెలుగు విద్యార్థులు..తెలంగాణకు చెందిన వంగాల అజయ్ రెడ్డి,బన్ని బ్రత మజ్జే, హర్ష్ గుప్త తోపాటు ఏపీకి చెందిన సాయి మనోజ్ఞ గుత్తికొండ 100 పర్సంటైల్ సాధించారు. **మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష.. 23 నుంచి దరఖాస్తుల స్వీకరణ:** మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌కి మెయిన్‌లో కటాఫ్ మార్కులను ప్రకటించారు. జనరల్ కేటగిరి 93.10, ఈడబ్ల్యూఎస్ కేటగిరి 80.38, ఓబీసీ కేటగిరి 79.43, ఎస్సీ కేటగిరి 61.15, ఎస్టీ కేటగిరి 47.90గా నిర్ణయించారు. ఈ కటాఫ్ మార్కులను సాధించిన వారిలో 2.50 లక్షల మందికి అడ్వాన్స్‌డ్ రాసేందుకు అవకాశం కలగనుంది. అడ్వాన్స్‌డ్ పరీక్షకి అర్హత సాధించిన వారి నుంచి ఈ నెల 23 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ సారి జేఈఈ అడ్వాన్స్‌డ్‌ని ఐఐటీ కాన్పూర్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను మే 18న నిర్వహించనున్నారు. ఈ నెల 23 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 18న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్షను, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్షను నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను జూన్ 2న ప్రకటించనున్నారు.

# కంచె గచ్చిబౌలి ఘటనలో పోలీసులకు స్మిత సబర్వాల్ సమాధానం

## ఫోటోలు రీట్వీట్ చేసిన రెండు వేల మందిపై చర్యలు తీసుకుంటారా...? అని ప్రశ్న

## ఆ మర్మం ఏమిటో...? స్మిత సబర్వాల్‌కు సిఎం సిపిఆర్ఓ కౌంటర్ ట్విట్

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** కంచె గచ్చిబౌలి ఘటనపై నకిలీ ఫోటో రీట్వీట్ చేసినందుకు పోలీసులు ఇచ్చిన నోటీసులకు సీనియర్ ఐఎఎస్ అధికారి, పర్యాటక శాఖ కార్యదర్శి స్మిత సబర్వాల్ సమాధానం ఇచ్చారు. అయితే ఇదే సమయంలో ఆమె పోలీసులకు అడిగిన ప్రశ్నలు సంచలనంతో పాటు దుమారం రేపాయి. గచ్చి బౌలిలో సెంట్రల్ యూనివర్శిటీలో జరిగిన ఘటనలపై ఆర్టిఫిషియల్ ఫోటోను ఆమె రీట్వీట్ చేయడం తెలిసిందే. స్మిత సబర్వాల్‌తో పాటు పలువురు రాజకీయ నేత లు, సెలబ్రటీలు ఈ ఫోటోను రీ ట్విట్ చేయడం విదితమే. మొదట ఈ ఫోటో అసలైనదిగా ప్రచారం జరిగినా దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఇది నకిలీదని తే ల్చడంతో ఈ ఫోటోను అందరు తొలగించారు. ఇలా తొలగించిన వారికి పోలీసులు నోటీసులు ఇవ్వగా అందులో స్మిత సబర్వాల్ కూడా వున్నారు. కాగా పోలీసుల నో టీసులకు సమాధానం ఇచ్చిన స్మిత సబర్వాల్ తాను ఒక్కదానినే ఈ ఫోటోను రీట్వీట్ చేయలేదని, రెండు వేల మంది దీనిని షేర్ చేశారని వారందరిపైనా చర్యలు తీ సుకుంటారా...? అని స్మిత సబర్వాల్ పోలీసులను ప్రశ్నించినట్లు తెలిసింది. ఇలా చేయకుంటే తనను మాత్రమే టార్గెట్ చేసినట్లవుతుందని, ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా వ్యవహరించినట్లవుతుందని ఆమె పోలీసులకు వెల్లడించారు.

### స్మిత సబర్వాల్‌కు సిఎం సిపిఆర్ఓ కౌంటర్ ట్విట్

కాగా కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గచ్చిబౌలి పోలీసుల నోటీసులకు సమాధానం ఇచ్చే క్రమంలో పోలీసులను ఉద్దేశించి స్మిత సబర్వాల్ చేసిన ట్విట్‌కు సి ఎం రేవంత్ రెడ్డి సిపిఆర్ఓ కౌంటర్ ట్విట్ చేశారు. ఆ ఐఎఎస్ అధకారిణి దృష్టి కోణంలో మార్పు ఎందుకు వచ్చింది...? అధికార మార్పిడి జరిగితే అభిప్రాయాలు మా రొచ్చా...? అంటూ సిపిఆర్ఓ ఘాటుగా ప్రశ్నించారు. అప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా అడవులను నరికేయించిన, వన్య ప్రాణులను తరిమిన (సిఎంఓలో ఇరిగేషన్ బాధ్యతలు నిర్వహించిన) వీరే అప్పుడు కపిపించని తప్పు...ఇప్పుడు తప్పు పట్టడంలో మర్మం ఏందో...? అసలు ఏడుపు వన్య ప్రాణుల కోసమా...? అధికారం కోల్పోయిన వారి కోసమా...? అంటు సిఎం సిపిఆర్ఓ ట్విట్ చేశారు.

# మహిళలకు ఉద్యోగ,ఉపాధి

>> తీసుకుని వస్తాం.ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని "ఎక్స్" ఖాతాల్లో సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు ప్రజలకు నాణ్యమైన సేవలు, సమర్థ పాలన అందించేలా అన్ని ప్రభుత్వశాఖలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశిం చామన్నారు. అన్నిశాఖల్లో రియల్‌టైమ్ సమాచారాన్ని సేకరించి ఆర్టీజీఎస్ ద్వారా సమీకృతం చేస్తున్నామన్నారు. ఆధార్ సంబంధింత సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేలా మరో 1000 ఆధార్ కిట్ల కొనుగోలు కోసం రూ.20 కోట్ల నిధులను సీఎం మంజూరు చేశారు. అలాగే రాష్ట్రంలో 100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టల పర్యవేక్షణకు ఒకే పోర్టల్ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. రాష్ట్రంలో జనన -మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని సీఎం నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.అమరావతి, పోలవరంతో పాటు అనేక వ్యవస్థలను జగన్ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు గత 6 నెలలుగా శ్రమిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని కోలుకునేలా చేయటంతో పాటు సూపర్ 6 హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల ఆకాంక్షలు కూడా పెరిగాయన్న చంద్రబాబు అన్ని రాత్రికి రాత్రే జరిగిపోవాలి అంటే సాధ్యం కాదు అనేది అందరూ గ్రహించాలన్నారు. ఆర్థిక పరిస్థితిని గాడిని పెట్టి అందరి సమస్యలూ పరిష్కరించాల్సిన బాధ్యత తనపై ఉందని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అన్నీ అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

## దాడిని ఖండించిన ఎపి బార్ కౌన్సిల్ చైర్మన్ సభ్యులు

>> ఖండించారు. సదాశివరెడ్డి తన ఛాంబర్‌లో తన విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక వ్యక్తి అక్రమంగా ప్రవేశించడమే కాక ఆయన్ను ఐరన్ రాడ్లతో పలుమార్లు దాడిచేశాడని, ఈ దారుణమైన చర్య వ్యక్తిగతమైన దాడి మాత్రమే కాకుండా న్యాయవృత్తి యొక్క గౌరవం,గాయపరిచే ఘోరమైన చర్యని వారు ఉద్ఘాటించారు. ఈ దాడి న్యాయవాదుల వ్యక్తిగత భద్రతకు ముప్పు మాత్రమే కాకుండా, న్యాయవృత్తి స్వాతంత్రాన్ని,దేశ ప్రజాస్వామ్య విలువలను కూడ గాయపర్చే చర్యగా భావించాలన్నారు. న్యాయవ్యవస్థను కాపాడుతున్న న్యాయవాదుల రక్షణకు తక్షణం ధృఢమైన చర్యలు అవసరమని ఈ సంఘటన స్పష్టం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తక్షణం తీసుకురావాల్సిన అవసరం ఉందని బార్ కౌన్సిల్ పునరుద్ఘాటిస్తోందన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గతంలోనే న్యాయవాదుల రక్షణ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ బిల్లును పార్లమెంట్‌లో వెంటనే ప్రవేశపెట్టి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు గట్టిగా కోరుతున్నట్లు ప్రకటించారు. బెంగుళూరు పోలీసు అధికారులు,చట్ట మలు సంస్థలు నేరస్థుడిని వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని,ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ వైఆర్ సదాశివరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుందని వారుస్పష్టంచేశారు. దేశవ్యాప్తంగా న్యాయవాదుల భద్రత, గౌరవాన్ని కాపాడేవిషయంలో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సంపూర్ణ మద్దతును తాము తెలుపుతు న్నామన్నారు.న్యాయవాదులు భయపడకుండా,తమ విధులను నిర్విరామంగా కొనసాగించాలని పేర్కొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య

>>లోనే ప్రణీత్ కి ఇవ్వాల్సిన ఓఎంఆర్ షీట్ ను ఇన్విజిలేటర్ తీసుకోవడం జరిగిందని విద్యార్థులు కుటుంబ సభ్యులు చెప్తున్నారు. సుమారు మూడు గంటలసేపు ఇన్విజిలేటర్ని ప్రాధాయ పడినప్పటికీ యాజమాన్యం కనికరించలేదని వారు తెలిపారు. పరీక్ష సమయం ముగియడంతో మనస్థాపన చెందిన ప్రణీత్ అందరూ చూస్తుండగానే నాలుగో అంతస్తు నుండి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడని వారు ఆరోపించారు. ప్రణీత్ మృతికి యాజమాన్యం వేధింపులే కారణమని బంధువులు, మిత్రులు ఆరోపించారు. వేధించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అక్కడ విద్యార్థులు నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేశ యువత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: అమిత్ షా

>> రెండు గంటల వ్యాయామం. మెదడు ఆరోగ్యం కోసం ఆరు గంటల నిద్ర ఉండాలి. ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. నా అనుభవం నుంచి ఇదంతా చెబుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఇలాంటి సూచనలు చేసిన గతంలో చేశారు. తమ అదనపు బరువును తగ్గించుకోవాలని ప్రజలకు మోదీ సూచించారు.అనేక వ్యాధులకు ఊబకాయమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా,వంట నూనెల వినియోగాన్ని 10శాతం తగ్గించడం ద్వారా శరీరంలోని అధిక కొవ్వును కరగించాలని ప్రజలకు సూచించారు.

# మేయర్ పీఠం కూటమిదే

>> జారీ చేసినట్టు ఇన్చార్జ్ కమిషనర్ కు తెలియజేసిన వైసిపి విప్ తైనాల విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైసిపి గుర్తుపై గెలిచి విప్ దిక్కరించినట్టు 27 మంది పేర్లు గుర్తించామని ఆయన అన్నారు. విప్ కాపీని ఇన్చార్జి కమిషనర్ కు అందజేశామని చెప్పారు. రూల్ 9(డి) ఆఫ్ జీవీఎంసీ మోషన్ ఆఫ్ నో కాన్ఫిడెన్స్ ఇన్ మేయర్ రూల్స్ 2008 ప్రకారం ఇన్చార్జ్ కమిషనర్ ప్రొసీడింగ్ ఆఫీసర్కు వివరించామన్నారు.

# టిటిడిలో అన్యమత ఉద్యోగులకు షాక్ !

>> ఉద్యోగులపై చర్యలకు టిటిడి సిద్దమైంది. ఇప్పటికే 18మంది అన్యమత ఉద్యోగులైన అధికారులపై తొలి విడతగా గుర్తించి బదిలీ చేయడం, ఇతర శాఖలకు పంపడం చేయాలని నిర్ణయించినా అమలుకాలేదు. దీనిపై వారం రోజుల క్రిందట "వార్త"ప్రత్యేక కథనం వెలువడించింది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్పందించారు. ఎట్టకేలకు ఆ 18మందిని తొలగించాలని నిర్ణయించారు. తిరుమల పుణ్యక్షేత్రం హిందువుల మనోభావాలతో ముడిపడి ఉండటం, అన్యమత ఉద్యోగులు వారివారి మతాలను ఆచారాలను పాటిస్తూ టిటిడిలో కొలువుచేసుకోవడం వల్ల హిందువులకు ఇబ్బందికరంగా మారింది. ఈ నేపథ్యంలో టిటిడి పరిధిలో అన్యమత ఉద్యోగులు లేకుండా చూస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. టిటిడి పరిధిలోని తిరుపతి పరిపాలన భవనం, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న అన్యమతస్థుల్ని తొలగించే,బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. శనివారం టిటిడి పద్మావతి మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జి,అసుంతను చంద్రగిరి నరసింగాపురంలోని ఆయుర్వేద పార్మశీకి బదిలీ చేస్తూ టిటిడి ఇఒ శ్యామలరావు ఉత్తర్వులు జారీచేశారు. హిందూ మతంకాకుండా అన్యమతాల సాంప్రదాయాలు పాటిస్తూ ఆ ప్రార్ధనామందిరాలకువెళ్ళడం, ఇళ్లలో మతాలకు చెందిన ఫోటోలు ఉండటంతో ఈ చర్యలు తప్పనిసరిగా మారింది. అంతేగాక టిటిడిలో పనిచేస్తూ దేవుని లడ్డూ,ఇతర ప్రసాదాలు కూడా తీసుకోని ఆమెపై ఆరోపణలు రుజువు కావడంతో ఆమెను బదిలీచేశారు. అంతేగాక ఆమెపై ఇప్పటికే ల్యాబ్ పరికరాలమాయం ఇతర ఆరోపణలు ఉన్నట్లు టిటిడి తెలిపింది. ఇంకా మిగిలిన అన్యమతస్థులపై వేటు తప్పదన్న సంకేతాలను టిటిడి వెల్లడించింది.

# 22న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

## మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనున్న ఉప ముఖ్యమంత్రి భట్టి

## ఈ నెల 10తో ముగిసిన మూల్యాంకనం

**హైదరాబాద్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఈ నెల 22న మధ్యాహ్నం 12 గంటలకు నాపంల్లిలోని ఇంటర్ బోర్డులో ఫలితాలను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫలితాలను ఈ నెల 22న విడుదల చేయనున్నారు. ఈ నెల 10తో మూల్యాంకనం ముగిసింది. దీంతో మూల్యాంకనం తరువాత పనులను పూర్తి చేసుకొన్న ఇంటర్ బోర్డు ఈ నెల 22న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి సిద్ధమైంది. మార్చి 21 నుంచే మూల్యాంకనాన్ని ప్రారంభించగా.. అంతకంటే ముందుగానే మార్చి 10 నుంచే సంస్కృతం మూల్యాంకనాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని కొనసాగించారు. మూల్యాంక కేంద్రాల్లో సిబ్బందికి మొదటిసారి ఈ ఏడాది నుంచి ఆధార్ బయోమెట్రిక్‌ను అటెండెన్స్‌ను అమలు చేశారు. గత ఏడాది 17 కేంద్రాల్లో మూల్యాంకనం జరగగా ఈ ఏడాది అదనంగా వరంగల్, మెదక్‌లోనూ మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా 19 కేంద్రాల్లో నాలుగు విడతల్లో మూల్యాంకనం కొనసాగింది. ఇంటర్ పరీక్షలకు 9,96,971 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వారిలో పరీక్షలకు 97 శాతానికిపైగా విద్యార్థులు హాజరైనట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.



ఢిల్లీలో కూలిన భనాల శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

# మిథున్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్

>> ఏర్పడ్డాక నూతన మద్యం విధానానికి సంబంధించిన తొలి రెండు సమావేశాలు హైదరాబాద్, తాడేపల్లిలోని తన నివాసాల్లోనే జరిగాయని విజయసాయిరెడ్డి అంగీకరించారు. వ్యాపారం చేసుకునేందుకు అరబిందో కంపెనీ నుంచి 100 కోట్లు అప్పు ఇప్పించండని మిథున్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి, ఎస్‌పీవై డిస్టలరీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి కలిసొచ్చి తనను అడగ్గా శరత్‌చంద్రారెడ్డితో రుణం ఇప్పించానని విజయసాయి వెల్లడించారు. ఒక మిథున్‌రెడ్డి విచారణ దాదాపు ఈ రోజు రాత్రి వరకు జరిగింది. విచారణ అనంతరం మిథున్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విచారణంశాలను ప్రస్తావించడం పట్ల విముఖత చూపించారు.ఈ వ్యవహారంలో తాను వేసిన పిటిషన్ న్యాయస్థానం విచారణలో ఉందని,ఇప్పటికి ఏమీ మాట్లాడలేనని ఆయన తెలిపారు.

# మద్యం కుంభకోణంతో సంబంధం లేదు

>> ఎలాంటి సంబంధం లేదని ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి తేల్చి చెప్పారు. తనపై ఆరోపణలు చేసిన విజయసాయి రెడ్డిపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి బట్టేబాజ్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన న్యాయ పోరాటం పూర్తయిన తరువాత.. విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతానని రాజ్ కసిరెడ్డి ప్రకటించారు. మీడియా ప్రతినిధులందరినీ పిలిచి బట్టేబాజ్ విజయసాయిరెడ్డి చరిత్ర మొత్తం బయటపెడతానని చెప్పారు. ఒకవైపు వాదన విని కథనాలు రాయొద్దంటూ మీడియాను కోరారు రాజ్. తనపై అసత్య కథనాలు సరికాదని విజ్ఞప్తి చేశారు. రాజ్ కసిరెడ్డి శనివారం ఒక ఆడియో మెసేజ్ రిలీజ్ చేశాడు. తనపై వస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇచ్చారు.. అంతేకాదు.. తనపై ఆరోపణలు చేసిన వారిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సంచలన వ్యాఖ్యలు చేశారు లిక్కర్ స్కామ్ వ్యవహారంలో తనకు సిట్ బృందం ఇచ్చిన నోటీసులపై లీగల్‌గా పోరాడుతున్నానని రాజ్ కసిరెడ్డి తెలిపారు. తనకు రెండుసార్లు నోటీసులు ఇచ్చారని ఆడియో మెసేజ్‌లో పేర్కొన్నారు. దీనిపై తాను కోర్టుకు వెళ్లగా.. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారని కసిరెడ్డి పేర్కొన్నారు.

# చక్రం తిప్పింది విజయసాయే

>> ఆరోపించారు. లిక్కర్ కేసు విచారణ సందర్భంగా రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన వైఎస్సార్‌సీపీ కోటరీ వ్యాఖ్యలపై సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాంగ్రెస్‌లో కోటరి ఎంటో విజయసాయి చెప్పాలన్నారు. అసలు అలాంటి కోటరీ ఒకటి ఉందో లేదో ఆయనకే తెలియాలి అంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి విజయసాయికి వ్యాఖ్యానించారు.శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి పార్టీ నుంచి వెళ్లిపోయాక ఏదోరకంగా అభియోగాలు మోపాలని చూస్తున్నారు. ఆయన ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆయనే కదా ప్రధానంగా చక్రం తిప్పింది. అలాంటప్పుడు పార్టీలో కోటరీ ఉందో? లేదో? కోటరీ నడిపించెదవరో ఆయనకు తెలియదా? ఇప్పుడేమో నెంబర్ 2 నుంచి 2 వేల స్థానానికి పడిపోయానని ఆయనే చెప్పుకుంటున్నాడు. మేం అధికారంలో ఉన్నప్పుడు మా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకులతో అధికారులతో చర్చించాకే నిర్ణయాలు తీసుకునేవారు. మా పార్టీలో నెంబర్ 2 స్థానం అనేది ఎప్పుడూ లేదు. రాబోయే రోజుల్లో కూడా ఉండదు. మా పార్టీలో నెంబర్ వన్ నుంచి 100 వరకూ అన్నీ జగన్ మోహన్‌రెడ్డే అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఏం ఆశించి విజయసాయిరెడ్డి పార్టీ నుంచి బయటకు వెళ్ళారో.ఆయన ఆలోచనలు ఎంటో ఆయనకే తెలియాలన్నారు.పార్టీలో ఉండి ఒక మాదిరిగా,బయటకు వెళ్ళి మరోలా మాట్లాడే విజయసాయి ఏ స్వార్ధంతో ఇలా వ్యవహరిస్తున్నారో ఎప్పటికైనా బయటపడుతుందన్నారు.

# కళాశాల భవనం పై నుండి దూకి విద్యార్థిని ఆత్మహత్య

**కోదాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** చదువులో రాణించలేకపోవడం, పలు సబ్జెక్టులలో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలుకూరు మండల పరిధిలోని గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చిలుకూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన గంగాధర కృష్ణవేణి (21) గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుందన్నారు. ఉగాది పండుగకు సెలవులు ఇవ్వడంతో ఇంటికి వెళ్లిన కృష్ణవేణి శుక్రవారం తల్లి లక్ష్మి తో కలిసి రాత్రి తొమ్మిది గంటలకు కళాశాలకు చేరుకున్నట్లు తెలిపారు. తల్లితో కలిసి రూమ్ లో ఉన్న కృష్ణవేణి తెల్లవారుజామున గదిలో నుండి బయటకు వచ్చి కళాశాల భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు విద్యార్థిని మృత దేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతురాలి తల్లిదండ్రులు తమ అమ్మాయి చదువులో రాణించ లేకపోవడంతో మనస్థాపంతోనే ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. మృతురాలి తండ్రి లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

# మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగార్థుల ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదలైంది. గతంలో ప్రకటించినట్లే మొత్తం 16,437 ఉపాధ్యాయ పోస్టు భర్తీకి ఏపీ పాఠశాల విద్యాశాఖ ఆదివారం నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఆదివారం నుంచి అంటే ఏప్రిల్ 20 నుంచి మే15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు.జూన్ 6నుంచి జూలై వరకు సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌లో పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.సప్తమి సా.6.56
పూర్వాషాఢ ఉ.11.45
వర్జ్యం రా.8.01-9.40
దు.సా.4.40-5.30
శుభసమయం : ఉ.6.40-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం** :బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**వృషభం** : ప్రయాణాలలో తొందర పాటు వద్దు. ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వస్తు సేకరణ.

**మిథునం:** పట్టుదల పెరుగుతుంది. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం** :మీ శక్తి సామర్థ్యాలకు పరీక్షాకాలం. శ్రమ తప్ప ఫలితం ఉండదు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:** వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల నుండి విలువైన సమాచారం.

**కన్య** : ఊహించని విధంగా అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. వస్తులాభం.

**తుల** : రెండు, మూడు విధాలుగా ఆర్థికలాభాలు పొందుతారు. క్రయ విక్రయాలు లాభసాటిగా ఉంటాయి.

**వృశ్చికం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** ముఖ్యమైన విషయాలలో ఓటమి తప్పదు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**కుంభం:** అనుకోని అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఖర్చులు పెరుగుతాయి. వస్తు సేకరణ.

**మీనం** : కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ధనవ్యయం. వాహనయోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-04Pg7exHMNWJQER.qxd:20-04Pg7exHMNWJQER.qxd 01/01/01 10:14 AM Page 1



# 23న పదోతరగతి ఫలితాలు విడుదల

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** **ఆంధ్రప్రదేశ్** లో పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఈ నెల 23వ తేదీన విడుదల చేసేందుకు పాఠశాల విద్యా శాఖ పూర్వరంగాన్ని సిద్ధం చేసుకుంది 2024-25 విద్యాసంవత్సరానికి టెన్త్ పబ్లిక్ పరీక్షలకు 6 లక్షల 19 వేల 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఇంగ్లిష్ మీడియంకి సంబంధించి 5 లక్షల 64 వేల 64 మంది, తెలుగు మీడియం వాళ్లు 51 వేల 69 మంది పరీక్షలు రాశారు. టెన్త్ పరీక్షా ఫలితాలను మనమిత్ర వాట్సప్ నంబర్‌లోనూ (9552300009) విద్యార్థులు పొందేందు అవకాశం కల్పించారు..ఇక ఇప్పటికే పదో తరగతి పరీక్ష ఫలితాలు రాకున్నప్పటికి ఫస్ట్ ఇయర్ ప్రవేశాల ప్రక్రియను సైతం ప్రభుత్వం నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసింది.దాంతో ఇంటర్‌లో ప్రవేశానికి ఏప్రిల్ 1వ తేదీ నుంచే దరఖాస్తులు ఇస్తున్నారు.

# గేదెలను ఢీకొని పట్టాలు తప్పిన గూడ్స్

## - ఆగిన రైళ్ల రాకపోకలు



**బాలాయపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త** మండలంలోని వెందోడు రైల్వేస్టేషన్ పరిధిలోని జయంపు పిగిలాం కొత్తపాలెం గ్రామం వద్ద గూడ్స్ రైలుపట్టాలు తప్పింది. రైల్వే ట్రాక్ పై పది గేదలు వరకు అడ్డం రావడంతో వాటిని ఢీకొని పట్టాలు తప్పింది. తిరుపతి నుండి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు గేదెల అడ్డం రావడంతో ఒక చక్రం పట్టాల కింద దిగింది. తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు రైల్వే అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో గంటల పాటు రైళ్ల రాకపోకలునిలిచి పోయాయి. రేణిగుంట నుండి హుటాహుటిన క్రేన్‌ను తీసుకొచ్చి గూడ్స్ బోగిని పట్టాపై పెట్టి పంపి వేశారు. గంటసేపటికి వెంకటగిరి గూడూరు మార్గంలో రైళ్ల రాకపోకలు యధావిధిగా జరిగాయి.

# సిఎంగా, విపక్షనేతగా చంద్రబాబు చేసిన ప్రసంగాల సంకలనాల ఆవిష్కరణ

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి జయప్రద ఫౌండేషన్ ప్రచురించిన 2 పుస్తకాలను సభాపతి అయ్యన్నపాత్రుడు ఈ నెల 20న శా సనసభ కమిటీ హాల్‌లో ఆవిష్కరించనున్నారు. మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్దన్, సీనియర్ పాత్రికేయులు విక్రమ్ పూల వీటిని రూపొందించారు. చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు పేరుతో ప్రచురించిన రెండు సంపుటాలను ఆవిష్కరిస్తారు.

# దుర్గమ్మ ఆలయంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర



**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి అనుగుణంగా పరిసరాలు స్వచ్ఛంగా వుంచేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులననుసరించి పలువిభాగాల అధికారులు, సిబ్బంది స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఇఓ చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది, అధికారులకు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర పై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పలు ప్రదేశాలు శుభ్రం చేశారు.

**- దుర్గమ్మకు సంగీతార్చన:**
దుర్గమ్మ ఆలయంలో శనివారం కళావేదికపై భక్తనారద గాన సభ బృందం గాత్ర కచేరిని అద్భుతంగా చేశారు. రెండు గంటలపాటు డా ఆకురాతి కోదండ రామయ్య పలు అమ్మవారి కీర్తనలతో భక్తులను భక్తిసాగరంలో ఓలలాడించారు. దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి, దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటోలను అందించారు.

# ప్రజల భద్రతే ప్రభుత్వ ధ్యేయం

## హోంమంత్రి వంగలపూడి అనిత..



**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి జిల్లాకో సైబర్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.మహిళా పోలీసుల ద్వారా అవగాహన పెంచి నేరాల పట్ల ప్రతి కుటుంబాన్ని జాగృతి చేస్తామని తెలిపారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పోక్సో కేసులను వేగంగా దర్యాప్తు చేసి శిక్షపడేలా చేస్తున్నామన్నారు.ఏళ్లకేళ్లు దాటినా శిక్షపడని స్థాయి నుంచి 4,5నెలల్లోనే శిక్షపడేలా కృషి.చేస్తున్నామన్నారు.ప్రాసిక్యూషన్ విభాగం అందిస్తోన్న సహకారం వల్లే ఇదిసాధ్యమవుతోందన్నారు..పోలీస్ శాఖ, న్యాయ విభాగాల సమన్వయంతో వేగంగా శిక్ష అమలు చేయడం సాధ్యమవుతుంగదన్నారు.చార్జ్ షీట్ ఫైల్ అయ్యాక ఆధారాలను సేకరిస్తేనే శిక్షపడడం సాధ్యమవుతుందన్నారు.గత ఐదేళ్లలో సీసీ కెమెరాలు, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్, బాడీ వార్న్ కెమెరా వ్యవస్థల విధ్వంసం చేసారన్నారు.రూ.1012 కోట్లు ఖర్చు పెట్టి కూటమి ప్రభుత్వం పునరుద్ధరణ చేసిందన్నారు.సీసీ కెమెరాల ద్వారా 70 శాతం కేసులలో నిందితులను పట్టుకోవడం జరుగుతుందన్నారు. తమ ప్రభుత్వ కల్పించిన .టెక్నాలజీ వసతుల ద్వారా పోలీసుల్లో కొత్త ఉత్తేజం నెలకుందన్నారు...నిందితులను పసిగట్టడంలో సీసీలది కీలక పాత్ర అన్నారు.ప్రతి జిల్లా ఎస్పీ పరిధిలో 510వేల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా లక్ష్యం నిర్దేశించామన్నారు.ఇళ్లు, దుకాణాలు, ప్రైవేట్ పాఠశాలల వద్ద కూడా సీసీలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలని కోరుతున్నామన్నారు.నేర విచారణ, బాధితులకు న్యాయం చేయడంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరం ఉందన్నారు. డోన్ వస్తే పేకాట రాయుళ్ళు, తాగుబోతులు,మోసగాళ్లు భయపడి పారిపోయే పరిస్థితిలో పోలీసులు పని చేస్తున్నారు. కోటప్పకొండలో డ్రోన్ వల్లే ఎక్కడా చిన్న ఇబ్బంది రాకుండా నిఘా సాధ్యమైంది..బాపట్లలో 16 కిలోమీటర్ల పరిధిలో తీరం, బీచ్ ల నేపథ్యంలో పర్యాటకులకు ఇబ్బంది కలగకుండా వీకెండ్ లో పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు.గజఈతగాళ్లను గుర్తించి ఎస్డీఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక శిక్షణ ఇప్పించి రెస్క్యూలో మరిన్ని మెళకువలు నేర్పిస్తామన్నారు.జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా వచ్చిన ప్రతిపాదనల మేరకు రాష్ట్రంలో 10 చోట్ల కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తాం..మాజీ మంత్రి రోజా వంటి వైసీపీ నాయకుల అసభ్యకర వ్యాఖ్యలు, విమర్శల తీరు వారి సంస్కారానికి నిదర్శనమన్నారు.. పోలీస్ విభాగంలోని సాంకేతిక బృందాలకు మరింత నైపుణ్యమందించి పటిష్టంగా మారుస్తామన్నారు. .ప్రైవేట్ బృందాల సహకారంత తీసుకుని సైబర్ నేరాలను నియంత్రిస్తాం.. 95 బ్యాచ్ సీఐలను డీఎస్పీ లుగా ప్రమోట్ చేసే విషయంలో కోర్టు నుంచి ఇటీవల ఊరట లభించిందన్నారు.

సూపర్ న్యూమరీ పోస్టులపైన కూడా దృష్టి పెడతామన్నారు.గత ఐదేళ్లలో పోలీసు రిక్రుట్ మెంట్ జరగలేదున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి సమస్యలను అధిగమించి 6వేల మంది నియామకం చేపడుతున్నామన్నారు., ఏ శాఖకు చెందిన వారో కూడా చెప్పకుండా ఐదేళ్ల పోలీసుల సేవలు వినియోగించుకున్నారు, వాటిని సరిచేస్తామన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

## - లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విఆర్‌ఓ, తాసిల్దార్‌లు



**సదుం, ఏప్రిల్ 19, ప్రభాతవార్త** రీ సర్వేలో తప్పుగా పడిన భూమికి నెంబర్లు సరిదిద్దమని అడిగితే లంచం డిమాండ్ చేసిన వీఆర్వోను తాసిల్దార్ను ఏసీబీ అధికారులు శనివారం మధ్యాహ్నం దాడులు చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ ఏ ఎస్ పి జెస్సీ ప్రశాంతి డిఎస్పి విమల కుమారిల వివరాల మేరకు సదుం మండలం అమ్మగారి పల్లె పంచాయతీకి చెందిన షఫీ ఉల్లాకు సంబంధించి 2023లో జరిగిన రీ సర్వేలో ఐదు ఎకరాల 60 సెంట్లు పొలం ఐదు ఎకరాల 83 సెంట్లుగా నమోదయినట్లు దానిని సరి చేయమని పలుమార్లు విఆర్‌ఓ చుట్టూ తిరిగినట్లు చెప్పారు. దాంతోపాటు ఆ భూమి సెటిల్మెంట్ అయితే అసైన్మెంట్ భూమిగా నమోదయింది దీనిని మార్చాలని పలుమార్లు రైతు విజ్ఞప్తి చేసినారు.అయితే తనకు ఒకటిన్నర లక్ష డబ్బు ఇస్తే చేసి పెడతానని వీఆర్వో మహబూబ్ బాషా, ఇన్చార్జి తాసిల్దార్ మారహుస్సేన్ లు డిమాండ్ చేసినట్లు దానితో రైతు విసిగిపోయి ఏసీబీని ఆశ్రయించారు. ఈ మేరకు శనివారం తాసిల్దార్ కార్యాలయం వద్ద రైతు డబ్బులు అందజేస్తుండగా ఏసీబీ వాళ్ళు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇరువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఏసీబీ దాడులు విషయం తెలుసుకున్న పలు రైతులు తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి తాము కూడా వీఆర్‌ఓలకు, డిటికు పలుమార్లు డబ్బులు అందజేశామని ఫోన్ పే ద్వారా వేశామని అయితే తమ సమస్యలు పరిష్కరించలేదని ఫిర్యాదు చేశారు. దీనిపై ఏసీబీ అధికారులు సత్వరమే తమకు ఫిర్యాదు చేస్తే పరిష్కరించే వారిమని చెప్పారు.

# అకాల వర్షాలతో అరటి తోటలు ధ్వంసం



మేకవారిపల్లెలో దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలిస్తున్న టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

**ఏప్రిల్ 19 ప్రభాతవార్త అర్బన్, రాజంపేట :** అకాల వర్షాలతో అన్నమయ్యజిల్లాలో సాగుచేసిన అరటి తోటలు ధ్వంసం అయ్యాయి. శుక్రవారం రాత్రి ఈదురుగాల్లు ,వర్షం తాకిడికి రాజంపేట, పుల్లంపేట మండలాల్లో అరటి తోటలు దెబ్బతిన్నాయి. రాజంపేట మండలంలోని మిట్టమీద పల్లె, కొల్లావారిపల్లె, మేకవారిపల్లె, పోలి,వరదయ్యగారి, మండల కేంద్రమైన పుల్లంపేట గ్రామాలలో అరటి తోటలు నేలకూలాయి. ప్రాథమిక సమాచారం మేరకు 250 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నట్లు తెలిసిందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్రబాబు తెలిపారు. అంత ఇష్టం సుమారు ఐదు కోట్ల దాకా పంట నష్టం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.116 మంది రైతులు పంటను నష్టపోయారని తెలిపారు. ఇప్పటికే ఆయా మండలాలలో స్థానిక ఉద్యానవన శాఖ అధికారులు సర్వే చేపట్టారని తెలిపారు. ఇదిలా ఉండగా దెబ్బతిన్న అరటి తోటలను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు జగన్మోహన్ రాజు శనివారం పరిశీలించారు. పంట నష్టం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి వెళ్లి ప్రతి రైతుకు న్యాయం చేస్తామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తాసిల్దార్ పీర్ మున్ని,టీడీపి గ్రామీణ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, పలు రైతులు పాల్గొన్నారు.

# చేనేత హస్తకళల రంగ సలహాదారుగా సుచిత్ర ఎల్ల



చేనేత హస్తకళల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర ఎల్ల

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:**చేనేత హస్తకళల అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ఎండీ సుచిత్ర ఎల్ల నియమితులయ్యారు. ఈ రోజు ఆమె కార్యాలయంలో అధికారులను సంస్థ గురించి సమాచారాన్ని అడిగి తెలుసు కున్నారు. విజయ వాడలోని ఆప్కో కార్యాలయంలో ఆమె నిన్న బాధ్యతలు స్వీకరించారు. ఎంతో ప్రాధాన్యం కలిగిన రంగానికి తనను సలహాదారుగా నియమించినందుకు ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రంగం అభివృద్ధికి తన ఆలోచనలు లక్ష్యాలను వెల్లడించారు. రాష్ట్రంలో చేనేత రంగం అంటే కేవలం దారాఉ వస్త్రాలు మాత్రమే కాదు .దాని వెనుక అద్భుత నైపుణ్యాలు, వారసత్వం ఉన్నాయి అని పేర్కొన్నారు. ప్రతి హ్యాండ్లూమ్ క్లస్టర్ పరిధిని విస్తరించడం ఆధునిక పోకడలకు అనుగుణంగా డిజైన్లు రూపొందించేలా చూడటం ప్రపంచవ్యాప్తంగా ఆ రంగాల్లో వస్తున్న మార్పులపై చేనేత కళాకారులకు అవగాహన కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచడం లక్ష్యం అని పేర్కొన్నారు. అనంతరం ఆమె ఆప్కో ఉద్యోగులతో సమావేశమయ్యారు.

లేపాక్షి షోరూమ్‌కు చేరుకుని హస్త కళాఖండాన్ని పరిశీలించారు. ఆమె వెంట చేనేత , హస్తకళల విభాగం కమిషనర్ రేఖారాణి ఉన్నారు. సుచిత్ర ఎల్ల రెండేళ్లపాటు సలహాదారుగా కొనసాగుతారు. భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు, ఎండీగా ఆమె విజయవంతమైన పారిశ్రామికవేత్తగా నిలిచారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ఉన్న ఆమె, భారత పరిశ్రమల సమాఖ్య దక్షిణ భారత విభాగం చైర్‌పర్సన్‌గా పనిచేశారు.

# శివయ్య సేవలో సమంత - రాహుకేతు దోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 19 ప్రభాతవార్త** ప్రముఖ చలనచిత్ర కథానాయిక,నిర్మాత సమంత కుటుంబసభ్యులతో శనివారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. ఇప్పటి వరకు చలన చిత్రనటిగా ఉన్న సమంత తొలి సినిమా నిర్మాత అయ్యారు. ఆమె నిర్మించిన శుభం సినిమా విజయవంతం కావాలని వాయులింగేశ్వరుని పూజించుకున్నారు. ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయం వద్దకు రాగా ఇక్కడి సిబ్బందిని తాను రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ప్రోటోకాల్ ఎఇఓ సతీష్‌మాలిక్, పిఆర్‌ఓ రవిలు ఆమెకు ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్టు(రూ.5000)లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని సన్నిధిలో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. శనివారం శనీశ్వరునికి నిర్వహిస్తున్న ప్రత్యేకాభిషేకాల్లో సమంత పాల్గొన్నారు.

# రైతులకు 50 వేల కొత్త కనెక్షన్లు

**విజయవాడ ఏప్రిల్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు 50 వేల కొత్త కనెక్షన్లను ప్రభుత్వం ఇవ్వనుంది. వాటిని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని డిస్కంలను ఆదేశించింది. వాటికోసం సుమారు 450 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది. కనెక్షన్ల మంజూరు కోసం అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఇతర మెటరియల్‌ను డిస్కంలు సమకూర్చు కుంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు చేసుకున్న దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కనెక్షన్లను పూర్తి చేయాలనికూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కొక్క రైతుకు 5 హార్స్‌పవర్ మోటారును వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ లెక్కన ఒక 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ముగ్గురు రైతులకు కనెక్షన్ ఇచ్చేందుకు అవకాశం ఉంది. ఒక్కో కనెక్షన్‌ను సగటున 5 స్తంభాలను వినియోగించాలి. వాటిలో మూడు స్తంభాలు వాటికి అవసరమైన మెటీరియల్‌ను డిస్కం ఉచితంగా అందించాలి. అంతకుమించి అవసరమైతే మాత్రం ఖర్చును రైతు భరించాలి. దానికి అవసరమైన కండక్టర్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇన్సులేటర్లు , ఇతర మెటీరియల్, లేబర్ ఖర్చులు కలిపి సుమారు రూ.2.5 లక్షల వరకు అవుతుంది. అంటే ఒక్కొక్క రైతుకు ఇచ్చే కనెక్షన్‌కు ప్రభుత్వం సగటున రూ.85 వేల వరకు ఖర్చు చేయాలి. ఏజెన్సీ ఏరియా, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం దగ్గర ప్రతి రైతుకు ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వాల్సి వస్తుంది. అలాంటి చోట కనెక్షన్‌కు రూ.2.5 లక్షల చొప్పున ఖర్చు అవుతుంది.

# మెగా డిఎస్సీ అభ్యర్థుల వయోపరిమితి పెంపు

**విజయవాడ,ఏప్రిల్19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మెగా డీఎస్సీ అభ్యర్థులకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మంచికబురు తెలిపింది. అభ్యర్థుల వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు అధికారికంగా ఉత్తర్వులు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.42 ఏళ్ల నుంచి 44 సంవత్సరాలకు పెంచుతూ ఉత్తర్వులిచ్చింది. వయోపరిమితి పెంపు ఈ మెగా డీఎస్సీకి మాత్రమే వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో తెలిపింది. కటాఫ్ తేదీని 2024 జులై 1గా నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనుంది. స్థానికులతోనే 80 శాతం ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుంది.

# తిరుమల సమాచారం

# సిఆర్‌ఓ సమగ్ర పునర్వ్యవస్థీకరణ

## -2047 మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా అభివృద్ధి



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కొన్ని దశాబ్ధాల క్రిందట అప్పటి అవసరాలకు, భక్తుల సంఖ్యకు తగ్గట్లు నిర్మించిన గదుల కేటాయింపు కేంద్రీయ విచారణ కార్యాలయం(సిఆర్‌ఓ)భవనాలను సమగ్ర పునర్వ్యవస్థీకరణ చేయనున్నట్లు టిటిడి ఇఓ జె.శ్యామల రావు తెలిపారు. రోజురోజుకూ పెరిగిపోతున్న భక్తుల సంఖ్యతో తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారన్నారు. రద్దీ సమయంలో సామాన్యభక్తులు, ఇతరత్రా సిఫార్సు లేఖలతో వచ్చే భక్తులు అధిక సంఖ్యలో ఉండటంతో సిఆర్‌ఓ భవనాలను 2047 విజన్ అనుగుణంగా మాస్టర్‌ప్లాన్ అమలుచేయనున్నామన్నారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ఆర్కిటెక్ డాక్టర్ జి,కార్తీక్, టిటిడి సిఇ సత్యనారాయణ, టిటిడి పట్టణప్రణాళిక డిజైన్ నిపుణుడు రాముడు, తిరుమల ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇఓ హరీంద్రనాథ్, వివిఎస్‌ఓ ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్రతో కలసి ఆయన అన్నమయ్యభవనంలో కేంద్రీయ విచారణ కార్యాలయం పునర్వ్యవస్థీకరణపై సమీక్షించారు. తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా కేంద్రీయ విచారణ కార్యాలయంలో మెరుగైన వసతులు కల్పించాలని యోచిస్తున్నామన్నారు. సిఆర్‌ఓ వద్ద ఉన్న భక్తులకు వసతి, దర్శన టిక్కెట్లు, ఇతర అవసరమైన సేవలను అందించే ప్రధాన కేంద్రంగా పనిచేస్తోందని, భక్తుల రాకపోకలను సులభతరం చేయడం, ఆధ్యాత్మిక మహత్యాన్ని, పర్యావరణానికి అనుగుణమైన నగర ప్రణాళికా సూత్రాలను సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రత్యేక క్యూలైన్లు ,భక్తులు వేచివుండే ప్రాంతాలు, ప్రస్తుత భవనాల పునరుద్ధరణ వంటి అంశాలపై విశ్లేషాణాత్మకంగా వివరించారు. సిఆర్‌ఓ భవనాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, అలాగే వచ్చే కొన్ని దశాబ్ధాల అవసరాలను దృష్టిలో ఉంచుకోవడం ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని ఇఓ స్పష్టం చేశారు.

# ఎస్వీ సర్వశ్రేయ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లలో ఎస్వీ సర్వశ్రేయట్రస్ట్‌కు దాత విరాళమందించాడు. బెంగుళూరుకు చెందిన బిఎంకె నగేశ్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డితో కలసి 10లక్షలు రూపాయలు డిడిని విరాళంగా టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందించారు.

# వెంకన్న సేవలో సినీనటులు



**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సినీనటులు శుభం చిత్ర బృందంతో కలసి నటిసమంత, డ్రాగన్ చిత్ర బృందంతో కాయాదులోహర్ శనివారం వేకువజామున సుప్రభాతసేవలో స్వామివారిని దర్శించుకున్నారు. అందరికీ మంచి జరగాలని వేడుకున్నామన్నారు. ఆలయ అదికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపలకు వచ్చిన సమంతతో అభిమానులు సెల్ఫీలు దిగేందుకు, చూడటానికి ఉత్సాహం చూపారు.

# తిరుమలను పరిశుభ్రంగా ఉంచుదాం

## - ఘాట్‌రోడ్లపై చెత్త విసరకుండా డస్ట్‌బిన్‌లు

## - స్వచ్ఛతిరుమల పరిశుభ్రంలో టిటిడి అదనపు ఇఓ చౌదరి

**తిరుమల,ఏప్రిల్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం,ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్ర క్షేత్రాలలో తిరుమల ఒకటని, తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పిలుపునిచ్చారు. భక్తులు తిరుమలలో, తిరుపతికి తిరుగుప్రయాణంలో ఘాట్‌రోడ్లలో చెత్త విసరడం, వ్యర్థాలు, ఇతరత్రా వినియోగంలోలేని వస్తువులను విసరడం మానుకోవాలని ఆయన కోరారు. రోడ్లపై చెత్తవిసరకుండా డస్ట్‌బిన్‌లు ఏర్పాటుచేస్తామన్నారు . రాష్ట్రప్రభుత్వం స్వచ్ఛాంధ్ర,స్వచ్ఛ తిరుమల మూడవ శనివారం కార్యక్రమం చేపట్టారు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటి ఘాట్‌రోడ్డు, నడకమార్గాలను టిటిడి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో కలసి అదనపు ఇఓ చౌదరి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భక్తులు తాము ప్రయాణించే వాహనాలనుండి చెత్తను పడేయరాదని విజ్ఞప్తి చేశారు. తిరుమలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నప్పటికీ వాహనదారులు ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, మంచినీటి సీసాలను తీసుకువచ్చి రోడ్లపక్కన పడేస్తున్నారన్నారు. దీంతో కొంతకాలంగా పెద్ద ఎత్తున చెత్తపోగైందన్నారు.

400మంది సిబ్బందితో కలసి పోలీసులు, విజిలెన్స్, తిరుమల స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి ఈ స్వచ్ఛతిరుమలలో పాల్గొన్నారు. తిరుమలను పరిశుభ్రంగా ఉంచడంలో 6వేలమంది సిబ్బంది నిరంతరాయంగా కృషి చేస్తున్నారన్నారు.వారి కృషిని అభినందించారు. స్వచ్ఛతిరుమల కార్యక్రమానికి సహకరించాలని చౌదరి కోరారు. ఈ కార్యక్రమంలో సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఓ రాజేంద్ర, ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్, వివిఎస్‌ఓ సదాలక్ష్మి, పిఆర్‌ఓ నీలిమ ,శ్రీవారిసేవకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కృష్ణాజలాల వివాదంపై జూన్ 23న విచారణ

**విజయవాడ,ఏప్రిల్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజలాల వివాదంపై జూన్ 23న సుప్రీంలో విచారణ జరుగనున్నది. కృష్ణా జలాల పంపకానికి సంబంధించి పలు కేసులను రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసింది. ఆ కేసుల్లో ఈ విచారణ జరుగున్నది. బ్రిజేష్ ట్రిబ్యునల్‌లో ప్రస్తుతం ఏపీ.టీజీ రాష్ట్రాలు తమ వాదనలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం ట్రిబ్యునల్ సభ్యులు తెలంగాణా వాదనలు వింటున్నారు. ఆ తరువాత ఏపీ వాదనలు ట్రిబ్యునల్ వింటుంది.మే మొదటి వారంలో ఈ వాదనలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో 811 టిఎంసిల నీటి కేటాయింపుల అంశంపై బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలని రాష్ట్రం కోరుతోంది. ఈ తీర్పు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు 512 టిఎంపిలు, తెలంగాణాకు 299 టిఎంసిల నీటిని పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన దాఖలు చేసిన కేసుకు సుప్రీంకోర్టు 1230వ నెంబర్‌ను కేటాయించింది. ఆ కేసు జూన్ 23న విచారణకు రానుంది. ఈ కేసులో ఇప్పటికే ముకుల్ రోహిత్గీ, జయదీప్ గుప్తా, ఉమాపతి, ఎపి ఎజి తదితరులు వాదనలు వినిపిస్తున్నారు. మే నెలలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అదనంగా మరో ముగ్గురు న్యాయవాదులను నియమించాల్సి ఉంటుందని జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. త్వరలో నియామకాలు జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాల్సి వచ్చినప్పుడు తాము వాదనలు వినిపిస్తామని చెప్పారు.

దీనిపై ఇప్పటికే 666 నెంబరుతో కేసు నడుస్తోందని పేర్కొన్నారు. ఈ కేసు మే 7, 8, 9 తేదీల్లో విచారణ జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరిపారని, వాటి ప్రకారం నీటిని వాడుకోవాల్సి ఉందని వివరించారు. విభజన సమయంలోనూ 66:34 రేషియోలో కేటాయింపులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే విద్యుత్ ప్రాజెక్టులన్నీ తెలంగాణా పరిధిలో ఉండటంతో 50 : 50 పద్ధతిని ముందుకు తెచ్చారని, దీన్ని రాష్ట్రం అంగీకరించడం లేదని వివరించారు. కొన్ని సందర్భాల్లో విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని విడుదల చేస్తున్నారని, దీనిపైనా తాము ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన అంశం అనేది రాజకీయమైందని, జలాల వివాదం వల్ల జరగలేదనే అంశాన్ని తాము సుప్రీం కోర్టుకూ తెలిపామని అధికారులు స్పష్టం చేశారు. క్యాచ్‌మెంట్ తమకు ఉందని తెలంగాణా చెబుతున్నా, నీటి కేటాయింపుల సమయంలో అన్నిటినీ పరిగణనలోకి తీసుకునే ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు జరిపారనే విషయాన్ని తాము న్యాయస్థానం ముందుంచామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్రిజేష్ ట్రిబ్యునల్ విచారణ జూన్‌తో ముగియనుంది. అదే సమయంలో సుప్రీం కోర్టులోనూ కేసు విచారణకు రానుంది. ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పు ఏదైనా సుప్రీం కోర్టులో కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే న్యాయవాదులను ప్రభుత్వం నియమిస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణా మాత్రం జలాల పున:పంపిణీ అంశాన్ని కూడా ముందుకు తెచ్చింది. దీనిపై రాష్ట్రం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ట్రిబ్యునల్‌కు వాదనలు వినిపిస్తున్నామని, పిటీషన్ కూడా దాఖలు చేశామనీ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పునర్విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు, తక్కువ నీరు ఉన్నప్పుడు ఎలా వినియోగించుకోవాలనే అంశంపై విచారణ జరుగుతోంది.

# స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : పల్నాడుజిల్లా కలెక్టర్

**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర



జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ఈ వేస్ట్ నిర్వహణపై అవగాహన ర్యాలీ, సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్ళు, హాస్పటల్స్, బ్యాంకుల నుండి బయటకు వచ్చే పనికిరాని కంప్యూటర్లు, టీవీలు, బ్యాటరీలు, మొబైల్ ఫోన్లు, వాషింగ్‌మిషన్లు, మైక్రో ఓవెన్లు, ఫ్యాన్లు వంటివి రీ సైక్లింగ్ చేసే వారికి అందించాలన్నారు. ఇళ్లలో ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాలను ఉంచుకోవద్దని సూచించారు. వాటి నుండి వెలువడే రసాయనాలు ఎంతో ప్రమాదమని ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు. తొలుత మున్సిపల్ కార్యాలయం నుండి టౌన్‌హాలు వరకు అవగాహన ర్యాలీని ఆర్డీవో మధులత, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, కమిషనర్ ఎం.జస్వంత్‌రావు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అవగాహన ర్యాలీ అనంతరం మెప్మా పొదుపు సంఘాల మహిళలు ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు.

# ఘనంగా హిందూ ఫార్మసీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు

గుంటూరు విద్య,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : హిందూ ఫార్మసీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,గౌరవాతిథి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మధుకర్ లను కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు సభకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా జూపూడి మాట్లాడుతూ కలామ్,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్,స్వామి వివేకానంద జీవిత చరిత్రలను తెలుసుకొని స్ఫూర్తిని పొందాలన్నారు.విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు,మంచి నడవడికను,జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్యఅతిథి రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు




1999లో బి.ఫార్మసి కోర్సుతో ప్రారంభించి ప్రసు_తం డి.పార మ్మసీ,బి.పార్మసీ,ఎం,ఫార్మసి ,పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు.కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు మాటా_డుతూ ఫార్మసీ కళాశాల అభివృద్ధికి పాటుపడిన కమిటీ సభ్యులు మాధవపెద్ది రాధాకృష్ణమూర్తి,సిహెచ్ సూర్య నారాయణ మూర్తి,గొడవర్తి సత్యనారాయణ సేవలను కొనియాడారు.గౌరవాతిధిగా విచ్చేసిన మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు డాక్టర్ అబ్దుల్ అభినందనలు తెలియజేశారు.నేడు భారతదేశంలో తయారవుతున్న వివిధ జనరిక్ మందులు ,వ్యాక్సిన్లు,మెడికల్ డివైజస్ ప్రపంచంలోని పలు దేశాలకు ఎగుమతి చేస్తున్నామని భవిష్యత్తులో ఇంకా మంచి అవకాశాలు వస్తాయని ఫార్మసీ నిపుణులందరికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.అతిధులను యాజమాన్యం దుశ్శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కళాశాల యాజమాన్య సభ్యులు,అధ్యాపకులు ,విద్యార్థులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఎఎన్‌యులో ఎలక్టోరల్ రిఫార్మ్స్,డెమెక్రాటిక్ అకౌంటబిలిటీ పై 2రోజుల జాతీయ సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 19,ప్రభాతవార్త : వర్సిటీ సమన్వయంతో తక్షశిల ఐఎస్ అకాడమీ కృషిచేస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ లక్ష్యసాధనలో బాగంగానే రెండురోజులు జాతీయ సదస్సు




ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.సదస్సుకు ముఖ్యఅతిదిగా ఆంధ్రప్రదేశ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ విభాగానికి చెందిన ఎస్పీ కె.చక్రవర్తి హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీతోపాటు సివిల్స్ సర్వీస్‌కు సిద్ధం అవ్వాలనుకునే వారికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అందిస్తున్న బిఏ,ఎంఏ,పబ్లిక్ పాలసీ అత్యద్భుతంగా ఉందన్నారు.తన స్వీయ అనుభవాలతో ఏ విధంగా కష్టపడాలో స్ఫూర్తిదాయకమైన రీతిలో ప్రసంగించారు.మరో ప్రత్యేక అతిధి రాష్ట్ర పూర్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐఏఎస్ వి.ఎన్.విష్ణు సదస్సుకు హాజరై విద్యార్థులకు దేశంలోని ఎన్నికల విధానంపై ఉపన్యసించారు.ఈ జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో వర్సిటీ తాత్కాలిక విసి గంగాధరరావు,రిజిస్ట్రార్ సింహాచలం పాల్గొని విద్యార్థినీ విధ్యార్థులు ఈ విభాగం యొక్క సేవలు వినియోగించుకోవాలన్నారు.జాతీయ స్థాయిలో ఇంటర్ మీడియట్ తర్వాత డిగ్రీతోపాటు సివిల్స్ సర్వీస్‌కు సిద్ధం అవ్వాలనుకునే వారికి ఏఎన్‌యులోని తక్షశిల ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అందిస్తున్న బిఏ,ఎంఏ,పబ్లిక్ పాలసీ అత్యద్భుతంగా ఉందన్నారు.ఈ విధంగా తక్షశిల సేవలు ఎంతో బాగున్నాయని కొనియాడారు.ఈ సదస్సుకు ఆచార్య భట్టు నాగరాజు సంచాలకులుగా వ్యవహరించారు.ఈ సదస్సులో విద్యార్థినీ,విద్యార్థులు, అధ్యాపకులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# అలరించిన ఆంధ్ర రాష్ట్ర ప్రగతి జానపద ఆట పాట

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సృజనాత్మక,సంస్కృతి సమితి,భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో శ్రీటివి మరియు కళాంజలి క్రియేషన్స్ కళారత్న, సినీనటులు,డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర నాటకోత్సవాలు ముగింపు శనివారం సాయంత్రం జరిగిన సాంప్రదాయ సభకు ముఖ్యఅతిధిగా బిజెపి



రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం, గౌరవాతిధిగా కళారత్న డాక్టర్ ఓ.వి.రమణ,ప్రత్యేక అతిధిగా ఎన్టీఆర్ కళాపరిషత్ కార్యదర్శి కాట్రగడ్డ రామకృష్ణ,జనవిజ్ఞానవేదిక లక్ష్మణరెడ్డి,రామినేని ఫౌండేషన్స్ ధర్మప్రచారక్ యుఎస్‌ఏ పాల్గొని ప్రసంగించారు.అనంతరం రంగం రాజేష్ నిర్వహణలో రంగం బృందం,విజయవాడ వారిచే జరిగిన ఆంధ్రరాష్ట్రప్రగతి జానపద,ఆట పాట కార్యక్రమం కళాభిమానులను అలరించింది.సినీనటులు కళారత్న డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ కళాకారులను,అతిధులను ఘనంగా సత్కరించారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,అతిధులు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు.

# స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**బాపట్ల,ఏప్రిల్19,ప్రభాతవార్త:** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చర్యలు బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.శనివారం బాపట్ల పట్టణంలోని వివేకానంద కాలనీలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో వాడే చెత్తను 3 రకాలుగా విభజించి తడిచెత్త, పొడిచెత్త ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాలను విభజించి




మున్సిపాలిటీ సిబ్బందికి ఇవ్వాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,ఆర్.డి.ఓ గ్లోరియా, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,తాసిల్దార్ సలీమా మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు వార్త



# గుంటూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాలీ

**-కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**

**గుంటూరుకార్పొరేషన్, ఏప్రిల్19, ప్రభాతవార్త :** ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉపకరణాల వ్యర్థాలను సైంటిఫిక్ పద్ధతిలో ప్రాసెస్ చేయటం ద్వారానే పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సర్క్యులర్ ఎకానమీని సృష్టించవచ్చని రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి కె విజయనంద్ తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రాలో భాగంగా ఈవ్యర్థాల నిర్వహణపై గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి కె విజయానంద్, రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మరెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇంచార్జి మేయరు షేక్ సజీలా, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులతో కలసి పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం అవరణలో రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి కె విజయానంద్, రాష్ట్ర స్వచ్ఛంద్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ తేజ, నగర పాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయరు సజీలా, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు మెక్కలు నాటి, నగరంలో ఈ - వ్యర్థాల సేకరణ చేసే వాహనంను ప్రారంభించి, సిగ్నేచర్ క్యాంపెయిన్ లో సంతకం







చేశారు.ఈ - వ్యర్థాల నిర్వహణ పై ఏపి కాలుష్యనియంత్రణ మండలి, ఆర్‌ఈఎస్‌ఆర్‌ఆర్ సంస్థ, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఫోటో ఎగ్జిబిషన్, జిఎంసి ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కౌంటర్, నారాకోడూరు, మూట్లూరు, సిరిపురం, పేరేచర్ల, జీజీపాలెం, రావెల జిల్లా పరిషత్ హైస్కూల్, డిల్లీ పబ్లిక్ స్కూల్, సుమేధ, వీఐటీ, ఎస్ఆర్ఎం విధ్యార్థులు, ఐటీసీ, రాజధాని ఎయిర్ కండీషనింగ్, రిఫ్రజరేషన్ టెక్నిషియన్ వెల్ఫేర్ అసోసియేషన్, గుంటూరు మొబైల్ టెక్నికల్స్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయనంద్ పరిశీలించారు.ఈ సంధర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దటంలో బాగంగా ప్రతి నెల మూడవ శనివారం అన్ని పట్టణాల్లో, గ్రామాల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని ఒక ప్రత్యేక థీమ్ తో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అన్నిప్రభుత్వ శాఖలతో పాటు ముఖ్యమైన 11 ప్రభుత్వ శాఖలలో స్వచ్ఛత కార్యక్రమాలపై సూచికలను ఇవ్వటం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ప్రతి ఒక్కరూ విరివిగా వినియోగిస్తున్ననేపథ్యంలో ఈవ్యర్థాలు ఉత్పత్తి కూడా ఎక్కువుగా ఉంటుందన్నారు. వీటిని సరైన పద్ధతిలో ప్రాసెస్ చేయకుండా పారవేస్తే భూ కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతారన్నారు. ఈవ్యర్థాల నిర్వహణపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశ్యంతోనే ఈనెల స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఈ - చెక్ అంశంపై కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ వ్యర్థాలపై అవగాహన కోసం ర్యాలీ, ఎక్స్ పో లో చాలా చక్కగా నిర్వహించారని, వ్యర్థాల రీసైక్లింగ్, రీయూజ్, సరైన ప్రాసెస్ చేయకపోతే పర్యావరణంకు కలిగే నష్టాలపై ప్రదర్శనలో చాలా చక్కగా అవగాహన కల్పించారన్నారు. ఈ-వ్యర్థాల సేకరణకు గుంటూరుతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెడ్యూస్, రీ యూజ్, రీ సైక్లింగ్ (ఆర్ఆర్ఆర్) సెంటర్లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ వ్యర్థాలను ఆర్ఆర్ఆర్ సెంటర్ల నిర్వహణ ద్వారా సర్క్యులర్ ఎకనమీని సృష్టించవచ్చని దీని కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక పాలసీని త్వరలో తీసుకురానున్నార న్నారు. రాష్ట్రంలో గత మూడు నెలలుగా జరుగుతున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమంలో 1.90 కోట్ల మంది పాల్గొన్నారని, స్వచ్ఛత కార్యక్రమాలను ఉద్యమంగా యుద్ధప్రాతిపదికన ప్రజలు, అధికారుల, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవ సంస్థల బాగస్వామ్యంతో కొనసాగించటం ద్వారా స్వచ్ఛంద్ర తద్వారా స్వర్ణాంధ్ర సాధ్యం అవుతుందన్నారు.రాష్ట్ర స్వచ్ఛంధ్రా కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని 2047 నాటికి స్వచ్ఛతలో అగ్రగామిగా తీర్చిదిద్దటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలను భాగస్వాములను చేసి ప్రజలకు స్వచ్ఛత కార్యక్రమాలపై నిరంతరం అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రజల జీవన విధానంలో భాగమైన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఉపకరణాల వ్యర్థాలను సరియైన పద్ధతిలో ప్రాసెస్ చేయటం ద్వారానే పర్యావరణం హానిని నివారించటం సాధ్యం అవుతుందన్నారు. భారత దేశం ప్రతి సంవత్సరం 3.8 మిలియన్ టన్నుల ఈ - వ్యర్థాలను ఉత్పత్తి చేస్తూ ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు. దీనిలో15 నుంచి 20 శాతం మాత్రమే ప్రాసెస్ జరుగుతుందని, మిగతా 80 శాతం ప్రాసెస్ చేయకుండా పడవేయటం వలన పర్యావరణానికి హాని కలిగిస్తుందన్నరు. ఈ నెల స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర కార్యక్రమం ద్వారా ఈ - వ్యర్థాల నిర్వహణకు సంబంధించి రెడ్యూస్, రీ యూజ్, రీ సైక్లింగ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కల్పిచంటం జరుగుతుంద న్నారు. చెత్తను సరియైన పద్ధతిలో నిర్వహణ చేయటం ద్వారా సంపదను సృష్టించ వచ్చన్నారు. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేస్తే, మన ప్రభుత్వం వ్యర్థాలకు డబ్బు అందిస్తుందన్నారు. ప్రపంచ దేశాలు వ్యర్థాల ద్వారా ఆరు బిలియన్ ల సర్క్యులర్ ఎకనమీ ని సాధిస్తున్నయని, రానున్న బడ్జెట్ లోను వ్యర్థాల నుంచి వచ్చిన రెవెన్యూను తెలియజేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉపకరణాలు తయారీ చేస్తున్న కంపెనీలు బాధ్యతగా ఈ - వేస్ట్ ను రీసైక్లింగ్ చేసేలా రాష్ట్రంలో ఈపీఆర్ చట్టంను సక్రమంగా అమలు చేయటం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రతి నెల మూడవ శనివారం ఒక అంశంతో జనవరి నుంచి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రజలు , ప్రభుత్వ శాఖలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సేవ సంస్థల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. ఏప్రిల్ నెలలో ఈ - వ్యర్థాల నిర్వహణ పై ప్రజలకు అవగామన కల్పించటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు వినియోగిస్తున్న సెల్ ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణల వ్యర్థాలు సరియైన పద్ధతిలో ప్రాసెస్ చేయకపోతే గాలి, నీరు కలుషితమై మనుషులకు, జంతువులు ప్రాణాంతకంగా మారుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పట్టణంలోను, గ్రామాల్లోను ఈ - వ్యర్థాల సేకరణకు ప్రత్యేకంగా ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రజలు అక్కడ ఈ వ్యర్థాలను ఇస్తే నిర్దేశించిన మేరకు ఏజెన్సీలు నగదు కూడ ఇస్తాయన్నారు. నగర పరిధిలో ప్రతి సచివాలయం లో ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తాము వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు గడువు తీరిన లేక పనిచేయని వాటిని నిర్దేశిత విధానంలో ప్రాసెస్ చేయడం లేదా వ్యర్థాల సేకరణ కేంద్రాలకు అందించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్ కె ఖాజావలి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ నదీమా ఖాన్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజరు జయలక్ష్మీ, డ్వామా పీడీ శంకర్, డీపీఓ సాయికుమార్, మెప్మా పీడీ విజయలక్ష్మీ, ఎస్సీ కార్పరేషన్ ఈడీ దుర్గాబాయి, ఆర్డీవో శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, పి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఉపా సెల్ పిఓ రామారావు, స్థానిక కార్పొరేటర్ పి.సమత, తదితరులు పాల్గొన్నారు.

# దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే

**మాచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మాచర్ల మండల పరిధిలోని జమ్మలమడక గ్రామంలో జరిగిన ఘర్షణలో గాయపడిన గ్రామ తెదేపా నాయకులను ఎమ్మెల్యే జూలకంటి



బ్రహ్మానందరెడిన స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చని పల్లెల్లో ఇంకెంతకాలం రక్తపాతం సృష్టిస్తావు పిన్నెల్లి? అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రశ్నించారు. గ్రామాల్లో గత కొంతకాలంగా వైకాపా మూకలు తెదేపా నాయకులు, కార్యకర్తలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, అది మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గత అయిదు సంవత్సరాలుగా నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించిన అరాచకం, దౌర్జన్యం, దాడులు, అవినీతి కేసుల్లో జీవితాంతం జైల్లో ఉంటారని, ఆయనతోపాటు వైకాపా నాయకులను, కార్యకర్తలను తోడు తీసుకొని వెళ్లేందుకే పల్లెల్లో అలజడులను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. దాడుల వెనుక ఎంతటి వారున్నా చట్టపరంగా శిక్ష ఉంటుందని, బాధిత కుటుంబ సభ్యులకు ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాచర్ల పట్టణ తెదేపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఏపీ నుండి హజ్ యాత్రకు వెళ్లే వారికి సకల సౌకర్యాలు

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్‌భాష**

**గుంటూరుతూర్పు,ఏప్రిల్19,ప్రభాతవార్త :** భాఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పవిత్ర హజ్ యాత్రకు హైదరాబాదు నుండి వెళ్లే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకునే చర్యలపై తెలంగాణ ప్రభుత్వ అధికారులతో శనివారం చర్చించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రహజ్ కమిటీ చైర్మన్ హాజీ హసన్ భాష తెలిపారు. శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి షబ్బీర్ అలీతో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ తోపాటు ఇతర అధికారులతో కలిసి సమావేశమైనట్లు ఆయన చెప్పారు. ˆనివారం ఈ సందర్భంగా హాజీ హసన్



బాషా మాట్లాడుతూ ఈసారి హజ్ యాత్రకు పోయేవారు హైదరాబాద్ నుండి బయలుదేరుతారన్నారు. 1300 మందికి పైగా హజ్ యాత్రికులు వెళ్తున్నారని ఆయన చెప్పారు. భోజన వసతి, మౌలిక వసతులతో పాటు వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తెలంగాణ ప్రభుత్వ అధికారులు, పాలకులతో కలిసి చర్చించినట్లు ఆయన చెప్పారు. సేవలను అందించే సంస్థలను ఎంపిక చేయడం సులభమైన చెకింగ్, బోర్డింగ్ ప్రక్రియలు విమానాల షెడ్యూల్, లగేజీ సమయానికి సమాచారం వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న యాత్రికులకు సహాయం కొరకు ప్రత్యేక ఏర్పాట్లు విమానాశ్రయ అధికారులతో కలిసి వస్తువుల స్క్రీనింగ్, లోడింగ్ డాక్యుమెంట్ ధ్రువీకరణ పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు ఆయన చెప్పారు తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉందని హాజీ హసన్ బాషా తెలిపారు.

# రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది

మంగళగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అరాచక పాలనను నడుపుతుందని దొంతి రెడ్డి వేమారెడ్డి



అన్నారు. శనివారం మంగళగిరి నగర పరిధిలోనే వైసిపి నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణిని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కక్షపూరిత రాజకీయాలే నడుస్తున్నాయని వేమారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జైల్లో మూలాకత్తులో కృష్ణవేణి తాను కలవడంతో కన్నీరు మున్నీరుగా విలపించిందని అన్నారు. ఆమెను అనేక విధాలుగా, మానసికంగా కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలలో ఎవరు శాశ్వతం కాదని ప్రభుత్వాలు మారుతూ ఉంటాయని అది గుర్తుంచుకోవాలని కూటమి ప్రభుత్వానికి కు చురకలు వేశారు. తాను 40 సంవత్సరాలలో రాజకీయ జీవితంలో ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు ఎన్నడూ చూడలేదని అన్నారు. దాచేపల్లి సిఐ స్థాయి అధికారి దుర్భాషలాడుతూ మహిళనీ కించపరచడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న అందరం కలిసికట్టుగా ఉండే వాళ్ళమని ఆయన అన్నారు.కమ్యూనిస్టు భావజాలాలకు కేంద్రమైన మంగళగిరిలో ఇలాంటి కక్షపూరిత రాజకీయాలు ఎన్నడు చూడలేదని, ఇప్పుడు కక్షపూరిత రాజకీయాలకు నిలయంగా మంగళగిరి మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో వైసీపీ నాయకులు జంగా నాగిరెడ్డి, గౌస్, నందిగామ ఆకాష్, గోపిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య విభాగంలో ప్రాంగణ ఎంపికలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** వర్సిటీలోని వాణిజ్య విభాగంలో శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీలుగా ఉన్న ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్,మహీంద్ర ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్,టెక్నో సాఫ్ట్,సుస్వదీప్ ఆగ్రో సంస్థలు విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఈ ఎంపిక పరీక్షలు నిర్వహించినట్లు కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఆచార్య ఆర్. శివరామ్‌ప్రసాద్ తెలిపారు.ఈ ప్రాంగణ ఎంపికల్లో ఎంబిఏ, ఎంకామ్, ఎంబిఏ అంతర్జాతీయ విభాగం విద్యార్థులు 148మంది హాజరయ్యారని తెలిపారు .ఎంపిక ప్రక్రియలో భాగంగా రాత పరీక్ష,మౌఖిక పరీక్ష



జరిగాయని పేర్కొన్నారు.వీరిలో 54మంది విద్యార్థులను చివరి ఇంటర్వ్యూకి ఎంపిక చేసినట్లు శివరామ్‌ప్రసాద్ తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT
★ BLUEDART_Hiring for Delivery Boys & Girls. Income upto 25,000 pm. Eligibility:- #2 Wheeler Licence # Bike / Scooty. Call_ @ 8790655077.
(Ro.No.1979)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# వల్లపుచెరువును అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని వల్లపుచెరువును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం వల్లపుచెరువును మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన




పరిశీలించారు. పట్టణానికి అతి సమీపంలో ఉన్న వల్లపు చెరువు అభివృద్ధి వలన భూగర్భజలాలు పెరగడంతో పాటు మంచినీటి సరఫరా వంటి వాటికి అవకాశాలు పెరుగుతాయన్నారు. వల్లపుచెరువును సుందరీకరణ చేసేందుకు అధికారుల సహకారం అవసరమన్నారు. అదే విధంగా వాకర్స్‌కు సంబంధించి వల్లపుచెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అన్నివర్గాల వారికి వల్లపుచెరువు అభివృద్ధి వలన కలిగే ఉపయోగాలను అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.

**స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ...**

పట్టణంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స ్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వహణపై శ్రద్ధ వహించాలన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను ఇళ్ళల్లో ఉంచవద్దన్నారు. వాటి నుండి విలువడే రసాయనాలు ఎంతో అనారోగ్య సమస్యలకు కారణమవుతాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రాపై ప్రత్యేక దృష్టి సారించండి

**యడ్లపాడు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ అంధ్రాపై ప్రత్యేక దృష్టి సారించి తమ పరిశరాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అంతేకాకుండా పనికి రావని పక్కన పడేసిన పాత ఎల ట్రికల్, ఎలట్రానికల్స్ వస్తువులను తీసివేయాలని, వ్యర్థాలను రీసైక్లింగ్ పై ప్రత్యేక అవగాహన కలుగజేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలోని పాఠశాల



విద్యార్థులతో కలసి అయన గ్రామంలో ర్యాలీనిర్వహించారు. ప్రజలకు పలు విషయాలపై అవగాహన కలుగజేసారు. కార్యక్రమంలో ఎంపీడివో హేమలతాదేవి, ఇవోపిఅర్‌డి షేక్ జాకీర్‌హుసేన్, స్దానిక పంచాయితీ అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ బిఅర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థుల తమ పాఠశాల నుండి సుమారు రెండు కిలోమీట్ల మేర ఉన్న బోయపాలెం గ్రామం వరకు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ అంధ్రా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు బ్యానర్లు, ప్లకార్డులు మరియు స్లోగన్‌ల ద్వారా ప్రజలలో స్వచ్ఛతా, పరిశుభ్రత, నీటిని నిలువ చేయడము, ఎలట్రానిక్ వ్యర్థాల రిసైక్లింగ్, వ్యర్థాల సేకరణ వాటిని రీసైక్లింగ్ సెంటర్లకు పంపే విధానంపై అవగాహన కలుగ జేసారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి ప్రభాకర్, అద్యాపకులు పి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలువురికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**యడ్లపాడు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దింతెనపాడు, తిమ్మాపురం గ్రామాలలో శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం పర్యటించారు. ఇందులో భాగంగా తిమ్మాపురం గ్రామానికి చెందిన పాములపాటి సాంబయ్య మరణించడంతో వారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి తన సంతాపాన్ని సాను భూతిని తెలిపారు.



అదేవిదంగా దింతెనపాడు గ్రామానికి చెందిన అత్తోట సాంబశివరావు పెదకర్మ కార్యక్రమంలో పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి ఇదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మేడూరి శివన్నారాయణ అనారోగ్యం దృష్ట్యా మరణించిన విషయం తెల్సుకొని శివన్నారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అయనతోపాటు నియోజకవర్గ, మండల, గ్రామస్దాయి నాయకులు పాల్గొన్నారు.

## పరమపవిత్ర దినం ఈస్టర్ - ఏసుకృప, ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్19,ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు పునరుత్థానుడైన పరమపవిత్ర దినం ఈస్టర్, గుడ్‌ఫ్రైడే తరువాత వచ్చే ఆదివారం ఈస్టర్ పండుగ రావడం క్రైస్తవ సమాజానికి మిక్కిల సంతోషకరమైన విషయమని,చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈస్టర్‌ను జరుపుకుంటున్న క్రైస్తవ సమాజానికి మాజీమంత్రి ప్రత్తిపాటి శనివారం ఈస్టర్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ శుభదినాన ఆ కరుణామయుని కృప, ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు. ఈస్టర్ అంటే జీవితానికి పునర్జన్మ, మరణానంతరం మరలా భూమిపైకి వచ్చిన ఏసు తనను విశ్వసించే వారిపట్ల అపారమైన శాంతి, కరుణ,ప్రేమ, విశ్వాసం చూపి వారిని అనుగ్రహిస్తారని అన్నారు ఈస్టర్‌ను పురస్కరించుకొని కూటమి ప్రభుత్వం పాస్టర్లకు గౌరవవేతనం విడుదల చేయడం శుభపరిణామని అన్నారు. ప్రజలంతా ప్రతి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నాదే ప్రభుత్వ ఆకాంక్ష అని అన్నారు. సర్వమతాలు, భిన్నవర్గాలు ఐకమత్యంగా కలిసిఉంటేనే సమాజం, తద్వారా రాష్ట్రం, దేశం వృద్ధి చెందుతాయనే నిజాన్ని ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి తెలిపారు.

## మహిమాన్వితమైన దినం ఈస్టర్

**గుంటూరు విద్య,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** క్రైస్తవులకు అత్యంత మహిమాని ్వతమైన దినం ఈస్టర్ అని,సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన రోజు ఈస్టర్‌అని స్వరా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ వెల్లడించారు.ప్రాణత్యాగం చేసిన క్రీస్తు మూడవ రోజే సజీవుడై తిరిగి వచ్చిన పవిత్రదినం ఈస్టర్ అన్నారు.క్రైస్తవ సోదరుల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఈ ఈస్టర్ నూతన విశ్వాసం,ఆశ,ప్రేమను తీసుకురావాలని, దేవుని దయతో అందరి హృదయాల్లో శాంతి ఆనందాలు నిండాలని కోరుకుంటూ ఏసుబాబు మాదిగ ఈస్టర్ శుభాకాంక్షలు అందజేశారు.

## టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు ముందస్తు జన్మదిన వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** వర్సిటీ వద్ద టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపాటి అమృత్ పాలొ ్గనడం జరిగింది. ఈ సందర్భంగా అమృత్ మాట్లాడుతూ చంద్ర



బాబు నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని విద్యార్థులకు ఉపాధి కల్పించేందుకు బాబు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు.బాబుకి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో విశ్వవిద్యాలయ టిఎన్ఎస్ఎఫ్ టిఎన్టీయుసి సమన్వయకర్త డాక్టర్ వెంకటరమణ, రాధాకృష్ణ,విశ్వవిద్యాలయం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బత్తుల హేమంత్ కుమార్,వికాస ప్రధానకార్యదర్శి జవ్వాది శ్రీను,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హరీష్,శిరీష్,యశ్వంత్,అనిల్,అఖిల్,స్వామి,భాను ప్రకాష్,కిరణ్,మహేష్ ,పిజే రాజు, సుజిత్,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్-2025 ఫలితాల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** జెఈఈ మెయిన్-2025 ఫలితాల్లో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అతు ్యత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థచైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు.శనివారం చంద్రమౌళీనగర్‌లో భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్‌లో జరిగిన జేఈఈ మెయిన్ పరీక్షల్లో జి.సాయిమనోజ్ఞ ఆంధ్రప్రదేశ్ నుంచి 100పర్సంటైల్ సాధించిన ఏకైక విద్యార్థిగా చరిత్ర సృష్టించిందన్నారు.ఫిమేల్ కేటగిరిలో ఆలిండియా



టాపర్‌గా నిలిచి ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 18వ ర్యాంకును సాధించిందన్నారు.అదేవిధంగా కె.సాయి షణ్ముఖ రెడ్డి ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 52వ ర్యాంకు,ఈడబూ ్యఎస్ విభాగంలో ఆలిండియా 2వ ర్యాంకు కైవశం చేసుకున్నారని తెలిపారు.వివిధ కేటగిరిల్లో కె.సాయి షణ్ముఖ రెడ్డి ఆలిండియా 2వ ర్యాంకు,డి.సుభష్ 18వ ర్యాంకు,కె.పార్థసారధి 20, డి.జశ్వంత్ బాలాజి 22,సిహెచ్ దివ్యశ్రీ 31, ఎన్ ఆకాష్ 32,షేక్ అబ్దుల్ రహీమ్ 40, ఎస్.వెంకటసాయి చక్రి 48, కె.ఎస్.సాయిరెడ్డి 52, జి.రాధాశ్యామ్ 52, టి.విక్రమ్ లెవి 57, సిహెచ్ మణికంఠ 64,కె.సాహితీ లు ఆలిండియా 71వ ర్యాంకు, 100లోపు 16అత్యుత్తమ ర్యాంకులతో పాటు ఆలిండియా 200లోపు 28 ర్యాంకులు,500లోపు 60ర్యాంకులు,1000లోపు 82ర్యాంకులు కైవశం చేసుకొని 73.24శాతం సక్సెస్ రేట్‌తో తమ సత్తా చాటారన్నారు.ఇదే స్ఫూర్తితో ఈ సంవత ్సరం మే నెలలో జరగబోయే జేఈఈ అడ్వాన్స్‌లో కూడా తమ విద్యార్థులు ఘన విజయాలు సాధిస్తారనే ధీమా వ్యక్తం చేశారు.ఈ ఘన విజయాలకు స్కూల్‌స్థాయి నుండి మేమందించే భాష్యం ఐఐటి ఫౌండేషన్ కరికూ ్యలమే కారణమన్నారు.ఈ విజయానికి తోడ్పడిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అధ్యాపకులకు చైర్మన్ రామకృష్ణ,భాష్యం విద్యాసంస్థల వైస్‌చైర్మన్ హనుమంతరావు,మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్‌రామ్‌లు అభినందనలు తెలిపారు.

## నరసరావుపేట డిపో నుండి అమరాతికి నేరుగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలి

**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నరసరావుపేట డిపో నుండి అమరాతికి నేరుగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలని పట్టణ వినియోగదారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుంచాల స్వామి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆర్టీసీ ఉన్నతాధికారులకు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కుంచాల స్వామి మాట్లాడుతూ నిత్యం



సెక్రటరీయేట్‌కు జిల్లా నుండి ఎంతో మంది ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. నరసరావుపేట నుండి గుంటూరు, గుంటూరు నుండి మరో రెండు బస్సులు మారి అమరావతికి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అదే విధంగా సచివాలయంలో పని చేసే ఉద్యోగులు నరసరావుపేట నుండి వెళ్తుంటారని తెలిపారు. ఉదయం ఒక సర్వీస్, సాయంత్రం మరో సర్వీస్ నేరుగా ఏర్పాటు చేయాలన్నారు. దీని వలన పల్నాడు, రాయలసీమ ప్రాంతాల నుండి సచివాలయానికి పనులపై వెళ్లేవారికి సులభమవుతుందన్నారు. అదే విధంగా ఆర్టీసీ సిటీ సర్వీసులను ఏర్పాటు చేయాలని కుంచాల స్వామి కోరారు.

## వైద్యశాలలో అగ్నిమాపక వారోత్సవాలు

**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** అగ్నిమాపకశాఖ వారోత్సవాలను శనివారం పట్టణంలోని పలు వైద్యశాలల్లో నిర్వహించారు. ఫైర్ ఆఫీసర్ ఎం.వి.సుబ్బారావు అగ్ని ప్రమాదాలపై



అవగాహన కల్పించారు. వైద్యశాలల్లో ఏ విధంగా ప్రమాదాలు జరుగుతాయో తెలియజేశారు. అదే విధంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. విద్యుత్ పరికరాలకు సంబంధించి హాస్పటల్స్‌లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదే విధంగా మండే స్వభావం గల వస్తువులను హాస్పటల్స్‌లో రోగులకు దగ్గరగా ఉంచవద్దన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ఎటువంటి జాగ్రత్తలను పాటించాలో తెలియజేశారు. ప్రాణనష్టం, ఆస్థి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రదీప్, కె.అశోక్, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఏఎంరెడ్డి కళాశాల విద్యార్థులు

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. మొక్కలు నాటి వాటి ప్రాధాన్యతను వారు వివరించారు. సమాజానికి మొక్కలు నాటడం ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వచ్ఛమైన గాలి ప్రతి ఒక్కరి హక్కు అని కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భార్గవ్ భూషణ్ రావు, అశోక్‌కుమార్‌రెడ్డి, లక్ష్మిసురేఖ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి,పారిశుధ్ధ్య సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించను

## -అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఏప్రిల్19,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ పాలనలో తాను శాసనసభ్యుడుగా ఉండగా నియోజకవర్గంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలతో ప్రజలు బాధపడటం ఏంటని, సమస్యలను ఒక్కరోజులో పరిష్కరించి మీరే దగ్గరుండి వారి స్పందన నాకు తెలిసేలా చేయాలని శాసనసభ్యుడు ప్రత్తిపాటి అధికారులు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో బాగంగా పట్టణంలో మున్సిపాటిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శుభ్రత, స్వచ్ఛత ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై ప్రజల సమక్షంలోనే యంత్రాంగాన్ని ప్రశ్నించారు. తాగునీరు, పారిశుధ్య సమస్యలను కూడా పరిష్కరించకపోతే ఎలాగని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఏం జరుగుతుందో తెలుసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను ప్రత్తిపాటి ఆదేశించారు. తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలను పరిష్కరించి, ప్రజలకు సకాలంలో స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాల్సిన భాధ్యత సంబందిత అధికారులదేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మరోసారి ప్రజలనుంచి పిర్యాదుల వస్తే సహించేదిలేదని, ఇదే అందరికి చివరి హెచ్చరిక అని స్పష్టం చేశారు. తాగునీటి పైపులైన్ల ఏర్పాటు, మరమ్మత్తు పనులు చేస్తున్న కాంట్రాక్టర్,



సిబ్బందితో నేరుగా మాట్లాడి, వారి పనితీరు మెరుగయ్యేలా చూడాలని కమీషనర్‌కు ప్రత్తిపాటి సూచించారు. కాంట్రాక్ట్ సంస్ద పనిచేయడంలేదనో, మరో కారణం చెప్పటానికి వీలులేదని, ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ప్రజలను ఇబ్బంది పెడుతుంటే చూస్తూ ఊరుకోబోమని ప్రత్తిపాటి తేల్చి చెప్పారు. తాగునీటి పైపులైన్ల కాంట్రాక్ట్ తీసుకున్న సంస్థ, వారి సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా పనిచేస్తామంటే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని సరిచేయడానికి ముఖ్యమంత్రి తన వయస్సుకు మించి పడుతున్న కష్టాన్ని తేలికగా తీసుకుంటే సహించేదిలేదని ప్రత్తిపాటి మున్సిపల్ అధికారులను, కాంట్రాక్ట్ సిబ్బందిని తీవ్రస్వరంతో హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి, ముఖ్యంగా భూమికి జరిగే హని గురించి యువత తెలుసుకోవాలని, ఇ-వ్యర్థాలతో జీవ జలానికి ఊహించలేనంత నష్టం జరుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుంచి స్వచ్ఛతా ర్యాలి ఎన్ఆర్‌టి కూడలివరకు ఆ తదుపరి పట్టణంలో నిర్వహించారు. పారిశుధ్య విషయంలో ప్రజలు కూడా భాద్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వం తీసుకునే చర్యలు, పెట్టే ఖర్చుకు తగ్గ ఫలితం రావాలంటే ప్రజల బాగస్వామ్యం తప్పనిసరని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు దగ్గరుండి పారిశుధ్య చర్యలను పర్యవేక్షిస్తూ తమ ఇళ్లలో ఉండే వ్యర్థాలను వర్గీకరించి పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. గత ప్రభుత్వం, జగన్మోహన్‌రెడ్డి ప్రజలపై చెత్త పన్ను వేసి, లక్షల టన్నుల చెత్తను వారికి అప్పగించి వెళ్లిపోయారని, వారి పాలన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిదని ప్రత్తిపాటి అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో ప్రజల చేత స్వచ్ఛత-శుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు, డీఈ షేక్ అబ్దుల్ రహీం, మున్సిపల్ పారిశుధ్య అధికారులు, సిబ్బంది, బిజెపి నాయకులు జయరామిరెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, మురకొండ మల్లిబాబు, యం రవి, కందుల రమణ, షేక్ అజారుద్దిన్, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బొప్పూడి బాజీబాబా ఉత్సవంలో పాల్గొన్న మర్రి

**చిలకలూరిపేటరూరల్,ఏప్రిల్19,ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో జరుగుతున్న బాజీబాబా దర్గా ఉత్సవంలో శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ శుక్రవారం రాత్రి



పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయనకు దర్గా కమిటి సభ్యులు సాదరంగా ఆహ్వానం పలికి సత్కరించారు. గంధ మహోత్సవంలో రాజశేఖర్ పాల్గొని ప్రత్యేక ప్రార్దనలు జరిపారు. ఈ కార్యక్రమంలో బొప్పూడి గ్రామ సర్పంచ్ అప్పాపురం రమేష్, అప్పాపురం అమీర్‌జాని, రబ్బాని, అప్పాపురం వలి, గుంటు సుబ్బారావు, దర్గా కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో దార్ల బుజ్జిబాబు దంపతులకు ఘనసన్మానం

**చిలకలూరిపేటటౌన్,ఏప్రిల్19,ప్రభాతవార్త:** జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ తెలుగుభాష విశిష్ట పురస్కార గ్రహీత డాక్టర్ దార్ల బుజ్జిబాబుకు పట్టణంలోని వాసవీజ్ఞాన మందిరంలో శనివారం రాత్రి ఘనసత్కారం



జరిగింది. ఇటీవల మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతులమీదుగా బాలసాహిత్యభూషణ్ బిరుదు ప్రధానం చేయడం జరిగింది. ఆ అవార్డును ఆయన చేతులమీదుగా బుజ్జిబాబు అందుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు ఎవి శివయ్య, పట్టణ ప్రముఖులు గోరంట్ల నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు యం రాధాకృష్ణ, బిజెపి నాయకులు డి పుల్లయ్య, పెన్షనర్ సంఘం నాయకులు లంకా ఆదినారాయణరెడ్డి, వైయంసిఏ అధ్యక్షులు చుక్కా విన్సెంట్‌పాల్, లోక్‌సత్తా నాయకుల మాదాసు భానుప్రసాద్, గార్డ్స్ సంస్ద ఉపాధ్యక్షులు గేరా యాకోబు, కార్యదిర్శ బుల్లిబాబు, శీనునాయక్, యడ్ల సురేష్, బత్తుల విక్రం, ప్రముఖ న్యాయవాది దాసరి చిట్టిబాబులు పాల్గొని బుజ్జిబాబు దంపతులను సత్కరించారు.

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు ఆహ్వానం అందుకున్న బుర్రి కుమార్ రాజు

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ క్రతువులో భాగంగా తెలుగు భాషా,తెలుగు సాహిత్యం, తెలుగు కళలు,తెలుగు సాంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది కార్యక్రమాలు నిర్వహిస్తూ ఐఎస్‌ఓ గుర్తింపు పొందిన మొట్టమొదటి సాహిత్య సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ సిఈవో కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో మే 10,11 తేదీల్లో ఏలూరు జిల్లా ఏలూరు పట్టణం మహాలక్ష్మీ గోపాలస్వామి కళ్యాణ మండపం, సెంట్రల్ ఏసి



నందు రెండు రోజుల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలు శ్రీశ్రీ కళావేదిక సాహితీ పట్టాభిషేక మహోత్స వాలు కార్యక్రమానికి శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం,శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి.పార్థసారధి లు ఈ బృహత్తరమైన కార్యక్రమంలో భాగ స్వాములై విజయవంతం చేయాలని కోరారని,ఇటువంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## నేడు చిలకలూరిపేటలో జరగనున్న శాంతి ర్యాలీని జయప్రదం చేయండి : కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

చిలకలూరిపేట,ఏప్రిల్19,ప్రభాతవార్త: బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టి భారతదేశంలో లౌకికవాదాన్ని దెబ్బకొట్టాలని, మతాల మధ్య చిచ్చుపెట్టాలని చేస్తున్న ప్రయత్నాలను శాంతియుతంగా తిప్పి కొట్టేందుకు, భారతీయులందరూ ఐక్యంగా ముందుకు సాగేందుకుగాను అంజుమన్-ఎ-ఇస్లామియా కమిటి ఆదివారం చేపట్టిన శాంతి ప్రదర్శనలో నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లౌకిక వాదులు, భారతరాజ్యాంగాన్ని గౌరవించేవారు, దేశప్రజల ఐక్యతను కోరుకునేవారు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ శనివారం విజ్ఞప్తి చేశారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలకు ఫర్నీచర్, పుస్తకాలు పంపిణీ చేసిన సభ్యులు

చిలకలూరిపేట,ఏప్రిల్19,ప్రభాతవార్త: చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పండరీపురం కృష్ణనగర్‌లో ఉన్న



సిహెచ్‌విఆర్ మున్సిపల్ పాఠశాలకు హ్యాపీ స్కూల్ కార్యక్రమంలో బాగంగా ఫర్నీచర్,విద్యాసామగ్రి, పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని మాట్లాడుతూ విద్యతోనే బంగారు భవిష్యత్ సాధ్యమవుతుందని, విద్యార్ధి దశనుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పట్టుదలతో కృషి చేయాలని విద్యార్ధులను కోరారు. క్లబ్ మాజీ అధ్యక్షురాలు దండా రమాదేవి, టి లలితల ఆర్ధిక సహకారంతో రూ8వేలు విలువచేసే సామగ్రిని పాఠశాలకు అందచేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నె జయలక్ష్మీ, సభ్యులు దయామయి, బచ్చు సీతారత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరామారావు, ఉపాధ్యాయులు చిట్టిబాబు, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సుమేధలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

**గుంటూరు విద్య,ఏప్రిల్ 19,ప్రభాతవార్త :** స్థానిక ఎన్ీ ్జజీవో కాలనీ సుమేధ హైస్కూల్లో స్వచ్ఛాంధ్ర స్వరా ్ణంధ్ర కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో భాగంగా మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి " స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర - 2047" గురించి అవగాహన కలిపిస్తూ ప్రతినెలా మూడోశనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తారని,ఈ వ్యర్థాల



సేకరణను మెరుగుపరచడం మరియు గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రమైన జీవన పరిస్థితులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందని అలాగే వ్యర్థాల సేకరణ సురక్షితంగా రీ సైకిల్ చేయడమే దీని లక్ష్యమని,చెత్త నుంచి సంపద సృష్టితోనే సర్క్యులర్ ఏకానమీ సాధ్యమవుతుందని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా స్కూల్లో గ్రీన్ కలర్ డే యాక్టివిటీ ని నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు,ప్రిన్సిపాల్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్ఇసిలో అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివార ం ఈవెస్ ట పై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌లు పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. రాష్ట్ర పొల్యూషన్ బోర్డు అధికారి వై.అనీల్‌కుమార్ ఈ వేస్ట్ ఎన్ని విధాలుగా వస్తుంది, దాని వలన కలిగే నష్టాలు, డిస్పోజ్ చేసే విధానాలను వివరించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి ఈ వేస్ట్ నిర్వహణపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఎన్‌సిసి అధికారి రాజేష్‌బాబు, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కెజిబివి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** విద్యార్థులు పరీక్షలకు, మార్కులకు



ప్రాధాన్యత ఇవ్వవద్దని సిఎంహెచ్ కౌన్సిలర్ అనీల్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నరసరావుపేటలో, చిలకలూరిపేట, సంతగుడిపాడు, నకరికల్లు, నాదెండ్ల ప్రాంతాలకు చెందిన కెజిబివి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు, మార్కులపై అవగాహన సదస్సును నిర్వహిం చారు. జిసిడిఓ రేవతి కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడారు. ఒక పరీక్ష జీవితాన్ని నిర్ణయిం చదన్నారు. ఓటమి తర్వాత తిరిగి బలంగా పుంజుకొని విజయాన్ని సాధించవచ్చున్నారు. నిజమైన శక్తి అంటే మానసిక ధైర్యం అన్నారు. విద్యార్థినులకు ఈ సందర్భంగా స్ఫూర్తిదాయకమైన కథలు, రోల్ మోడల్‌గా నిలిచిన ప్రముఖుల జీవితాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.ప్రమీలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో స్వచ్ఛాంధ్ర

**నరసరావుపేట క్రైం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సి.ఐ. విజయ్‌చరణ్ ఈ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతంగా అధికారులు, సిబ్బంది సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అందరూ తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలు ఆహ్లాదకరంగా ఉండేందుకు అందరి సహకారం అవసరమన్నారు. నెలలో మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని సి.ఐ. విజయ్‌చరణ్ తెలియజేశారు.

# దాతల సహకారంతో 300 మందికి అన్నదానం



**కారంపూడి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** కారంపూడిలోని ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం వద్ద దాతల సహకారంతో వాసవీ సేవ అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో 300 మందికి అన్న ప్రసాద పంపిణీ చేశారు. దాతలు పాగాల బాలసోమయ్య, శశిదేవి, గొల్లపల్లి అనంతశివ, అలివేలు మంగమ్మ, కొల్లి హనుమంతరావు, అరుణ, బండ్ల శేషయ్య శ్రీదేవి, రేళ్ల శ్రీనివాసరావు, వెంకటనరసమ్మ, ఉన్నం చిన్నపూర్ణయ్య, అన్నపూర్ణమ్మ, నరేంద్రభూపతి, శివాజీల సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, ఉన్నం రామయ్య, లింగాల శ్రీనివాసరావు, మహిళా కమిటీ సభ్యులు మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా మహేశ్వరి, దేవరకొండ శైలజ, చింతా సుశీల, ఊటుకూరి వాణి, చిన్ని అనంతలక్ష్మి, సూరే గీత, పల్లా పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో విద్యార్థుల ర్యాలీ

కారంపూడి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా కారంపూడి బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనంతశివ, ఉపాధ్యాయులు జేవీడీ నాయక్, గోవింద నాయక్, పీఈటీ స్వర్ణరాజు, రఘుబాబు, భానుప్రకాష్, హైమావతి, బాలాజీ, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దారును సత్కరించిన తెదేపా నేతలు

**రెంటచింతల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మండల తహశీల్దారు కార్యాలయంలో కొత్తగా నియమితులైన బాధ్యతలు చేపట్టిన తహశీల్దారు మేరీ



కనకంను శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలందించి శాలువా కప్పి సత్కరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాకాంక్షలకు అనుగుణంగా కార్యాలయ సిబ్బంది సేవలు అందించేలా ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెదేపా నేతలు తహశీల్దారుకు ఈ సందర్భంగా విన్నవించారు. ప్రజలకు సంక్షేమం, విద్య, వైద్యంతోపాటు రైతన్నలకు మెరుగైన సేవలందించడంలో సిబ్బందికి తగు సూచనలు చేసి రాజకీయ నేతలు, అధికారులు సత్సంబంధాలతో ముందుకు సాగాలని అభిలషిస్తున్నట్లు తహశీల్దారుకు తెదేపా నేతలు తెలిపారు. చట్టపరమైన చర్యలతో ప్రజలకు సులువుగా పనులు చేసేవిధంగా చర్యలు చేపట్టి ఎల్లప్పుడు అందుబాటులో ఉండి త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి సహకరిస్తానని వారికి తహశీల్దారు హామీనిచ్చారు. కార్యక్రమంలో గొంటు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, ఇన్నారెడ్డి, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర నిర్మాణానికి అందరూ కృషి చేయాలి

**రెంటచింతల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమానికి సీఎం చంద్రబాబు



శ్రీకారం చుట్టిన క్రమంలో అందరూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నిర్మాణానికి కృషి చేయాలని మండల తెలుగుదేశం నాయకులు గొంటు సుమంత్‌రెడ్డి అన్నారు. శనివారం రెంటచింతలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగించి రహదారులను శుభ్రపరిచారు. ర్యాలీని ఉద్దేశించి సుమంత్‌రెడ్డి మాట్లాడుతూ అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం చేపడుతున్న పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించే స్వచ్ఛత కోసం అందరూ అంకితభావంతో పనిచేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కోసం ఇచ్చిన పిలుపును అందరూ పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజినీదేవి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆపన్నహస్తం సీఎం సహాయనిధి

**వెల్దుర్తి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేద ప్రజల పాలిట ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల 72 వేలు విలువ చేసే నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లో ప్రజారంజక పాలనను అందిస్తుందని తెలిపారు. బడుగుల, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ, వారికి ఆర్థిక చేయూతను అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో నేడు అన్నదానం

**కొల్లూరు, ఏఫ్రియల్ 19 (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 20వ తేది ఆదివారం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణా, పశ్చిమ డెల్టా కమిటీ మాజీ ఛైర్మన్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో రేపు ఉదయం 10గంటలకు బస్టాండ్ సెంటర్ నందు కేక్ కట్ చేయడం, తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని మైనేని మురళీకృష్ణ శనివారం తెలియజేశారు.



# ముగిసిన జూట్ ఉత్పత్తుల తయారీ శిక్షణా తరగతులు

**రాజుపాలెం, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు గ్రామం నందు ఆచార్య నాగార్జున యూనివర్శిటీ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ద్వారా నెల రోజుల ఉచిత జూట్ ఉత్పత్తుల తయారీ శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.బబిత పాల్గొని మాట్లాడుతూ నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందించడంతో పాటుగా అనేక సామాజిక సేవ శిక్షణ కార్యక్రమాలు సిఎస్ఆర్ ద్వారా నిర్వహిస్తుందన్నారు. ఉచిత శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ యొక్క శిక్షణను వదిలేయకుండా మహిళలు స్వయం ఉపాధికి ఉపయోగించుకోవాలని కోరారు. ఈ నెల రోజుల శిక్షణా తరగతులలో 15 రకాల ఉత్పత్తులను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మందూరు వెంకటరమణ, శిక్షకురాలు పి.దుర్గా, పిఎస్ఆర్ విద్యాసంస్థల కొండమోడు డైరెక్టర్స్ కోనేటి నరసింహా రావు, బాడిశ మస్తాన్‌రావు పాల్గొన్నారు.



# అక్షయ తృతీయకు కీర్తిలాల్స్‌లో ప్రత్యేక ఆఫర్లు

**విజయవాడ, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. కొత్త ఆరంభాలకు బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయకముగా ఈ పండుగ సీజన్లో కీర్తిలాల్ స్టోర్స్‌లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందన్నారు.

# డ్రైవర్లకు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే



**నరసరావుపేట, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు పరిష్కార మార్గంగా డ్రైవర్లకు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం రోడ్డు సేఫ్టీ ఎన్జీవో అధ్యక్షులు ఆర్.కె. దుర్గపద్మజా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని కుటుంబాలలో నింపుతాయన్నారు. ఎన్జీవో సంస్థలను భాగస్వామ్యులను చేసి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఫోర్ వీలర్స్, నడపడంలో సరైన శిక్షణ అవసరం అన్నారు. డ్రైవింగ్‌లో మెళకువలను నేర్పే సంస్థలకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందన్నారు. డ్రైవింగ్ అనేది స్వయం ఉపాధి మార్గంగా కూడా ఉంటుందన్నారు. సరైన డ్రైవింగ్ సంస్థలు లేకపోవడం వలన నిపుణులైన డ్రైవర్లు ఉండటం లేదన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో ఉచితంగా డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, నిర్వాహకులు ఆర్.కె.దుర్గపద్మజా సూచించారు.

## మే 1 నుండి వేసవి కళా పరిచయ శిక్షణా శిబిరం

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** స్థానిక సంపత్‌నగర్‌లోని శ్రీరామ నామక్షేత్రంలో శ్రీ సద్గురు కళా నిలయం ఆధ్వర్యంలో మే 1నుంచి 31వ తేది వరకు వేసవి కళా పరిచయ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బసవరాజు జయశంకర్ తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో కూచిపూడి నృత్యం, సంగీతం (గాత్రం) భగవద్గీత, చిత్రలేఖనం విషయాలను నేర్పబడును. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనదలచిన వారు ఏప్రిల్ 20వ తేది నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇ

# రామాపురం సముద్రతీరం రాబోయే రోజుల్లో గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది

**బాపట్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త:** రామాపురం బీచ్ రాబోయే రోజుల్లో గొప్ప పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ మరియు బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు. శనివారం వేటపాలెం మండలం రామపురం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రామాపురం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలలో జిల్లా ప్రత్యేక



అధికారి కృతిక శుక్ల, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, చీరాల శాసన సభ్యులు ఎం.ఎం కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల మాట్లాడుతూ చీరాల ప్రాంతంలోని బీచ్‌లు రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల కు ధీటుగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. పర్యాటకుల సౌకర్యం కోసం రహదారులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. పర్యాటకులు సముద్ర స్నానాలు వెళ్ళినప్పుడు ప్రమాదాలు జరగకుండా రిసార్ట్స్ యజమానులు వారికి అవసరమైన సూచనలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఇంటిలోని చెత్తను మూడు రకాలుగా విభజించి వాటిని డిస్పోజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేయడానికి చర్యలు తీసు కుందన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ఇంట్లో వాడే చెత్తను 3 రకాలుగా విభజించి తడిచెత్త, పొడిచెత్త ప్రమాదకరమైన వ్యర్థ పదార్థాలను విభజించి గ్రామ పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు. పర్యాటకు లు సముద్రంలో లోతుకు వెళ్లకుండా ఫ్లాగ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. బాపట్ల సూర్యలంక బీచ్ అభివృద్ధి కోసం ప్రభుత్వం 98 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. రామాపురం బీచ్ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని ఆయన సందర్భంగా చెప్పారు. రామాపురం బీచ్ లో పర్యాటకులకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు, మరుగు దొడ్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు. చీరాల నియోజకవర్గంలో బీచ్ లను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను అధికారులు స్వయం సహాయక సంఘాల సభ్యులు, పారిశుద్ధ కార్మికులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మీ, ఉద్యానవన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జన్నేమ్మ, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగిరెడ్డి , చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ పరీక్షలో విజ్ఞాన్ విజయపరంపర

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ఐఐటీ-జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారతస్థాయిలో విజ్ఞాన్ విద్యార్థులు విజయపరంపర మోగించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుడిమెళ్ళ శ్రీకూర్మనాథ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా చేబ్రోలు మండలం, వడ్లమూడి



విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మా వద్ద ఐఐటీ-జేఈఈ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 50శాతం మంది విద్యార్థులు 90శాతం పర్సంటైల్ సాధించారన్నారు. ఇందులో వై.విష్ణుకార్తీక్(99.45), ఆర్.శ్రీకాంత్(98.38), కె.విష్ణువర్ధన్(98.05), ఎం.ఉమేష్ ఎన్ఎస్ఎల్ నారాయణ్(97.01), ఎస్.ప్రేమ్‌సాగర్(96.33), ఎ.రిక్యిత్(96.30), ఎస్‌డీ అర్షద్(96.29), షేక్ ఎంరోజ్ బాష(96.13), ఆర్.నాగ జశ్వంత్(93.47), ఎంవీ గౌతమ్‌రెడ్డి(93.74), కె.చరణ్‌రాజ్(93.73), వి.కౌశిక్(93.47), వి.యశ్వంత్ మణికంఠ(93.11), ఎస్.అవినాష్(91.08), సి.రేవంత్(93.45), పి.అమర్‌లోకేష్(93.48), ఎల్‌పిజీ సాయి(92.24), బి.సాయిరామ్‌రెడ్డి (92.16), వై.నాగ వీర కార్తికేయ(90.96), కె.తరుణ్ గుప్త(90.49), బి.హేమంత్(90.21)లు ఉత్తమ పర్సంటైల్‌తో రాణించారని వెల్లడించారు. గత 48సంవత్స రాలుగా పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్నా మన్నారు. పోటీ పరీక్షలకు తగిన విధంగా తాము అందజేస్తున్న అత్యున్నత స్థాయి విద్యా విధానం వల్లనే తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని చెప్పారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, వడ్లమూడి, గుంటూరు మహిళల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ జె.మోహనరావు, వై.వెంకటేశ్వర రావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరణ

**మాచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ఈచెక్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 31 వార్డుల నుంచి సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రెటరీస్, మెప్మా ఆర్పీల ద్వారా వార్డు ప్రజల నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను మొబైల్ ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ వెహికల్ ద్వారా సేకరించారు. మొత్తం 650 కిలోల వ్యర్థాలను సేకరించారు. శ్రీనివాసమహల్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, ప్రాంతీయ డైరెక్టర్ ఎస్.హరికృష్ణ, మాచర్ల తహశీల్దారు బి.కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, అన్ని వార్డుల పారిశుద్ధ్య కార్యదర్శులు, ప్రజారోగ్య విభాగం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం

**-నగర పంచాయతీ ఇన్‌చార్జి ఛైర్మన్ బడేజాని**

**గురజాల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** మనమందరం పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని గురజాల నగర పంచాయతీ ఇన్‌చార్జి ఛైర్మన్ బడేజాని అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ గురజాల కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో ర్యాలీ జరిపారు. ఈ సందర్భంగా బ్రహ్మనాయుడు కూడలిలో మానవహారం నిర్వహించారు. బడేజాని మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపల్ సిబ్బందికి తోడ్పడాలని కోరారు. పట్టణాల్లో గురజాలను పరిశుభ్రతలో ముందుంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, టీడీపీ నేత శరమాల హనుమంతురావు, కౌన్సిలర్ చాగంటి శ్రీను, కొట్టే శ్రీను, ఎస్ఐ వినోద్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం : ఎం.వి.సుబ్బారావు

**సత్తెనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని అగ్నిమాపకశాఖ కేంద్రాధికారి ఎం.వి.సుబ్బారావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం బహుళ అంతస్తులు గల వైద్యశాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలో నివారణ చర్యలను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వైద్యశాలల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సెక్యూరిటీకి జాగ్రత్తలు వివరించారు. ఫైర్ అలారం ఫైర్ స్మోక్ డిటెక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా బయటపడేందకు సరైన ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని సురక్షితంగా బయటపడాలని చెప్పారు. ఆసుపత్రి నుండి బయటకు వెళ్లే మార్గాల్లో మెట్లు, తలుపులు వద్ద ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను ముందస్తుగా గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణంలోని అనన్య హాస్పిటల్ డాక్టర్ చల్లా నాగరాజారెడ్డి, హాస్పటల్ సిబ్బంది, అగ్నిమాపక కేంద్ర సిబ్బంది సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్ అలా శ్రీనివాసరావు, డ్రైవర్ ఆపరేటర్ సి.హెచ్.సాగర్‌బాబు, ఫైర్ మాన్లు ఎం.మోహన్‌బాబు, బి.నాగేశ్వరరావు, షేక్.బాబ్జీ పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-అగ్నిమాపకశాఖాధికారి ప్రసాదరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అగ్నిమాపకశాఖాధికారి కె.ప్రసాదరావు కోరారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వద్ద అగ్ని ప్రమాదాల వారోత్సవాలలో భాగంగా ఆరవ రోజు శనివారం డెమో నిర్వహించారు. వైద్యశాల సిబ్బంది తప్పనిసరిగా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అగ్నిమాపకశకటం వచ్చేలోపు ప్రాథమికంగా మంటలను ఏ విధంగా అదవులోకి తీసుకురావచ్చో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని, అగ్నిమాపకశాఖాధికారులు మంటలను అదుపు చేయడంలో ప్రత్యేక నైపుణ్యం ప్రదర్శిస్తారన్నారు. ప్రజల ఆస్తులను కాపాడేందుకు అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సాహసాన్ని కొనియాడారు. ప్రజలు కూడా వేసవిలో జరిగే అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



# మానవ సేవే మాధవ సేవ

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు**

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** ప్రతి



ఒక్కరూ మానవ సేవే మాధవ సేవగా గుర్తించి సమాజ హితానికి సేవా కార్యక్రమాలు చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం తరపున గాంధీ బొమ్మ సెంటర్‌లో మంచినీటి చలివేంద్రాన్ని కమిషనర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు మంచినీటి చలివేంద్రం ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సంఘం పదిమందికి ఆదర్శంగా ఉండాలన్నారు. పట్టణంలో వివిధ కూడళ్ళలో మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు అవసరం ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు, సమాజహితులు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, పట్టణాధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి

**బాపట్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త:** భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందరి పై ఉందని కలెక్టరేట్ ఏవో సీతారత్నం తెలిపారు. కలెక్టరేట్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మన చుట్టూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పేరుతో పరిశుభ్రత కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగించాలని ఆమె చెప్పారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టరేట్ లోని ఉద్యోగులు పాల్గొని వ్యర్థాలను తొలగించారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు షేక్ షఫీ, సతీష్, సంధ్యశ్రీ, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల ఉద్యోగులంతా పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**బాపట్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త:** పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె సుభాషిణి తెలిపారు. శనివారం స్థానిక జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని అధికారులు, ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం పదిలమన్నారు. కాలుష్య నియంత్రణకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ప్రజలలో బాధ్యతను పెంచడానికి స్వచ్ఛత కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్.కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఇందిరా, శివ, అంజమ్మ సుబ్బారావు దేవ కుమారి, తదితరులు పాల్గొన్నారు.



# యూనిఫామ్ పాఠ్యపుస్తకాల పంపిణీ పై సమీక్ష

**కర్లపాలెం, ఏప్రిల్19, ప్రభాతవార్త:** కర్లపాలెం మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాశాఖాధికారులు, సి ఆర్ పి లు, ఎం ఐ సి కో ఆర్డినేటర్ లకు అపార్ పై సమావేశం శనివారం నిర్వహించారు. రాబోయే విద్యా సంవత్సరం కు విద్యావనరుల కేంద్రం కు వచ్చే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ కిట్లు ను భద్రపరచుకొనే విషయం పై విద్యాశాఖాధికారులకు ఎంఈఓ మనోరంజిని పలు సూచనలు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విజనరీ ఆలోచనలు, అనుభవమే రాష్ట్రానికి శ్రీరామరక్ష : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఏప్రిల్19, ప్రభాతవార్త:నాలుగవసారి ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టి, గత పాలకుల విధ్వంసంతో అచేతనావస్థకు చేరిన రాష్ట్రాన్ని, సర్వం కోల్పోయిన ప్రజలను రక్షించేందుకు అలుపులేకుండా రేయింబవళ్లు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి ప్రత్తిపాటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. 75 ఏళ్ల వయసులో ఆయన పడుతున్న కష్టం, చేస్తున్న శ్రమ అంతా రాష్ట్ర ప్రగతికోసమేననే కఠిన నిజాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. ఆయన ఆలోచనలు, అనుభవమే రాష్ట్రానికి, తమకు శ్రీరామరక్ష అనే సత్యాన్ని గుర్తించాలన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే తన ధ్యేయంగా, 5కోట్లు ఆంధ్రుల సంక్షేమం, సంతృప్తి, సంతోషమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వాన్ని విజన్ 2047 దిశగా పరుగులు తీయిస్తున్న విజనరి



నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుడిని ప్రార్దిస్తున్నానని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో పార్టీలో, ప్రభుత్వంలో పలు కీలకబాధ్యతలు సమర్దవంతంగా నిర్వహించి, ప్రజల మన్ననలు పొందటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 2014-19 మధ్య వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ మంత్రిగా ప్రజలకు ఉత్తమసేవలు అందించే అవకాశం కల్పించిన చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక కృతజ్ఞతను తెలియచేశారు. ఆ రోజులు ఎప్పటికి నిజంగా నాకెంతో గర్వకారణమన్నారు. చంద్రబాబు అనే బ్రాండుతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఖచ్చితంగా ప్రపంచం గర్వించేలా నభూతో అనేలా అభివృద్ధి కేంద్రంగా నిలుస్తుందని ప్రగాడ నమ్మకం, అచంచల విశ్వాసం, నాతో పాటు తెలుగు జాతీ మొత్తానికి ఉందన్నారు. మంచి ప్రభుత్వం అందించే మంచి పాలనలో ప్రజలు ఇప్పటికే మంచిరోజులు వచ్చాయన్నారు. ముందు వారికందే ప్రభుత్వ ఫలాలు, పాలనా సంస్కరణలు వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపుతాయని గర్వంగా చెప్పగలనని ప్రత్తిపాటి తెలిపారు.

## గర్భవతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**కొల్లిపర,ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** గర్భవతులు ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. శనివారం మండల పరిధిలోని శివలూరు, దావులూరు, అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఐసీడీఎస్ అధికారులు పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుడిపూడిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**సత్తెనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** మండలంలోని గుడిపూడి గ్రామంలో సత్తెనపల్లి ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల థీమ్ ఈ చెక్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు) పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు ఈ వేస్ట్ నిర్వహణపై అవగాహన ర్యాలీ, సదసు ్సలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేకంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఇళ్ళు, హాస్పటల్స్, బ్యాంక్‌ల నుండి బయటకు వచ్చే పనికిరాని కంప్యూటర్లు, టీవీలు, బ్యాటరీలు, మొబైల్ ఫోన్లు, వాషింగ్‌మిషన్‌లు, మైక్రో ఓవెన్‌లు, ఫ్యాన్లు వంటివి రీ సైక్లింగ్ చేసే వారికి అందించాలన్నారు. ఇళ్ళల్లో ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాలను ఉంచుకోవద్దని సూచించారు. అనంతరం గ్రామంలో ఈ వ్యర్థాలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొరటి తిరుపతయ్య, ఎంపిటిసి, వార్డు సభ్యులు, డిప్యూటీ ఎంపిడిఓ ఎ.శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ సుబ్బారావు, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, స్థానిక టిడిపి నాయకులు లగడపాటి గుజానన, గద్దె అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉరుసు ఉత్సవాలలో భక్తులకు ఇబ్బందుల లేకుండా చూడండి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేటరూరల్, ఏప్రిల్19, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో ఉన్న బాజీబాబా ఉరుసు మహోత్సవానికి తరలివచ్చే వేలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా



నిర్వాహకులు ఏర్పాట్లు చేయాలని, ఏన్నో ఏళ్లనుంచి సాంప్రదాయబద్దంగా జరుగుతున్న ఉరుసు ఉత్సవాలు, కుల,మతాలకు అతీతంగా జరగటం గొప్ప విషయమని ప్రత్తిపాటి తెలిపారు. శుక్రవారం రాత్రి ఉరుసు మహోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఉరుసు ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి వడ్డించి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని ముజావర్ల ఆశీర్వాదం తీసుకున్నార. గంధ మహోత్సవంలో గ్రామస్తులంతా పాల్గొని సమిష్టిగా వేడుక నిర్వహించుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల దర్గా, ఈద్గా, గుడి బైపాస్‌లో పోయేవని, కూటమి ప్రభుత్వం రావడం వల్లనే మార్పులు చేశామని, అలాగే అతి త్వరలోనే షాదీఖానా నిర్మాణానికి కృషి చేస్తామని ప్రత్తిపాటి తెలిపారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘనలు జరగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, అప్పాపురం రమేష్, అప్పాపురంఅమీర్‌జాన్, గోపాళం నాగేశ్వరరావు, గుంటు సుబ్బారావు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ప్రేమ, కరుణ, శాంతియుత మార్గాల్లో నడిపేందుకే క్రీస్తు జన్మించారు: ఎమ్మెల్యే

**మాచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ప్రేమ, కరుణ, శాంతియుత మార్గాల్లో మానవాళిని నడిపించేందుకు క్రీస్తు జన్మించారని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. స్థానిక లూథరన్ చర్చి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసెస్ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో శాంతి నెలకొల్పినప్పుడే ప్రాంతాలు అభివృద్ధిని సాధిస్తాయని ఎమ్మెల్యే చెప్పారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని, బైబిల్‌లోని ఒక అధ్యాయాన్ని ఈ సందర్భంగా చదివి వినిపించారు. కార్యక్రమంలో లూథరన్ చర్చి సంఘ కాపరులు, పట్టణంలోని పలు చర్చిల నాయకులు, సంఘ కాపరులు, పట్టణ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రన్ ఫర్ జీసస్ ప్రదర్శన, ర్యాలీ

సత్తెనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త : క్రైస్తవ సంఘాల సమాఖ్య, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్




కార్యక్రమం నిర్వహించారు. సీయోను లూథరన్ దేవాలయం వద్ద నుండి ఆర్‌సిఎం చర్చి, రాజుల కాలనీ, బైపాస్ రోడ్డు, మున్సిపల్ ఆఫీస్, గడియారస్తంభం, గోళ్ళమూడి వారి వీధి, క్రిష్టియన్‌పేట మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూపీఎఫ్ ఫౌండర్ జి.సుధీర్‌కుమార్, హౌస్ ఆఫ ప్రేయర్ చర్చి పాస్టర్ కె.సత్యం, శతవార్షిక సీయోను లూథరన దేవాలయం పాస్టర్ స్వరూప్‌కుమార్, దయానందం, సెంటినరీ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ మధు, బేతేల్ బాప్టిస్ట్ చర్చి అనీల్‌కుమార్, బాగ్స్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి ఇజ్రాయెల్, షెకినా చర్చి వి.ఆర్.కె.మూర్తి, ఫుల్ గాస్పెల్ చర్చి అబ్రహాం సుధాకర్, యూ.పీ.ఎఫ్.వైస్ ప్రెసిడెంట్ కె.కోటేశ్వరరావు, ట్రెజరర్ కె.పూర్ణచంద్రరావు, బి.భాస్కరరావు, పి.ఏసుదానం, ఎస్.సత్యానందం, వి.సంతోష్ వర్మ, బేతేల్ విక్టరీ చర్చి ఆంద్రూస్, పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ దాని, ఎ.ఇ.ఎల్.సి.పెద్దలు కె.బి.ఆర్.జె.ప్రసాద్, సలగాల మృత్యుంజయరావు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, వంజా సుధీర్ పాల్గొన్నారు.

## చెత్తను వేర్వేరుగా అందించాలి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలు ప్రతి రోజు చెత్తను తడి,పొడి, హానికర ఎలక్ట్రానిక్ వేస్‌ను వేర్వేఉగా అందించాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఈ-చెక్ అనే థీముతో



పురపాలక సంఘ కార్యాలయం నుంచి ఐలాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, పట్టణ పరిశుభ్రతకు పట్టణ పౌరులందరూ సహకరించాలన్నారు. చెత్తా చెదారాలను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు. ఈ-వేస్ట్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ-వేస్ట్ సేకరించేందుకు పురపాలక సంఘ కార్యాల యంలో కౌంటర్‌ను ఏర్పాటు చేయడమైంది. సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. ర్యాలీ సందర్భంగా పలు కార్యాలయాల నుంచి, పలు సంస్థల నుంచి, పలు ఇళ్ళ నుంచి పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖాధి కారులు, మునిసిపల్ అధికారులు డిఇ వెంకయ్య, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, ఎఎస్ఓ కామేశ్వర రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, నాయకులు జాగర్లమూడి సుధీర్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, గురుబాలు తదితరులు పాల్గొన్నారు.

## భోజన ప్యాకెట్ల పంపిణీ

**సత్తెనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని అన్నార్తులకి, వృద్ధులకు అమ్మ చేయూత ఛారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో దాత క్యాలిబర్ జాని సహకారంతో షేక్ ముంతాజ్ బేగం పుట్టిన రోజు సందర్భంగా శనివారం భోజన ప్యాకెట్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు చింకా అంకమ్మరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. ఇప్పటికే ఈ స్వచ్ఛంధ సేవా సంస్థ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పేద మహిళలకు కిరాణా సరుకులు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఫీజుల చెల్లింపు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మర్తి దస్తగిరి, సభ్యులు పిల్లికతుపుల నాగేశ్వరరావు, బొంతా కోటయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



## రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులను సత్కరించిన మాజీ గవర్నర్లు జాష్టి రంగారావు, అన్నె రత్నప్రభాకర్

**చిలకలూరిపేట, ఏప్రిల్19, ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరిక్లబ్ 1970వ సంవత్సరంలో స్థాపించబడింది. కాగా ఆ క్లబ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఆర్‌టి రోడ్‌లో ఉన్న రోటరి కమ్యూనిటీ హాల్‌లోశుక్రవారం రాత్రి అప్పటినుంచి నేటివరకు పనిచేసిన రోటరిక్లబ్ అధ్యక్షులను, రోటరి 3150 జిల్లా మాజీ గవర్నర్లు జాష్టి రంగారావు, అన్నె రత్నప్రభాకర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలకలూరిపేట రోటరిక్లబ్‌నుంచి రోటరి 3150జిల్లాకు ముగ్గురు గవర్నర్లుగా ఎంపికయ్యారని అన్నారు. అదేవిధంగా



ఏన్నో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను చిలకలూరిపేట రోటరిక్లబ్ చేపట్టి రోటరి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఇప్పటికవరకు రోటరి అధ్యక్షులుగా పనిచేసి హాజరైన జంపని భాస్కరరావు, జాష్టి రంగారావు, దండా గోపి,అన్నె రత్నప్రభాకర్ , చెరుకూరి శ్రీనివాసరావు, తొట్టెంపూడి వెంకటేశ్వరరావు, కందిమళ్ల అంజిబాబు, మండవ లక్ష్మీనారాయణ, కారుమూరి శివరావు, తోటకూరి వెంకటనారాయణ, దండా లక్ష్మీనారాయణ, పఠాన్ ముక్తార్ అహ్మద్, గల్లా సాంబశివరావు, కాపు వెంకట్రావు, గోగినేని నాగేశ్వరరావు, హరిదాసుల శ్రీనివాసరావు, ఉప్పుటూరి ప్రసాద్, కెవిస్ ప్రసాద్, బోడి రామసుబ్బారావు తదితరులను ఘనంగా సత్కరించారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగస్వాములు కావాలి : వైద్యాధికారి

పొన్నూరు, ఏప్రిల్ 19,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రాలో భాగస్వాములు కావాలని నిడుబ్రోలు ప్రభుతాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పిరోజ్‌ఖాన్ కోరారు. ప్రభుత్వ లక్ష్యాలను ముందకు తీసుకెళ్ళేందుకు అధికారులతో పాటు ప్రజలు, యువత ముందకు రావాల్సి ఉందన్నారు. ఎలక్ట్రానిక్ పాత వస్తువులను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా మునిసిపల్ సిబ్బంది అందించాలన్నారు. అదేవిధంగా నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. వైద్యో నారాయణో హరి: అన్నట్లుగానే తామంతా అంకితభావంతో పనిచేస్తూ, తమ పరిధిలో సేవలను శక్తివంచన లేకుండా అందిస్తున్నట్లు చెప్పారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా నిడుబ్రోలు వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రులన్నీ చక్కగా పనిచేస్తూ విశేషమైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలు పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## మెకానిక్ అసోసియేషన్ తరపున బుల్లెట్ మెకానిక్‌కు ఆర్థికసాయం

**గుంటూరు విద్య, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** ది గుంటూరు టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలవో రూ.30వేలు ఆర్థికసాయం భాషీ(బుల్లెట్) మెకానిక్ ఆరోగ్యం క్షిణించి ఆస్పత్రిలో కోలుకొని ఇంటికి వచ్చిన భాషి మేస్త్రీకి అసోసియేషన్ తరపున శనివారం మెకానిక్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో రూ.30వేలు ఆయన ఇంటి వద్ద అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ ఆసిఫ్ ఆలీ, ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెలే ్ఫర్ అసోసియేషన్ ట్రెజరర్ షేక్ జుబేర్, గుంటూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కె.రామకృష్ణ, గుంటూరు టౌన్ ప్రెసిడెంట్ షేక్ గౌస్, సెక్రటరీ అమ్మిశెట్టి వీరాంజనేయులు, ట్రెజరర్ షేక్ బుడే సాహెబ్.జాయింట్ సెక్రటరీ పల్సర్‌భాష, ప్రచార కార్యదర్శి ఖమ్‌రుద్దీన్, 2వ డివిజన్ ప్రెసిడెంట్ మస్తాన్, 7వ డివిజన్ ప్రెసిడెంట్లు మస్తాన్‌వలి, అత్తహర్ షరీఫ్, ఎమ్మెల్యే మేస్త్రి, పత్తి వెంకటనారాయణ, 1వ డివిజన్ ప్రెసిడెంట్ షేక్ దౌలా, మాజీ సెక్రటరీ ఏటుకూరు రోడ్డు కరీముల్లా, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, పెద్ద సంఖ్యలో మెకానిక్‌లు, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకుడు నాతాని సీతారామయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

నాదెండ్ల, ఏప్రిల్19, ప్రభాతవార్త: మండలంలోని కనపర్రు గ్రామ మాజీ సర్పంచ్, మండల టిడిపి సీనియర్ నాయకుడు నాతాని సీతారామయ్య ఇటీవల మరణించిన సంగతి విదితమే. కాగా ఆయన పెద్దకర్మను శనివారం కనపర్రు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు సీతారామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, కందుల రమణ, గట్టినేని రమేష్,గుర్రం నాగపూర్ణచంద్రరావు, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన సేవలు అందించాలి : ఎంపిపి కొక్కిలిగడ్డ సాహితి

**పొన్నూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:** అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపిపి




కొక్కిలిగడ్డ సాహితి కోరారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం వేసిలో ఎండలు అధికంగా ఉన్నాయని, ఏ గ్రామంలోనూ మంచినీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. అధికారులు ఎంపిటీసిలను, సర్పంచులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. మనందరి లక్ష్యం ఒక్కటేనని, గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నదే ధ్యేయమన్నారు. ప్రజా ప్రతినిధులుగా మనకు అవకాశం ఇచ్చారని, ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు మేలు జరిగేవిధంగా ఉపయోగిద్దామన్నారు. అధికారులు కూడా బేషజాలకు పోకుండా ప్రజలకు ఏ మేరకు సుపరిపాలన అందించగలమో ఆ మేరకు అందించేందుకు కృషి చేయాలని కోరారు. మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస రావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చూడాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేవిధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే నన్నారు. ఇన్‌చార్జి ఎంపిడిఓ ఉమాదేవి మాట్లాడుతూ గ్రామాలలో అవసరమైన మౌళిక వసతులను కల్పించి ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అన్నిశాఖల అధికారులు ప్రస్తుత సమావేశంలో ప్రజాప్రతి నిధులు లేవనెత్తిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య :ప్రధానోపాధ్యాయులు రాము

**కొల్లిపర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు రాము అన్నారు. శనివారం మండల పరిధిలోని మున్నంగి మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అప్పారావు ఆధ్వర్యంలో వార్షికోత్సం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబశివరావు, సోమవరపు లక్ష్మీకమల, భార్గవి, దివ్య, లక్ష్మీ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## గోపాళం కుసుమకుమారి భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఏప్రిల్19, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గోపాళం నాగేశ్వరరావు సతీమణి కుసుమాంబ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు బొప్పూడి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుసుమంబ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, అంబటి సోంబాబు, గుంటు కోటేశ్వరరావు, గుంటు సుబ్బారావు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



## పరిసరాల పరిశుభ్రతే ప్రగతికి మెట్లు : ఎంపిపి

**కొల్లిపర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతే ప్రగతికి మెట్లు అని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. శనివారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు, అత్తోట తదితర గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులు.. ప్రజా ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకుని గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరం ఎంతో అవసరమన్నారు. ఎంపీడీఓ వి.జయలక్ష్మీ మాట్లాడుతూ పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సర్పంచ్ పిల్లి రాధిక మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఎక్కడ బడితే అక్కడ వేయకుండా పంచాయతీ సిబ్బందికి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, ఈవోపిఆర్‌డి భార్గవ్, సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## 16వ ఆర్థిక సంఘం రాష్ట్రకమిటీ మెంబర్‌గా చైర్మన్ పోలూరి

**మాచర్ల, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** 16వ ఆర్థిక సంఘం రాష్ట్ర కమిటీ మెంబర్‌గా మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ఎంపికయ్యారు. ఈ మేరకు ఇటీవల తిరుపతి కలెక్టరేట్‌లో కేంద్ర కమిటీ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పోలూరి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 101 మున్సిపాలిటీలకు గాను 15 మందిని ఎంపిక చేశారని, వారిలో నలుగురు మేయర్లు కాగా, మిగతా 11 మంది మున్సిపల్ చైర్మన్లుగా ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో మాచర్ల పట్టణాభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పదవీకాలం అయిదు సంవత్సరాలపాటు ఉంటుందన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్ ముదిశెట్టి శ్రీనివాసరావుతోపాటు తెదేపా నేతలు గట్ల కోటిరెడ్డి, చందుగౌడ్ నరసింహారావును పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## ఎర్రబాలెం అంగనవాడి కేంద్రంలో అవగాహన సదస్సు

**మంగళగిరి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం పై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఈనెల అనగా 8వ తేది నుంచి 22 వ తేది వరకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎర్రబాలెం గ్రామం "ఏ డబ్ల్యు సి నందు పోషణ లోపం వల్ల జరిగే పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు తమ ఎత్తుకు తగ్గ బరువు లేకపోతే తీవ్ర పోషకాహార లోపం అంటే "ఎస్ఏఎం ఉన్నారని అర్థం. పెరుగుదల పర్యవేక్షణ చేసినప్పుడు ఎవరైనా పిల్లలు లో లోపం గుర్తిస్తే మెడికల్ ఆఫీసర్కు రిఫర్ చేయాలి. అతి తీవ్ర లోప పోషణ ఉంటే" ఎన్ఆర్సి " కి రిఫర్ చేయాలి ..గర్భిణీగా ఉన్నప్పుడు 1000 రోజుల డే కేర్ తీసుకుంటే ఆరోగ్యంవంతమైన బిడ్డకు తల్లి జన్మనిస్తుంది ..ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ , ఏఎన్ఎం ,ఆశ వర్కర్లు , ఏ డబ్ల్యు డబ్ల్యు, తల్లులు తదితరులు పాల్గొన్నారు



## ఉపాధి కూలీలకు రోజుకు 3 వేల మందికి పని కల్పించాలి : డ్వామా ఏపిడి

**కొల్లిపర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో రోజుకు 3 వేల మంది కూలీలకు పనికల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని డ్వామా ఏపిడి శివన్నారాయణ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందికి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ కూలీలకు కొలతల బట్టి వేతనం ఇవ్వటం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఈవోపిఆర్‌డి బార్గవ్, ఏపిఓ వెంకయ్య, టీఏలు మాధవి, అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఈస్టర్ సందర్భంగా సమాధుల తోటలో క్రైస్తవ సోదరులు

**కర్లపాలెం, ఏప్రిల్19, ప్రభాతవార్త:** ఏసుప్రభు చనిపోయి సమాధి చేయబడిన తరువాత మూడవ రోజున తిరిగి లేచాడని జరిపే ఈస్టర్ పండుగ సందర్భంగా శనివారం క్రైస్తవ సోదరులు వారి సమాధుల తోటలను శుభ్రం చేశారు మండల పరిధిలోని 20 పంచాయితీలలో ఉన్న సమాధుల తోటలను శుభ్రం చేసి వాటికి నూతన రంగులు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు ఆదివారం తెల్లవారుజామున న సమాధుల తోటలో జరిగే ప్రత్యేక ఆరాధనతో ఈస్టర్ పండుగ ప్రారంభమవుతుంది అలాగే 40 రోజుల శ్రమల దినాలు కూడా రేపటితో ముగిస్తారు ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది కర్లపాలెం సెంటర్ లో క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తూ హడావుడిగా కనిపించారు.

## తెల్లదోమ నివారణపై సూచనలు

కొల్లిపర, ఏప్రిల్ 19 ప్రభాతవార్త: గుంటూరు జిల్లా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం లాం ఆద్వర్యంలో వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థులచే గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా శనివారం అత్తోటలో రైతులకు తెల్లదోమ నివారణ జిగురు అట్టల వినియోగంపై అవగాహన కలిగించారు. పంటలకు తెల్లదోమ ఆశిస్తే తీసుకోవాల్సిన జాగత్రల గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులు యర్రు వెంకటేశ్వరరావు, యర్రు బాపారావు, వరికూటి హరిబాబు, బొల్లిముంత వీరాంజనేయులు, వరికూటి సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

20-04pg10exHMNWJQER.qxd:20-04pg10exHMNWJQER.qxd 01/01/01 9:56 AM Page 1



# ఆరెంజ్ ఆర్మీకి కఠిన పరీక్ష

## 7 మ్యాచ్‌లకే సీన్ రివర్స్
## ప్లే ఆఫ్స్‌కు పెరిగిన గ్యాప్
## హ్యాట్రిక్ ఫెల్యూర్స్‌తో సన్‌రైజర్స్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్-2025, 18వ సీజనులో ఇకపై హైదరాబాద్ జట్టు కఠినమైన మ్యాచ్‌లను ఎదుర్కోనుంది. మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే మొత్తంగా ఏడు మ్యాచ్‌ల విజయంతో సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్స్ బర్త్‌కి ఢోకా లేనట్లే. ఇప్పటి వరకూ ఏడు మ్యాచ్‌లు ఆడిన సన్ రైజర్స్ వాటిలో కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే విజయం సాధించింది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ ప్రస్తుత ఐపీఎల్‌లో హ్యాట్రిక్ ఓటములను చవిచూడటంతో పేల వమైన నికర రన్ రేట్ 1.217తో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉంది.

దీంతో హైదరాబాద్ ప్లే ఆఫ్ ఆశలు సజీవంగా ఉన్నా మిగతా మ్యాచ్‌ల పరిస్థితి చూస్తే కఠిన పరీక్ష తప్పదు. కనీసం మిగిలిన ఐదు మ్యాచ్‌లలో విజయాలు సన్‌రైజర్స్‌కు అవసరం. మొత్తంగా ఆరు గెలిస్తే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించి నట్లే. అయితే, మిగిలిన ఐదు మ్యాచ్‌లలో గెలిస్తే 7 విజయాలతో బర్త్‌కి ఢోకా లేనట్లే. మూడు కంటే ఎక్కువ ఓటములు ఎదురైతే మాత్రం బ్యాగ్‌లు సర్దుకోవాల్సిందే. సన్ రైజర్స్ హైదరాబాద్ తమ మిగిలిన 5 లీగ్ మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే, 18 పాయింట్లతో ఈసీజన్‌ను ముగిస్తుంది. ప్లే ఆఫ్ స్థానాన్ని దక్కిం చుకోవాలంటే ఐపీఎల్ 2025 పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచే అవకాశాలు ఉంటాయి. మొత్తంగా 6మ్యాచ్‌లను గెలవ డం ద్వారా సీజన్‌ను 16 పాయింట్లతో ముగిస్తుంది. దీంతో అర్హత సాధించడానికి బలమైన అవకాశం లభిస్తుంది. అదే 14 పాయింట్లు సాధిస్తే సన్ రైజర్స విధి నెట్ రన్ రేట్‌తో పాటు, ఇతర జట్లపై ఆధారపడి ఉంటుంది. టాప్ 4లోకి ప్రవేశించాలనే హైదరాబాద్ ఆశలు నిజం కావాలంటే, ప్రస్తుత నెట్ రన్ రేట్ 1.217 ను మెరుగుపరచడం కీలకం. ఆరెంజ ఆర్మీ మిగిలిన మ్యాచ్‌లలో ఆధిపత్యం చెలాయించి 12 పాయింట్లతో సీజన్ ముగించినా, నెట్ రన్ రేట్ బాగుంటే మాత్రం హైదరాబాద్ జట్టు సేఫ్ జోన్‌లో ఉన్నట్లే. ఇప్పటి నుంచి హైదరాబాద్ మూడు మ్యాచ్‌ల కంటే ఎక్కువ ఓడిపోతే ప్లే ఆఫ్ పోటీ నుంచి తప్పుకుంటారు. అత్యంత పోటీతత్వం ఉన్న ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అర్హత సాధించడానికి 10 పాయింట్లు సరిపోవు. సన్ రైజర్స్ జట్టు ఢిల్లీ క్యాపిటల్, కోల్‌కత్తా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ జట్లకు సొంత మైదానంలో ఆతిథ్యం ఇవ్వనుంది. ఇవన్నీ గెలవాల్సిన మ్యాచ్‌లే.

రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడి యంలో కావ్యమారన్ స్టాండ్స్‌లోఉండటం వల్ల జట్టులో ధైర్యం, ప్రదర్శన పెరుగుతుందని అశించినా, లాభం లేకపోయింది. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్ జెయింట్స్‌లతో జరిగే కఠినమైన మ్యాచ్‌లు సన్ రైజర్స్ బ్యాటింగ్ లోతును పరీక్షి స్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వీటిలో రెండింటిలో గెలిస్తే ఈక్వేషన్ మారిపోతుంది. పాట్ కమ్మిన్స్, ట్రావిస్ హెడ్ వంటి స్టార్ ప్లేయర్లతోపాటు కీలకమైన భారత ఆటగాళ్ళు మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలు ఇస్తేనే వరుస విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటాయి.

## ఉప్పల్ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగింపు

**హైదరాబాద్ (ఉప్పల్), ఏప్రిల్ 19 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నార్త్ స్టాండ్‌కు మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏకు అంబుడ్స్‌మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశించారు. గతంలో హెచ్‌సిఏ అధ్యక్షునిగా అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అజారుద్దీన్ తన పేరు పెట్టుకోవాలని నిర్ణయించడంతో హెచ్‌సిఏకు అనుబంధంగా ఉన్న లార్డ్స్ క్రికెట్ క్లబ్ పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను అంబుడ్స్‌మన్ విచారణ జరిపింది. ఈ సందర్భంగా తన పేరును తానే పెట్టుకోవాలన్న నిర్ణయం చెల్లదని అంబుడ్స్‌మెన్ తెలిపింది. ఈ నిర్ణయంలో విరుద్ధ ప్రయోజనాలు ఉన్నాయని అంబుడ్స్‌మెన్ తీర్పు ఇచ్చింది. వెంటనే నార్త్ స్టాండ్‌కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సిఏను అదేశిసించింది. టిక్కెట్లపై ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండోద్దని అంబుడ్స్‌మన్ తేల్చి చెప్పింది. ఉప్పల్ స్టేడియంలో నార్త్ పెవిలియన్ టెర్రస్ స్టాండ్‌కు గతంలో మహ్మద్ అజారుద్దీన్ పేరు పెట్టారు. 2019లో హెచ్‌సిఏ అధ్యక్షునిగా ఉన్న సమయంలో తన పేరుతో స్టాండ్ నిర్మించారు. డిసెంబర్ 7వ తేది 2019లో మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రారంభించారు.

## ఇండియన్ ఉమెన్ లీగ్‌లో.. ఛాంపియన్‌గా ఈస్ట్ బెంగాల్ క్లబ్

**న్యూఢిల్లీ:** అఖిల బారత ఫుట్‌బాల్ సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన ఇండియన్ ఉమెన్ లీగ్ (ఐడబ్ల్యూఎల్)-2024-2025 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ జట్టు తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. ఈస్ బెంగాల్ జట్టుకు తొలిసారి టైటిల్ దక్కడంలో తెలంగాణ అమ్మాయి గగులోతు సౌమ్య కీలక పాత్ర పోసించింది. మిడ్‌ఫిల్టర్ పొజిషన్‌లో సౌమ్య మొత్తం 9 గోల్స్ సాధించి, 2024-25 సీజన్‌లోనే అత్యధిక గోల్స్ చేసిన ప్లేయర్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈస్ట్ బెంగాల్‌కు చెందిన ఫాజిలా ఇక్వాపుట్ (ఉగాండా) 24 గోల్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఈస్ట్ బెంగాల్‌కే చెందిన ఎల్షాదాయ్ అచెమ్‌ఫోంగ్ (ఘనా) 10 గోల్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. తొలి రెండు స్థానాల్లో విదేశీ క్రీడాకారిణులు ఉన్నారు. కాగా ఈ ఏడాది జనవరి 10వ తేదీన మొదలైన ఈ ఉమెన్ లీగ్ ఈ నెల 18తో ముగిసింది. మొత్తం ఇందులో ఎనిమిది జట్లు డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో ఒక్కో జట్టుతో రెండు సార్లు చొప్పున తలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఈస్ట్ బెంగాల్ జట్టు నిర్ణీత 14 మ్యాచ్‌లు ఆడి 37 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14